మానవసేవా సమితి
మహేంద్ర హిల్స్
ప్రెసిడెంట్ జి.అవతార్ సింగ్ సెల్ : 9848538389
జనరల్ సెక్రటరీ డా.బి.బి. రెడ్డి ఎండీ.జనరల్ ఉస్మానియా సెల్ : 9989927278
ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కుటుంబ రావు సెల్ : 9440944565

సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 153 , పేజిలు : 12, వెల రూ. 5/- శనివారం - 02 - ఆగష్టు - 2025

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAW ADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA

GK OVERSEAS EDUCATION
US UK CANADA AUSTRALIA & EUROPE
Gautham Reddy @ 9573418035 Kapil Reddy @ 90008 83379
Hyderabad - Kamareddy - Armoor
email ID : documents@gkoverseaseducation.in
- Simplify Your Study Abroad Journey With GK Group Overseas Education
- Expert Guidance for Study Abroad Choices
- Personalized Course and University Selection Assistance
- Smooth Application and Admission Process
- Hassle-Free Visa Application and Pre-Departure Assistance

## వాళ్లకు తోబుట్టువుల్లా
# తోడుంటాం



- జనసేన వీర మహిళలకు తోబుట్టువుల్లా తోడుంటామని ఎమ్మెల్సీ, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు హామీ ఇచ్చారు.
- విశాఖపట్నం జిల్లా వీర మహిళలతో ఆయన సమావేశం నిర్వహించారు.
- మహిళలను అనాదిగా నాలుగు గోడలకే పరిమితం చేశారని, ఆ పరిస్థితుల నుంచి విద్య, వ్యాపార, సాంకేతిక పరిజ్ఞానంలో ముందుండే స్థాయికి ఎదిగారని చెప్పారు.

మిగతా 2లో

## జర్నలిజం ముసుగులో అరాచకం..
# వేరుచేయాల్సిన అవసరం ఉంది

'నవ తెలంగాణ'కు కమర్షియల్ పత్రికలతో సమానంగా ప్రకటనలు ఇస్తామని హామీ

జర్నలిజం ముసుగులో కొందరు దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

ప్రభుత్వ పనితీరుపై విమర్శలను స్వీకరిస్తామని, తప్పులు సరిదిద్దుకుంటామని వెల్లడి

క్షీణిస్తున్న జర్నలిస్టుల విశ్వసనీయతపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన

**మ్యూనిస్టులు సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వల్లే మేం అధికారంలోకి: సీఎం రేవంత్‌రెడ్డి**

**నిజమైన జర్నలిస్టులు ఆత్మపరిశీలన చేసుకోవాలని పిలుపు**




హైదరాబాద్: ప్రస్తుతం రాజకీయ నాయకుల విశ్వసనీయత ఎంత వేగంగా పడిపోతోందో, జర్నలిస్టుల విశ్వసనీయత కూడా అదే స్థాయిలో పడిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు సొంతంగా పత్రికలు, ప్రసార సాధనాలు ఏర్పాటు చేసుకోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'నవ తెలంగాణ' దినపత్రిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నిజమైన జర్నలిస్టులు ఇకనైనా ఒక లక్ష్మణరేఖ గీసుకోవాలని, జర్నలిజం ముసుగులో అరాచకం సృష్టిస్తున్న వారిని వేరుచేయాల్సిన సమయం మిగతా 2లో

## పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారు



- బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ
- వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత మిగతా 2లో

## 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో
# ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మాణం




యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం (వైటీపీఎస్)లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన

**ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ**

గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థ్యం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది

## అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకూడదు



వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్న థరూర్

భారత వాణిజ్యానికి అమెరికా అతిపెద్ద మార్కెట్ అని వెల్లడి

వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసమే టారిఫ్ హెచ్చరిక కావొచ్చన్న శశిథరూర్

భారత ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకుండా మిగతా 2లో

## టీడీపీ అక్రమాలు రాసేందుకు
# బుక్‌లు సరిపోతలేవు

**అందుకే డిజిటల్ లైబ్రరీ తెచ్చాం: మార్గాని భరత్**

రెడ్‌బుక్ తరహాలో వైసీపీ తీసుకొస్తున్న యాప్ గురించి మాజీ ఎంపీ మార్గాని భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

టీడీపీ చేసే అక్రమాలు రాయడానికి బుక్‌లు సరిపోవడం లేదని.. అందుకే డిజిటల్ లైబ్రరీని క్రియేట్ చేశామని చెప్పారు.

ఎవరైతే ఇబ్బందులకు గురయ్యారో వాళ్లు యాప్‌లో ఫిర్యాదు చేస్తే.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.



రెడ్‌బుక్ తరహాలో వైసీపీ తీసుకొస్తున్న యాప్ గురించి మాజీ ఎంపీ మార్గాని భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ చేసే అక్రమాలు రాయడానికి బుక్‌లు సరిపోవడం లేదని.. అందుకే డిజిటల్ లైబ్రరీని క్రియేట్ మిగతా 2లో

## మందలించాల్సింది పోయి
# ఇంకా రెచ్చగొడతారా?

జమ్మలమడుగు నియోజకవర్గంలో చంద్రబాబు ప్రజావేదిక

జగన్ సొంత మీడియాను అడ్డుపెట్టుకుని మోసగిస్తున్నాడంటూ ఆగ్రహం

సాక్షి మీడియాను నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్టే అని వ్యాఖ్యలు

**మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు: జగన్ పై చంద్రబాబు ఫైర్**




జమ్మలమడుగు: వైసీపీ అధ్యక్షుడు జగన్ ఘరానా మోసగాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. సొంత మీడియా సంస్థలైన సాక్షి పత్రిక, సాక్షి టీవీలను అడ్డుపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. సాక్షి మీడియాను నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్టే అని ఆయన హెచ్చరించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మిగతా 2లో

## సమ్మక్క సారలమ్మ జాతరకు
# రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి




- సమ్మక్క సారలమ్మ జాతరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖను ఎంపీ ఈటల రాజేందర్ కోరారు.
- పార్లమెంట్‌లో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల ఇబ్బందులపై ప్రస్తావించారు.



అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
www.arunaprabha.com
శనివారం - 02 - ఆగష్టు - 2025

## భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు

పాకిస్థాన్ తో వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్ కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు.ట్రేడ్ డీల్స్ గురించి ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే ప్రక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు.అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తుందని ట్రంప్ ఆరోపించారు. ఈసందర్భంగా అది మిత్ర దేశమైనప్పటికీ.. 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. దీనికి అదనంగా పెనాల్టీలు కూడా ఉంటాయన్నారు. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారీగా సైనిక ఉత్పత్తులు, చమురు కొనుగోలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. రష్యాతో వాణిజ్యం కారణంగా 25% సుంకాలతోపాటు పెనాల్టీ విధిస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

## భవిష్యత్తులో బ్రిటన్‌కు ముప్పుగా మారుతుంది

బ్రిటన్‌పై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీవ్రంగా విరుచుకుపడ్డారు. కాల్పుల విరమణకు అంగీకరించని పక్షంలో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని బ్రిటన్ చేసిన హెచ్చరికను ఆయన ఖండించారు. హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ బహుమతి ఇస్తున్నారని, తద్వారా హమాస్ బాధితులను శిక్షిస్తున్నట్లు అవుతోందని నెతన్యాహు ఆరోపించారు.తమ సరిహద్దు ప్రాంతంలోని ఆ భూభాగాన్ని దేశంగా గుర్తిస్తే, అది భవిష్యత్తులో బ్రిటన్‌కు ముప్పుగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఉగ్రవాదులను బుజ్జగించే చర్యలు ఏ మాత్రం పనిచేయవని, బ్రిటన్ విషయంలోనూ ఇదే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.గాజాలో కాల్పుల విరమణ దిశగా ఇజ్రాయెల్ ముందుకు రాకపోతే, సెప్టెంబరులో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్చరించారు. హమాస్ కూడా తమ వద్ద బందీలుగా ఉన్నవారిని తక్షణమే విడుదల చేయాలని సూచించారు. అంతేకాకుండా కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకం చేయాలని, నిరాయుధీకరణకు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులపై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతున్న తరుణంలో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కూడా పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని ఇటీవల ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్, అమెరికా ఖండించాయి.

## 75 ఏళ్ల దౌత్య బంధం.. గుర్తుగా భారత్‌కు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రాక

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆగస్టు 4 నుండి 8 వరకు భారత్‌లో పర్యటించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఫిలిప్పీన్స్ అధ్యక్షునితో పాటు ప్రథమ మహిళ లూయిస్ అరనేటా మార్కోస్, క్యాబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు, పలువురు వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం భారత్‌కు రానుంది.2022లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ భారతదేశానికి రావడం ఇదే తొలిసారి. ఆగస్టు 5న ప్రధాని మోదీ- ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలుసుకోనున్నారు. ఆగస్టు 8న ఫిలిప్పీన్స్‌కు తిరిగి వెళ్లే ముందు ఆయన బెంగళూరును సందర్శిస్తారు.కాగా భారత్- ఫిలిప్పీన్స్ మధ్య దౌత్య సంబంధాలు 1949 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర సహకారం, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, ఔషధాలు, డిజిటల్ టెక్నాలజీ తదితర రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యం కొనసాగుతోంది. వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫామ్ అట్లీస్ ప్రకారం, ఫిలిప్పీన్స్ వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన తర్వాత భారత్ నుండి ఫిలిప్పీన్స్ కు 28 శాతం మేరకు ప్రయాణాలు పెరిగాయి.కాగా ఫిలిప్పీన్స్ ఇటీవల 14 రోజుల పాటు ఉండేందుకు భారత పౌరులకు వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించింది.

## వాళ్లకు తోబుట్టువుల్లా తోడుంటాం

జనసేన వీర మహిళలకు తోబుట్టువుల్లా తోడుంటామని ఎమ్మెల్సీ, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు హామీ ఇచ్చారు.విశాఖపట్నం జిల్లా వీర మహిళలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ మహిళలను అనాదిగా నాలుగు గోడలకే పరిమితం చేశారని, ఆ పరిస్థితుల నుంచి విద్య, వ్యాపార, సాంకేతిక పరిజ్ఞానంలో ముందుండే స్థాయికి ఎదిగారని చెప్పారు. రాజకీయ, సామాజిక అంశాల్లో మహిళా శక్తి చాలా కీలకంగా మారనుందని నాగబాబు పేర్కొన్నారు.

## పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారు

ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు.ఇవాళ జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు.ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

## ఎమ్మెల్యే అనర్హత వేటుపై.. సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలప వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోర్టును ఆశ్రయించారు.దీంతో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అసంతృప్తి చెందిన వారు సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. ఈ క్రమంలో సుదీర్ఘకాలం పాటు ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ రోజు ఉదయం 10 గంటల తర్వాత పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై కోర్టే అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు వేసిన పిటిషన్‌లను సుప్రీం కోర్టు తిరస్కరించింది.కాగా కోర్టు తీర్పుపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు బిఆర్ఎస్ నాయకుల తీరు ఉందని పార్టీ మారిన ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వం రద్దు అవుతుందని, ఉపఎన్నికలు వస్తాయని ప్రచారం చేశారని, శాసనసభ్యుల సభ్యత్వ రద్దు అధికారం కేవలం స్పీకర్ కే ఉంటుందని గుర్తు చేశారు. అలాగే త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ దుష్ప్రచారం చేసిందని, సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు అని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

## సమ్మక్క, సారలమ్మ జాతరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి

సమ్మక్క సారలమ్మ జాతరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖను ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్‌లో సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల ఇబ్బందులపై ప్రస్తావించారు.ములుగు జిల్లా మేడారం గ్రామంలో ఈ జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ఇది ఏషియాలోని అతిపెద్ద గిరిజన పండుగ. తెలంగాణతో పాటు పక్క సమీప రాష్ట్రాలైన చతీష్ గడ్, మహారాష్ట్ర, ఒరిస్సా నుంచి కోటి మంది భక్తులు జాతర కి వస్తారని తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో వస్తున్న భక్తులకు రైల్వే లైన్ లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారురోడ్డు ప్రయాణం ఎక్కువ ఖర్చు వస్తుందని, ట్రాఫిక్ జామ్ సమస్యలు, ప్రమాదాలతో భక్తులు అవస్థలు పడుతున్నారు. దగ్గరలో ఉన్న వరంగల్ రైల్వే జంక్షన్, సిర్పూర్ - కాగజ్?నగర్, మణుగూరుకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో గిరిజనులకు తక్కువ ఖర్చుతో భద్రతతో కూడా ప్రయాణం అందించవచ్చన్నారు. బొగత జలపాతం, రామప్ప దేవాలయం కూడా ఉండడంతో ఏకో టూరిజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రైల్వే లైన్ సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రిని కోరారు.

## జర్నలిజం ముసుగులో అరాచకం.. వేరుచేయాల్సిన అవసరం ఉంది

వారిని వేరుచేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతంలో జర్నలిస్టులను ఎంతో గౌరవించేవాళ్లం. వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకుని ఎంతో హోంవర్క్ చేసి మాట్లాడేవాళ్లం. కానీ నేటి వింత పోకడల వల్ల ఆ పరిస్థితి మారింది. కొందరు సోషల్ మీడియా ముసుగులో పాకిస్థాన్ ఏజెంట్లుగా పనిచేస్తూ దేశ భద్రతకే ప్రమాదకరంగా మారుతున్నారు" అని హెచ్చరించారు. ఇలాంటి చర్యలను అరికట్టకపోతే సమాజానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసే పత్రికలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. "మసాలా వార్తలు, గాసిప్‌లు రాసే వాణిజ్య పత్రికలకు దీటుగా 'నవ తెలంగాణ' పత్రికకు కూడా ప్రభుత్వ ప్రకటనలు సమానంగా ఇవ్వాలి" అని అక్కడే ఉన్న మంత్రికి ఆయన సూచించారు. ప్రజాపక్షం వహించే మీడియా సంస్థలను బ్యాలెన్స్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్రను ఆయన ఉప్పుతో పోల్చారు. "ఏ వంటకంలో ఎన్ని మసాలాలు వేసినా ఉప్పు లేకపోతే రుచి రాదు. అలాగే ప్రజా సమస్యలపై ఎర్రజెండా గొంతు వినిపించినప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుంది" అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తే మైకులో చెప్పాలని, తప్పులు చేస్తే చెవిలో చెప్పకపోయినా పర్వాలేదని, పత్రికల్లో రాస్తే వాటిని స్వీకరించి సరిదిద్దుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు.



మ్యూనిస్టులు సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వల్లే మేం అధికారంలోకి: సీఎం రేవంత్‌రెడ్డి

అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. "తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నా. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నా. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొడతారా?

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన వారిని మందలించాల్సింది పోయి, ఇంకా నోటికొచ్చినట్లు మాట్లాడమని ప్రోత్సహించడం ఏమాత్రం సరికాదని చంద్రబాబు అన్నారు. పార్టీ అధినేతగా జగన్ తన పార్టీ నాయకులను, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలని సూచించారు. వైఎస్ వివేకానందరెడ్డి మరణం విషయంలోనూ వైసీపీ దుష్ప్రచారం చేసిందని ఆయన గుర్తుచేశారు. మొదట గుండెపోటు అని సాక్షిలో రాసి, తర్వాత గొడ్డలిపోటు అని తేలిందని వివరించారు. తన చేతిలో కత్తి పెట్టి తానే చంపించానని కూడా రాశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే జిమ్మిక్కులకు పాల్పడుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేసి, అసౌకర్యం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

నేతన్నలకు శుభవార్త

చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు.

చెడగొట్టడం తేలిక... నిలబెట్టడమే కష్టం

దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం.

సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్

పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి.

### నేడు అన్నదాత సుఖీభవ

'2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే నేడు అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి.

## వైటీపీఎస్ యూనిట్ 1ను జాతికి అంకితం చేసిన మంత్రులు



దామరచర్ల: నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం (వైటీపీఎస్)లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం కలిగిన మొదటి యూనిట్‌ను మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం (వైటీపీఎస్)లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్క మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థ్యం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

## టీడీపీ అక్రమాలు రాసేందుకు బుక్‌లు సరిపోతలేవు..

చేశామని చెప్పారు. ఎవరైతే ఇబ్బందులకు గురయ్యారో వాళ్లు యాప్‌లో ఫిర్యాదు చేస్తే.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పీఏసీ సమావేశంలో మార్గాని భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ రెడ్‌బుక్ పెట్టిన తర్వాత ప్రజలు, వైసీపీ మద్దతుదారులను చిత్రవధలు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్యకర్తలను అన్యాయంగా ఇబ్బంది పెడుతున్న ఘటలను నమోదు చేయడానికి ఒక యాప్‌ను తీసుకొస్తున్నామని తెలిపారు. ఎవరైతే ఇబ్బందులు పడ్డారో వాళ్లు తమ పేర్లు, వివరాలతో పాటు ఆ ఘటనకు సంబంధించిన పత్రాలు, వీడియోలు వంటి ఆధారాలను కూడా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఇవన్నీ డిజిటల్ లైబ్రరీలో స్టోర్ అవుతుందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని పరిశీలించి.. వేధింపులకు గురిచేసిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తామని తెలిపారు. ఈ డిజిటల్ లైబ్రరీ విషయంలో ఎలాంటి కక్ష సాధింపులు లేవని మార్గాని భరత్ స్పష్టం చేశారు. రెడ్‌బుక్‌లో డైరెక్ట్‌గా వాళ్లే పేర్లు రాసుకుని, వైసీపీ నాయకులను, మద్దతుదారులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కానీ ఈ యాప్‌లో ఫిర్యాదు చేసిన వారు ఇచ్చిన ఆధారాలను బట్టి విచారణ చేస్తామని పేర్కొన్నారు.ఇక జగన్ పర్యటనలకు అడ్డంకులు సృష్టించడంపైనా మార్గాని భరత్ మండిపడ్డారు. జగన్ ప్రజాదరణ ఉన్న నాయకుడు అని.. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని తెలిపారు. అలా జనాలు రావడంతో కూటమి నాయకుల కడుపు మండుతుందని పేర్కొన్నారు. అందుకే అడుగడుగునా జగన్ పర్యటనలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నారా లోకేశ్ పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తుచేశారు. మేం అడ్డంకులు సృష్టిస్తే లోకేశ్ పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. చంద్రబాబును, పవన్ కల్యాణ్‌ను ఎప్పుడైనా అడ్డుకున్నామా అని అడిగారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చినప్పుడు ఎందుకు ఆంక్షలు పెట్టడమని నిలదీశారురోడ్డుపై చంద్రబాబు వెళ్తే జనాలు రావడం లేదని.. అందుకే జగన్‌పై కక్ష గట్టారని మార్గాని భరత్ అన్నారు. చూస్తుంటే జగన్‌పై మీరే దాడులు చేస్తారని అనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన మీరు రాజులు కాదని.. ఇది రాచరికం కాదని తెలిపారు. వైసీపీ నేతలపై దాడులు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టమని స్పష్టంచేశారు. ప్రధాని ఈ అంశంపై మాట్లాడలేకపోతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో రాహుల్ బుధవారం మీడియాతో మాట్లాడారు. 'ట్రంప్ అబద్ధం చెప్పలేదని స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే మోదీ నేరుగా ఆ విషయంపై స్పందించలేదు.సీజ్ ఫైర్ విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు.

## అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకూడదు

జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. భారత దిగుమతులపై 25 శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా టారిఫ్ అంశంపై శశిథరూర్ స్పందించారు.ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్న తరుణంలో అమెరికా నుంచి ఇలాంటి ప్రకటన సరికాదని ఆయన అన్నారు. భారత వాణిజ్యానికి అమెరికా అతిపెద్ద మార్కెట్ అని, మన ఎగుమతులే 87 - 90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయని వెల్లడించారు. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చని ఆయన అన్నారు.టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం చేస్తుందని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించవచ్చని తెలిపారు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థంలేనివిగా ఉన్నాయని ఆయన అన్నారు. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉందని వ్యాఖ్యానించారు. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేమని ఆయన అన్నారు. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలని శశిథరూర్ అన్నారు.ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది చర్చలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. అమెరికా ఒత్తిడికి మాత్రం తలొగ్గకూడదని వ్యాఖ్యానించారు మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు.ఎరువులు పలు రాష్ట్రాల్లో తయారు అయినప్పటికీ అవి రాష్ట్రాల అవసరాల మేరకు తగిన సరఫరా పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుందని తెలిపారు. ఎరువుల పంపిణీ ఎలా జరుగుతుందో తెలియని రామచంద్రరావు బీజేపీ అధ్యక్షుడిగా ఎలా అయ్యారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి తగినంత ఎరువులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా ఎరువులు డిమాండ్‌కి తగిన విధంగా సప్లై లేకపోవడం వల్లే రాష్ట్రంలో రైతులకు కొంత మేర ఎరువుల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.కాగా, ఎరువుల లోటు పై రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడం కంటే కూడా బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రైతుల ఇబ్బందులు తొలగించండని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ కు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా ఇప్పటి వరకు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంలో బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు తెలంగాణ కి వచ్చిన యూరియా వివరాలు మంత్రి వెల్లడించారు. ఏప్రిల్ 2025 లో 1.70 ఎల్?ఎంటీ యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.21 ఎల్?ఎంటీ మాత్రమే సరఫరా (29 శాతం లోటు) చేశారన్నారు. మే 2025 లో 1.60 ఎల్?ఎంటీ యూరియా సరఫరా కు ప్లాన్?చేయగా, కేంద్రం నుండి కేవలం 0.88 ఎల్?ఎంటీ యూరియా మాత్రమే (45 శాతం లోటు) సరఫరా చేశారని, జూన్ 2025 లో 1.70 ఎల్?ఎంటీ యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.98 ఎల్?ఎంటీ (42 శాతం లోటు) మాత్రమే సరఫరా అయిందన్నారు.ఈ జూలై లో 1.60 ఎల్?ఎంటీ యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.28 ఎల్?ఎంటీ యూరియా (20 శాతం లోటు) మాత్రమే సరఫరా జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరంలో మొత్తం ఏప్రిల్ నుంచి జూలై వరకు 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రణాళిక చేయగా 4.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారని, ఇంకా 2.25 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడిన విషయం గమనించాలన్నారు. నెలవారి సరఫరా లోటు పై సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 8 న కేంద్ర ఎరువులు, రసాయన శాఖ మంత్రిని కలసి తెలంగాణ ఎరువుల సరఫరా లోటు పై విజ్ఞప్తి చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్?తెలిపారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి విజ్ఞప్తి చేశారన్నారు.ఇప్పటి వరకు తెలంగాణకు వచ్చిన యూరియా 4.35 లక్షల మెట్రిక్ టన్నులు అయితే బీజేపీ అధ్యక్షులు 12.02 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు



తెలంగాణ : అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. " తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నా. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నా. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలి " అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమే లక్ష్యం




తెలంగాణ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. "మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదురవుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది," అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీపీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం," అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## పనులు ఆలస్యం కావడం వల్ల ప్రభుత్వానికి


# ఆర్థిక భారం పెరిగిపోతుంది



తెలంగాణ : దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇన్‌ఛార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ ప్లాంట్‌లో రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. మిగిలిన మూడు యూనిట్ల పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, రిపబ్లిక్ డే నాటికి అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ, రెండు సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్టును గాలికి వదిలేశారని ఆరోపించారు. పర్యావరణ అనుమతులు, సమస్యల పరిష్కారంలో కూడా అప్పటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. పనులు ఆలస్యం కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా భారితనాన్ని మోస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకున్నందువల్లే రెండు యూనిట్లు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించగలిగామని చెప్పారు. మిగిలిన యూనిట్లను కూడా తక్షణమే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, వారి పిల్లలకు విద్యా, వైద్య సేవలు అందిస్తామని భట్టి హామీ ఇచ్చారు. అంతేకాక, ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు కూడా అత్యుత్తమ విద్యా, వైద్య సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ నిర్వాసితులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, వారికి న్యాయమైన పరిహారం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు ఆ బాధితులందరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# నితీష్‌కుమార్‌కు షాక్!..

## బీజేపీ సీఎం అభ్యర్థిని ఫోకస్ చేసే యోచనలో అధిష్టానం!



**న్యూఢిల్లీ,:** బీహార్‌లో ఏడాది చివరి కల్లా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇక అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అన్ని పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. అయితే తాజాగా వెలువడిన సర్వేలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రజాదారణ తగ్గినట్లు తెలుస్తోంది. బీహార్ ఎన్నికల స్టేట్ వైబ్ సర్వే ఆఫ్ బీహార్ ఎలక్షన్స్ 2025 (కుల-సమాజ వారీ ఓటింగ్) ప్రకారం 25 శాతం మందే నితీష్ కుమార్‌ను తదుపరి ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌నే ప్రథమ స్థానంలో ఉన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రిగా చూడాలని 32.1 శాతం ప్రజలు కోరుకుంటున్నారు. ఇక నితీష్ వైపున 38 శాతం ఎస్టీలు, 27 శాతం ఎస్సీ, ముస్లింలు, 24 శాతం ఉన్నత తరగతి హిందువులు, 21 శాతం ఓబీసీలు ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 50 శాతం మంది ముస్లింలు తేజస్వి యాదవ్ వైపే ఉన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రిగా చూడాలని బలంగా కోరుకుంటున్నారు. ఇక రాబోయే ఎన్నికల్లో బీజేపీ సొంత ముఖ్యమంత్రిని చూడాలని అనేక మంది ఓటర్లు కోరుకున్నట్లు సర్వేలో తేలింది. 33.7 శాతం మంది బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిని కోరుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీకి వేరే మార్గం లేకపోతే నితీష్ కుమార్‌ను 23.1 శాతం మందే కోరుకుంటున్నారు అయితే బీహార్ సమగ్ర అభివృద్ధి కోసం ఏ పార్టీని విశ్వస్తారన్న ప్రశ్నకు మహాఘట్బంధన్‌కు 36.1 శాతం మంది స్వల్ప ఆధిక్యత కనిపించగా.. ఎన్డీఏకు మాత్రం 35.4 శాతం మంది విశ్వసిస్తున్నట్లు చెప్పారు. నితీష్ కుమార్‌కు ప్రజాదారణ దెబ్బతినడంతో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఫోకస్ చేయాలని కమలనాథులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నితీష్ కుమార్ పలుమార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారు. ఈ నేపథ్యంలో కొత్త సీఎం అభ్యర్థిని నిలబెడితే.. తిరిగి అధికారంలోకి రావొచ్చని ఎన్డీఏ భావిస్తున్నట్లు సమాచారం.

# హ్యూమనాయిడ్ రోబో కేవలం రూ.5 లక్షలే!

## అందుబాటులోకి తెచ్చిన చైనా కంపెనీ ఇంట్లో మనిషిలా, ఇంటి పనిమనిషిలా ప్రయోగాలకు కూడా అనువుగా తయారీ



భలే మంచి చౌక బేరము.. రూ.5.12 లక్షలకే హ్యూమనాయిడ్ రోబో అంటోంది చైనాకు చెందిన ఓ కంపెనీ. రోబో.. అంటేనే ఖరీదైన వ్యవహారం. అందులోకి, అచ్చం మనిషిలా ఉండి, మనిషి చేయగలిగే చాలా పనులు చేసే హ్యూమనాయిడ్ రోబో అంటే.. ఇంకా ఖరీదు. కానీ.. అస్సలు కాదు అంటోంది చైనా దిగ్గజం యూనిట్రీ రోబోటిక్స్. రోబోల తయారీలో మంచి పేరున్న ఈ కంపెనీ ఆర్1 హ్యూమనాయిడ్‌ను తయారుచేసింది. దీని ధర కేవలం 5,900 డాలర్లు (రూ.5.12 లక్షలు) మాత్రమేనట. కంపెనీ గతంలో అందుబాటులోకి తెచ్చిన జీ1తో పోలిస్తే కొత్త మోడల్ ధర 63 శాతం తక్కువ కావడం విశేషం. యూనిట్రీ రోబోటిక్స్ ఆర్1 హ్యూమనాయిడ్.. పరుగెడుతుంది, నడుస్తుంది, పిల్లిమొగ్గలు వేస్తుంది, చేతుల మీద నిలబడుతుంది. మనం ఇచ్చే వాయిస్ ఆదేశాలకు ప్రతిస్పందిస్తుంది. పరిసరాలను అర్థం చేసుకుంటుంది. ప్రయోగాలకు అనువుగా ఇది పనిచేస్తుంది. అంటే టెక్ కంపెనీలు ఈ హ్యూమనాయిడ్‌ను మరింతగా అభివృద్ధి చేసేందుకు వీలు కూడా ఉండటం దీనిలోని మరో ప్రత్యేకత. ఆఫీసులు, ఇంటి పనుల కోసం పని మనుషులను పెట్టాలనుకునేవాళ్లు దీన్ని ట్రై చేయొచ్చు అంటోంది కంపెనీ.

### గంటపాటు నిర్విరామంగా..

ఈ హ్యూమనాయిడ్ ఎత్తు 121 సెంటీమీటర్లు, వెడల్పు 35.7 సెం.మీ. మందం 19 సెం.మీ. వాయిస్ గుర్తించేందుకు నాలుగు మైక్రోఫోన్ ్, అల్ట్రావైడ్ యాంగిల్ విజువల్స్ కోసం బైనాక్యులర్ కెమెరా పొందుపరిచారు. వైఫై 6, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఉంది. కేవలం 25 కేజీల బరువే ఉండటం కూడా వాడకందారులకు చాలా సౌలభ్యం. బ్యాటరీ ఒకసారి రీచార్జ్ చేస్తే రోబో గంటపాటు పనులు చక్కబెడుతుంది. మాన్యువల్ రిమోట్ కంట్రోల్‌తో పనిచేస్తుంది. పూర్తి కస్టమైజేబుల్.. అంటే కస్టమర్ కోరిన విధంగా మార్పులు చేసి కూడా తయారు చేస్తారు.

### ఆర్1.. ఒక మైలురాయి

ఫ్యాక్టరీలు, ఇంటి పనులకు సంబంధించి హ్యూమనాయిడ్‌ల తయారీలో ఇంతవరకు అమెరికన్ కంపెనీల ఆధిపత్యం ఉండేది. ఇప్పుడు చైనా కంపెనీలు ఈ రేసులోకి 'తక్కువ ధరకే' ట్యాగుతో వచ్చాయి. ఇవి పై రెండు రకాల పనులతోపాటు మిలటరీలో కూడా ఉపయోగపడతాయట. చైనాలోని పరిశోధనా ప్రయోగశాలలు, పాఠశాలల్లో వాడుతున్న యూనిట్రీ కంపెనీ తయారీ జీ1 రోబో ధర 16,000 డాలర్లుగా ఉంది. మరింత అధునాతన, పెద్ద సైజులో ఉండే హెచ్1 మోడల్ ధర 90,000 డాలర్ల కంటే ఎక్కువ. అందరికీ అందుబాటు ధరలో ఏకంగా 5,900 డాలర్లకే ఇప్పుడు ఆర్1 హ్యూమనాయిడ్‌ను తీసుకొచ్చింది. ఇది సంక్లిష్ట హ్యూమనాయిడ్‌ల విభాగంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

### రోజువారీ జీవితంలో మమేకం..

మీరు ఉదయం లేవగానే మీ కదలికలను రోబో గుర్తిస్తుంది. కాఫీ మెషీన్ ను ఆన్ చేస్తుంది. ఒకవేళ మీకు కళ్లజోడు అలవాటు ఉంటే.. అది ఎక్కడ ఉన్నా తెచ్చి మీ చేతికి ఇస్తుంది. ఆ రోజు చేయాల్సిన మీ షెడ్యూల్‌ను చదువుతుంది.మీ బిడ్డకు సైన్స్, మ్యాథ్స్.. ఇలా ఏదైనా సబ్జెక్టులో సందేహాలు ఉంటే సమాధానాలతో సహాయపడుతుంది. సంభాషణను సరదా క్విజ్‌గా కూడా మారుస్తుంది. అమ్మమ్మ, తాతయ్యల వంటి పెద్దలకు.. ఎత్తైన షెల్ఫ్ నుండి మందులను తీసుకొచ్చి చేతిలో పెడుతుంది. ఇంటికి బంధువులు, స్నేహితులు వస్తే వారిని ఆకట్టుకోవడానికి పిల్లిమొగ్గల వంటివి వేస్తుంది.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY

## సంపాదకీయం


# వాదం - అనువాదం



స్వతంత్ర రచయితా, అనువాదకుడా - ఎవరు గొప్ప అని ప్రశ్నిస్తేబీ ఎవరైనా స్వతంత్ర రచయితే నంటారు, రచయిత లేకుండా అనువాదకుడు ఉండనే ఉండడు కనుక ఎప్పుడైనా స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానం. 'అనువాద' మనడంలోనే ఆ సూచన ఉంది. 'ఒకరు చెప్పిన దానిని వేరొక భాషలో తిరిగి చెప్పడ'మని ఆ మాటకు వ్యుత్పత్త్యర్థం. క్రియలో చూస్తే, అనువాదకుడు స్వతంత్ర రచయితకు సమవుజ్జీ అనే కాక, కొన్ని విషయాల్లో అతణ్ణి మించగలడని కూడా అనిపిస్తుంది. అయినాసరే, మూల రచనను అందించిన స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానమూ, అనువాదకుడిది ద్వితీయస్థానమేనంటారాబీ అనువాదకుడిది మరీ తక్కువ స్థానమేమీ కాదని గుర్తిస్తే చాలు! స్వతంత్ర రచనా, అనువాదమూ సృష్టీ, పునఃసృష్టి లాంటివి. సృష్టి గొప్పదా, పునఃసృష్టి గొప్పదా అంటేబీ దేని గొప్ప, దేని కష్టాలు, దేని సౌలభ్యాలు దానికే ఉన్నాయి. సృష్టిలో సృజనశక్తి కీలకమవుతుంది కనుక ఆ మేరకు దాని స్థానం దానిదే, ఎంతైనా అనువాదం అనుసృజన మాత్రమే. అయితే సృష్టిలో ఉన్న ఒక సౌలభ్యమేమిటంటే, అది ఇంకొకదాన్ని అనుసరించాల్సిన అవసరం లేదు కనుక, ఏది ఎలా ఉండాలో, ఎంతవరకు ఉండాలో నిర్ణయించుకునే అపరిమిత స్వేచ్ఛ దాని కుంటుంది. అనువాదకునికి లేనిదదేబీ మూలరచన విధించిన హద్దులకు లోబడే తన అనుకృతిని తీర్చి ఒప్పించి మెప్పించవలసిందే. ఆ కోణంలో, అనువాదమనేది నెత్తిమీద కలశాలను పెట్టుకుని, పళ్ళెం అంచుల మీద చేసే నృత్య విశేషం లాంటిదైతే, మూలరచన నిర్నిబంధ, స్వేచ్ఛానర్తనం. అనువాదమంటే ఒక భాష నుంచి ఇంకొక భాషలోకి తేవడమే కదా అనుకుంటాంబీ అందుకూ కొంత నేర్పూ, శ్రమా అవసరమే కానీ, ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ దానిని మరింత సులభ తరం చేసిందని కూడా అనుకుంటున్నాం. అయితే, అనువాదమంటే కేవలం భాషానువాదమే కాదన్న సంగతి అనువాదంలోకి తలదూర్చితేనే అర్థమవుతుంది. భాషానువాదం పైకి కనిపించే తొలిమెట్టు మాత్రమేబీ దానికి పైన కనిపించని మెట్లు చాలా ఉంటాయి. వాటిని కూడా మనోనేత్రంతో దర్శించి వాటి మీదుగా తన అనుకృతిని చివరి మెట్టు దాకా ఒడుపుగా నడిపించి మూలాన్ని మరిపించడంలోనే అనువాదకుడి ప్రతిభ పండుతుంది. అంటే, అతను భాషనే కాక మూలరచయిత శైలీ, శిల్పం, భావం సహా సమస్త రచనాంగాలనూ అనువదిస్తాడుబీ అంతిమంగా మూలరచయిత హృదయాన్నీ, మేధనూ అనువదిస్తాడుబీ అలా తనే మూల రచయిత అయి పోతాడు. ఇది మాంత్రికులు చెప్పే పరకాయ ప్రవేశానికేమాత్రం తక్కువ కాదు. ఎంత కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చినా ఈ సహజ మేధకు ప్రత్యామ్నాయమవుతుందా అన్నది సందేహమే. ఇంతకీ సారాంశమేమిటంటే, మూల రచయితది ఏకపాత్రాభినయమైతే, అనువాదకుడిది ద్విపాత్రాభినయంబీ అతని(లేదా ఆమె)లో అనువాదకుడు, మూల రచయితా ఇద్దరూ ఉంటారన్న మాట. అలా చూసినప్పుడు ప్రతిభలో అనువాదకుడు మూల రచయితకు దాదాపు సమానుడవుతాడుబీ అదే అతను పడే పరిశ్రమకు వస్తే, అది ద్విగుణితమూ, త్రిగుణితమూ కూడా అవుతుంది. ఆ విధంగా, స్వతంత్ర రచయిత ప్రథమ గణ్యుడే కానీ, అనువాదకుడు అగస్త్య భ్రాతేమీ కాదు. ఆధునిక కాలానికి వస్తే, దేశీయంగా, విదేశీయంగా కూడా బహు భాషా సాహిత్యాలు, సాహిత్య ప్రక్రియలతో పరిచయం పెరిగి, అనువాద రంగం బహుముఖాలుగా అభివృద్ధి చెందడం చూస్తు న్నాం. కాకపోతే, అనువాదంలో మెళకువలు, ప్రమాణాలు, ఎదుర్కొనే క్లిష్టతా మొదలైన విష యాల్లో ప్రాచీనులు, ఆధునికుల అవగాహనలో పెద్ద తేడా లేకపోవడం ఒక విధంగా ఆశ్చర్యకరమే. అసలు తెలుగు సాహిత్యం నన్నయ భారతానువాదంతో ప్రారంభమవడమే ఒక విశేషమనుకుంటే, అనువాదంలోని క్లేశాన్ని గుర్తించి చెప్పిన తొలి అనువాదకుడు కూడా నన్నయే కావడం మరో విశేషం. అనువాదమంటే కేవలం భాషానువాదం కాదు కనుకనే, 'గహనమైన అర్థాలనే జలాలతో నిండిన భారతమనే మహాసముద్రాన్ని చివరిదాకా ఈదడం బ్రహ్మకైనా సాధ్యమవుతుందా? అయినా నాకు చేతనైన మేరకు ప్రయత్నిస్తా'నని చెప్పుకుని ముందే జాగ్రత్తపడతాడు. భట్ట హర్షుని 'నైషధ' కావ్యాన్ని 'శృంగార నైషధము' పేరిట అనువదిస్తూ శ్రీనాథుడు నిర్దేశించిన ప్రమాణాలు త్రికాలాలలోనూ శిరోధార్యాలే. 'శబ్దాన్ని అనుసరించి, అభి ప్రాయాన్ని గుర్తించి, భావాన్ని ఉపలక్షించి, రసాన్ని పోషించి, అలంకారాన్ని భూషించి, ఔచిత్యాన్ని ఆదరించి, అనౌచిత్యాన్ని పరిహరించి మూలానుసారంగా రచిస్తా'నంటాడాయన. అలా 'మూలానుసారంగా' అనువదించడం కూడా ఒక సార్వకాలికమైన ప్రాథమిక విధేనను కుంటే, 'స్వేచ్ఛానువాదం', 'సంక్షిప్తానువాద' మనేవి మూలాతిక్రమణలే కావచ్చుబీ సరే, అది వేరే ముచ్చట. ఏ రెండు భాషల నిర్మాణమూ ఒకేలా ఉండాలని లేదు కనుక ఒక్కోసారి మూలం నుంచి పక్కకు జరగడమూ అనివార్యమవుతుంది, నిజమే కానీ, అలాంటివి మినహాయింపులు మాత్రమే, నిబంధన మాత్రం మూలానుసరణమే! అసలు దేనికైనా తప్పనిసరి ముడిసరకు ప్రతిభే అనుకున్న ప్పుడు స్వతంత్రమా, అనువాదమా అన్న చర్చ పక్కకు తప్పుకుని అనువాదమే స్వతంత్ర రచన లానూ భాసించవచ్చు.

# 'కార్పొరేట్' విద్యపై కొరడా!

ప్రచండమైన పోటీ, పరిమిత అవకాశాలూ అందరినీ భయపెడుతున్నాయి. ముఖ్యంగా తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనన్న బెంగతో ఏం చేస్తున్నామో, ఎటు పోతున్నామో... చివరికది ఎటు దారితీస్తుందో తెలియనంతగా తల్లిదండ్రులు భయాందోళనల్లో మునిగిపోతున్నారు. వాటిని పిల్లలకూ అంటిస్తున్నారు. విద్యావ్యాపారంలో తలమునకలైన సంస్థలు దీన్ని ఎంచక్కా ఉపయోగించుకుంటున్నాయి. పర్యవసానంగా పిల్లలపై ఒత్తిళ్లు పెరిగి, బెంగ ఎక్కువై ఆత్మహత్యే శరణ్యమనుకుంటున్నారు. తరాలు మారుతున్నా వదలని ఈ జాడ్యంపై ప్రభుత్వాలు దృష్టిపెట్టని నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఎన్నదగిన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్ని పీకల దాకా పోటీలో ముంచి, వారిపై మానసిక ఒత్తిళ్లను పెంచి విద్యలోని ప్రాణధాతువునే వికృతీకరిస్తున్న తీరు ఇకపై కొనసాగనీయరాదంటూ శుక్రవారం కోచింగ్ కేంద్రాలతోసహా అన్ని విద్యాసంస్థలనూ హెచ్చరించింది. అవాంఛనీయమైన ఈ ధోరణిని అడ్డుకోవటానికి ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా పాటించాల్సిన 15 అంశాలతో కూడిన మార్గదర్శకాలను జారీచేసింది. పిల్లల మార్కుల ఆధారంగా వర్గీక రించి బోధించే విధానాన్ని నిలిపివేయాలనటం మొదలుకొని కౌన్సెలర్లు, సైకాలజిస్టుల నియా మకం వరకూ అందులో విలువైనవెన్నో వున్నాయి. ఆత్మహత్యలనేవి అన్నివేళలా వ్యక్తుల నిర్ణయమే కావొచ్చు... కానీ వాటిని ప్రేరేపిస్తున్న వ్యవస్థ మాటేమిటని ప్రశ్నించాడు ఫ్రెంచ్ తత్వవేత్త, రచయిత ఆల్బర్ట్ కామూ. మూలాన్ని గుర్తించకుండా, దాన్ని దుంపనాశనం చేయకుండా ఏ సమస్యా దానంతటదే మాయం కాదు. కేంద్రంలో రాజీవ్ గాంధీ హయాంలో విడుదలైన నూతన జాతీయ విద్యావిధానం విద్య ప్రైవేటీకరణకు బీజం వేసింది మొదలు మన విద్యావ్యవస్థ వెర్రితలలు వేస్తోంది. చదువులో వెనకబడివున్నామనే ఆత్మ న్యూనతతో కొందరూ, తమకొచ్చిన మార్కుల్నీ/ర్యాంకునూ చూపించి తరగతి గదిలో టీచర్ ఎగతాళి చేశారనీ, దండించారనీ మరికొందరూ...పరీక్షలో ఉత్తీర్ణత సాధించగలమో లేదో అనే ఆందోళనతో ఇంకొందరూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాలు కేసులు పెడతాయి. మళ్లీ మరొకటి జరగనంతవరకూ అంతా సవ్యంగా వున్నట్టే కనబడుతుంది. ఇది చర్విత చరణంగా కొనసాగుతూనేవుంది. యాదృచ్ఛికమే కావొచ్చుగానీ... సుప్రీంకోర్టు తాజా మార్గదర్శకాలకు దారి తీసిన ఉదంతం విశాఖలోనే జరిగింది. జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) కోసం విశాఖ విద్యా సంస్థలో చేరిన బెంగాల్ బాలిక భవనంపై నుంచి పడి మరణించిన ఉదంతంపై సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌లో ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. ఆమె ప్రమాదవశాత్తూ మరణించిందని ఒకసారి, గుండెపోటుతో మరణించిందని మరోసారి, ఆత్మహత్య చేసుకుందని ఇంకోసారి ఆ విద్యాసంస్థ బుకాయించింది. ఈ రోగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచీ ప్రతి కార్పొరేట్ విద్యా సంస్థకూ వుంది. కన్నవాళ్లకు కనీసం పిల్లల మరణకారణాన్ని నిజాయతీగా చెప్పాలని కూడా ఆ సంస్థలు అనుకోవు. ధర్మాసనం వెల్లడించిన గణాంకాలు విస్తుగొలుపుతాయి. 2022లో మన దేశంలో 1.7 లక్షలకుపైగా ఆత్మహత్యలు నమోదైతే అందులో ఏడు శాతంపైగా %-% అంటే 13,404 మరణాలు విద్యార్థులకు సంబంధించినవి. జీవితం రంగులమయ ప్రపంచంగా దర్శనమిచ్చి, ఆకాశమే హద్దుగా భావించి దూసుకుపోవాల్సిన వయసులో పిల్లలు ఇంత బేలగా, ఆత్మవిశ్వాసం పూర్తిగా కోల్పోయి తనువు చాలిస్తున్న వైనం సమాజానికంతకూ సవాల్. చదువంటే తెలియనిది తెలుసుకోవటం, అవసరమైనప్పుడల్లా ప్రశ్నించి సందేహనివృత్తి చేసు కోవటం. సృజనాత్మకంగా ఆలోచించటం. నేటి విద్యావ్యవస్థ వాటన్నిటినీ చంపేసింది. పోటీ తత్వాన్ని ప్రతిష్ఠించింది. బట్టీపట్టడం మినహా మరేమీ లేకుండా చేసింది. పర్యవసానంగా ఎంతో ఇష్టంతో చదవాల్సిన విద్య కాస్తా పెను భారంగా, ఎంతకూ అర్థంకాని




ప్రణాళికగా అఘోరిస్తోంది. తమను అన్నివిధాలా రుద్దుతూ, పరుగులు పెట్టిస్తూ బలవంతంగా మెదళ్లలోకి ఎక్కించి 'మంచి ఫలితాలు' రాబట్టి మున్ముందు మరింత వ్యాపారం చేసుకోవాలని తాపత్రయపడే విద్యాసంస్థలొక వైపూ... తమ ఎదుగుదలపై కోటి ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులొక వైపూ విద్యార్థులకు ఊపిరి సలపనివ్వట్లేదు. ఆ ప్రస్థానంలో ఓటమి ఎదురయ్యేసరికి ఆ లేత హృదయాలు తట్టుకోలేకపోతు న్నాయి. అర్థంతరంగా తనువు చాలించటం మినహా మరే మార్గమూ లేదని నిర్ణయానికొస్తున్నాయి. అంతక్రితం వరకూ ఇంటర్ స్థాయి నుంచి మొదలయ్యే పోటీతత్వం కార్పొరేట్ సంస్థల పుణ్యమా అని ప్రాథమిక విద్యకు కూడా పాకింది. ఈ దుఃస్థితి మారాలన్నదే సుప్రీంకోర్టు సంకల్పం. అయితే కనీసం స్వేచ్ఛగా కదలటానికైనా సావకాశంలేనంతగా ఇరుకైన స్థలాల్లో కార్పొరేట్ విద్యా సంస్థలు నడవటానికి ఎడాపెడా అనుమతులిచ్చే చోట పిల్లలకు క్రీడల్లో, జీవన నైపుణ్యాల్లో, వ్యక్తిత్వవికసనంలో శిక్షణనివ్వాలన్న ధర్మాసనం మార్గదర్శకాలు సక్రమంగా అమలవుతాయా? లాభాపేక్షే ధ్యేయంగావున్నచోట అదనంగా కౌన్సెలర్లకూ, సైకాలజిస్టులకూ చోటిస్తారా? టీచర్లపై ఊపిరాడనీయనంత భారంవేస్తున్న సంస్థలు పిల్లలతో ఎలా మెలగాలో వారికి శిక్షణనిప్పిస్తాయా? పిల్లలు తమ బాధల్ని చెప్పుకోవటానికి అవసరమైన వ్యవస్థల్ని అందుబాటులోకి తెస్తాయా? డబ్బు ఎరవేసి ఎంతటి మహోన్నత ఆశయాలనైనా చాపచుట్టేయగలిగే కార్పొరేట్ సంస్థలు ఈ మార్గ దర్శకాలను ఉల్లంఘించిన పక్షంలో ఎలాంటి చర్యలుంటాయో చెబితే తప్ప ఇదంతా చక్కబడదు. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకునేలా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలివ్వాలి.

## సిసి రోడ్డు నిర్మాణం కొరకు ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మకు వినతి పత్రం

**ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ నుండి మదిన నగర్ సిసి రోడ్డు త్వరగా వేపించాలని ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ కి వినతి పత్రం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు**



(అరుణ ప్రభ న్యూస్) : మణుగూరు ఆగస్టు 1వ తేదీన మణుగూరు లో పర్యటించిన ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ కి వినతి పత్రం అందించిన మదీనా నగర్ కు చెందిన గ్రామస్తులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మణుగూరు మండల పరిషత్ నుండి ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి మదీనా నగర్ గ్రామానికి మంజూరైనటువంటి సిసి రోడ్డును త్వరగా రోడ్డు వేయించి పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ కి మరియు మండల పరిషత్ అధికారి శ్రీనివాసరావు కు మదీనా నగర్ గ్రామస్తులు ట్రైనింగ్ కలెక్టర్ కు విన్నవించి వారి ఆవేదనను వ్యక్తం చేసి వినతి పత్రమును అందజేశారు స్పందించిన ట్రైనింగ్ కలెక్టర్ త్వరగా సిసి రోడ్డు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని తెలియజేసినట్లుగా తెలియజేసిన మదీనా నగర్ గ్రామస్తులు

## మధ్యాహ్న భోజన కార్మికుల మూడవ రోజు దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు



(అరుణ ప్రభ న్యూస్) : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈరోజు ధర్నా చౌక్ లోని దీక్షా శిబిరాన్ని ఏఐఎస్ఎఫ్, పౌర హక్కుల సంఘం ,జన విజ్ఞాన వేదికల నాయకులు రఘురాం నాయక్ రవీందర్ నర్ర రామారావు దీక్షా శిబిరాలను సందర్శించి కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేయడం జరిగింది. ఈ దీక్షా శిబిరానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అధ్యక్షత వహించగా ఆల్ గోట్ రవీందర్, నర్రా రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. మాటల్లో పౌష్టికాహారం పెట్టాలని చెబుతున్న చేతల్లో ఆహారానికి అయ్యే ఖర్చులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా ,నాణ్యమైన వస్తువులను ప్రభుత్వం సరఫరా చేయకుండా ఈ పథకం కొనసాగటం కష్టతరమవుతుందన్నారు. ఒక విద్యార్థికి నాణ్యమైన




భోజనం పెట్టాలంటే ఇప్పుడున్న ధరల నేపథ్యంలో 25 రూపాయలు ఖర్చు అవుతుందని పది రూపాయలతో ఏ రకంగా నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమవుతుందో ప్రభుత్వం వివరించాలన్నారు. భోజనాన్ని వంట చేసి పెట్టే కార్మికుల వేతనాలను కూడా ప్రభుత్వం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన పదివేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని కార్మికులకు అపాయం జరిగితే రక్షణ కోసం ఇన్సూరెన్స్ సౌకర్యం పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని వారి గుర్తింపు కోసం యూనిఫారం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కార్మికులు అడుగుతున్న న్యాయమైన కోరికలను తీర్చాలని వారు చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ దీక్షా శిబిరంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు సాయమ్మ, నాగలక్ష్మి, వనజ ,గంగమని, స్వరూప ,మున్ని బి, కవిత కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన మహిళలు.**

**తహసీల్దార్ వినతి పత్రం సమర్పణ.**



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్) : రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డిపేట లో బిజెపి పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అనేక మంది మహిళలు ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన





హామీలలోనెలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం,కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు కోరారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట ఇచ్చిన మరిచిన కాంగ్రెస్ పార్టీ హామీలను మరిచి పోవడాన్ని తాము గుర్తు చేయుటకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు మహిళా మోర్చా నాయకురాళ్లు దాసరి పూర్ణిమ,దుంపెన స్రవంతిలు తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ తో పాటు జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి, మండల కార్యదర్శి చింతల లహరి ,మాజీ ఎంపిటిసి ధరావత్ రజిత, బూత్ అధ్యక్షులు మాలవత్ స్వరూప, జోనకంటి తేజశ్రీ, అనేక మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై సంయుక్త దాడులు

**ఆంధ్రా,తెలంగాణ సరిహద్దుల్లో....**

**జల్లెడ పట్టిన ముగ్గురు సిఐ ల బృందం.**

**ఏలూరు,భద్రాద్రి జిల్లా.**



(అరుణ ప్రభ న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ,ఆంధ్రా రాష్ట్రల సరిహద్దు ప్రాంతం అయిన కిన్నెరసాని వాగు సమీపంలో గుడుంబా తయారి స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఆంధ్రా అధికారులు అయినటువంటి (కుక్కునూరు పోలీస్) అధికారులు జంగారెడ్డిగూడెం, ఏలూరు మండలాల అబ్కారీ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గుడుంబా తయారీకి ఉపయోగించే పానకం పెద్ద మొత్తంలో అట్టి డ్రంబులు సారా తయారీ సామాగ్రి ధ్వంసం చేశారు. కుక్కునూరు మండలంకి గుడుంబా సరఫరా పై నిఘా పెట్టామన్నారు, ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ దాడుల్లో ముగ్గురు సి ఐ ల బృందం ఈ దాడుల్లో పాల్గొన్నారు. రైతుల పంట పొలాలు, ఆంధ్రా సరిహద్దుల్లో గుడుంబా తయారి,సరఫరా పై నిఘా ఎప్పుడు ఉంటుంది అని,తరచూ దాడులు నిర్వహిస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ దాడుల్లో కుక్కునూరు పోలీస్ సీఐ రమేష్ బాబు,జంగారెడ్డిగూడెం అబ్కారీ శాఖ సిఐ శ్రీనుబాబు, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్యామ్ భోగేశ్వర్ వారి సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.



## ఈ రోజు మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది

(అరుణ ప్రభ న్యూస్) : ఎస్సీ వర్గీకరణ అమలులో మన రాష్ట్రంలో మన జాతి విద్యార్థి, యువకులకు కాలేజీ అడ్మిషన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో తీవ్ర నష్టం జరగబోతుంది. ఈ నష్టాన్ని ఎదుర్కోవటానికి మనమందరం ప్రజాస్వామిక పోరాటాలతో మరొకసారి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ తక్షణమే ఉద్యమ కార్యాచరణ చేయవలసిన సమయం ఆసన్నమైనది. మన రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ గత సంవత్సరం మనమందరం ఐక్యమత్యంతో ఉద్యమాలు చేసి మన ఐక్యతను మన బలాన్ని సమాజానికి చూపించాము గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయాన్ని ఇచ్చిన సూచనలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటించకుండా కాంగ్రెస్ పార్టీ తన అధికార దాహంతో మన జాతికి తీవ్ర నష్టం చేసింది. వర్గీకరణ అమల్లో మన మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మన విద్యార్థి యువకులకు తీవ్రమైన నష్టం వచ్చేటట్లు చేశారు.

**డిమాండ్స్.**

1.ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో మూడవ గ్రూపు రోస్టర్ పాయింట్ వలన తీవ్ర నష్టం జరుగుతుంది వెంటనే ఈ రోస్టర్ పాయింట్స్ ను సరి చేయాలి. 2.ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్ ఉద్యోగ నోటిఫికేషన్ సంక్షేమ పథకాలలో లో వర్గీకరణ చేయరాదు. 3.ఎస్సీల పెరిగిన




జనాభా ప్రాతిపదికన 20% శాతం రిజర్వేషన్లు పెంచాలి. 4.ప్రైవేటు రంగంలో ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి రిజర్వేషన్లు అమలు చేయాలి .ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదు .మూసివేసిన ప్రభుత్వ రంగ సంస్థలను పునరుద్ధరించాలి. 5.మాల సంక్షేమ భవన నిర్మాణానికి చేసి ఐదు ఎకరాల భూమి 10 కోట్ల రూపాయలు ఇవ్వాలి. 6. హైదరాబాదులో లోయర్ ట్యాంక్ బండ్ క్రింద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలి7. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసంగాలు వారు రాసిన వ్యాసాలను రాష్ట్రప్రభుత్వం ముద్రించాలి. 8. మాల మాల కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. 9.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి1 , మాల సంఘాల జేఏసీ అల్లాడి పౌలురాజ్ 2 , బుయ్యన వీరబాబు 3 , చెట్టి రాజరత్నం4 , తుమ్మల కిరణ్5 , కొట్టే అనిల్ కుమార్ 6 , దార కార్తీక్ 7 , దేగల శివ ( పట్టణ అధ్యక్షులు )8 , చలికాని రమేష్9 , మహిళలు కూడా పాల్గొన్నారు.

## బీసీ బిల్లు సాధనకై కవిత 72 గంటల దీక్షను విజయవంతం చేయాలి జాగృతి నేతలు

(అరుణ ప్రభ న్యూస్) : నిజామాబాద్ నగరం లోని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఈనెల 4 5 6 7 తేదీ లలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద %మీజ% కల్వకుంట్ల కవిత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాల నిదీక్ష ను విజయవంతం చేయలని యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు ,జాగృతి అధ్యక్షులు సాల్వా చారి,అవంతి కుమార్ %ణతీ%. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు, దీక్ష కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ బీసీల బోనమెత్తుకున్న బహుజన బతుకమ్మ కవితమ్మ అని సామాజిక ఉద్యమాల్లో సామాజిక అంశాల పట్ల తెలంగాణ జాగృతి ఆవిర్భావం నాటి నుండే శ్రీ మతి కవిత అగ్ర భాగం నిలబడ్డారని గతంలో అనేక అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో పోరాడారని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్నటువంటి కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న అంశంపై నోరు మెదపడం లేదని తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కవిత గారు అన్ని జిల్లాల్లో బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, అనేక ధర్నాలు, బిసి మేధావులతో సమావేశాలు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేషన్ కమిటీకి సమగ్ర



నివేదికను సైతం అందజేయడం వల్లనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై చలనం వచ్చిందన్నారు, ఒకవైపు పార్లమెంటుకు బిల్లును పంపి మరొకవైపు ఆర్డినెన్సు ద్వారా రిజర్వేషన్లు అమలు చేస్తామనడంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రెండు జాతీయ పార్టీలు కలిసి బీసీల పట్ల ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు తక్షణమే బీసీలకు 42 శాతం రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ తో కవిత గారి ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను చేయనున్నారని ఈ దీక్షకు విజయవంతం చేయడానికి నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున బిసి కులాలకు సంబంధించిన నాయకులు మరియు పూలే ఫ్రంట్ నాయకులు తెలంగాణ జాగృతి




నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ని గంటల మురళి యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు దర్శనం దేవేందర్ తెలంగాణ శంకర్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి భరద్వాజ్ నాయకులు పంచ రెడ్డి మురళి హరీష్ యాదవ్ ఆకాష్ శోభ సరిత రేఖ రాణి సంతోష్ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్ నాయకులు చంద్రకాంత్ మీసాల శంకర్

## అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు ఏర్పాటు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**రూ. 20 కోట్లతో 170 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు.**

**ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయి.**

**ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు.**

**తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**ఎల్లారెడ్డిపేట ,తంగళ్ళపల్లి మండలంలో నూతన అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభం**

ఎల్లారెడ్డిపేట(అరుణ ప్రభ న్యూస్) : ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.

డీఎంఎఫ్టీ నిధులతో ఎల్లారెడ్డిపేట మండలం కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలోను మరియు తంగళ్ళపల్లి స్వామి వివేకానంద కాలనీ, పాత వాడ లలో నూతనంగా నిర్మించిన 3



అంగన్వాడీ కేంద్రాల భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49, ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం 9 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి అంగన్వాడీ కేంద్రాన్నీ కిషన్ దాస్ పేటలో ప్రారంభించామని వివరించారు. భవనం త్వరగా పూర్తి చేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ...పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. అనంతరం అంగన్వాడి పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈ.ఈ పి.ఆర్ సుదర్శన్ రెడ్డి, తాసిల్దార్లు ఎంపీడీవోలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశం


**ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**ఎల్లారెడ్డిపేట మహాత్మా జ్యోతిబా పూలే ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలో అన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్.**



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్) : అన్ అకాడమీ ద్వారా అందించే ఉచిత శిక్షణ విద్యార్థులు అన్ని జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ ఇంటర్ మరియు డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను శుక్రవారం కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, విద్య ద్వారానే సమాజ, వ్యక్తిగత మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. మళ్ళీ సాయంకాలం వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటీ, జే ఈ ఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో మంచి ప్రతిభ చూపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని నిపుణులైన టీచర్ల చే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాల సభ్యులు మహిళలకు ఆదర్శంగా నిలువాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**మహిళలు వ్యాపారంతో స్వయం సమృద్ధి సాధించాలి.**

**సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య మెప్మా,ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్.**



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్) : ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య మెప్మా,ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాన్ని కే కే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని, ఇటీవల పెట్రోల్ బంక్ ప్రారంభించామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించి రైతులు మద్దతుగా నిలువాలని ఆకాంక్షించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ స్వరూపా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మహిళా సంఘాల సభ్యులు మహిళలు స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం - 02- ఆగష్టు- 2025

# పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాల నిజధ్రువపత్రాలను సమర్పించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**51 వాహన యజమానులు తిరిగి తీసుకువెళ్లడానికి అవకాశం.**

**వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల ధ్రువపత్రాలను సమర్పించుటకు ఆరు నెలల గడువు ప్రారంభం.**

**వాహనాల యజమానులు ఆరు నెలల్లోగా ధ్రువపత్రాలు చూపించి తిరిగి పొందడానికి అవకాశం.**

**వాహనాల వివరాలను అధికారిక ఫేస్బుక్ మరియు ఇంస్టాగ్రామ్ ఖాతాల్లో నిక్షిప్తం.**



(అరుణ ప్రభ న్యూస్) : జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో వివిధ నేరాలకు సంబంధించినవి మరియు దొరికిన వాహనాలు కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు 51 వాహనాలు యజమానులు తిరిగి తీసుకెళ్లడానికి ఆరు నెలల అవకాశం కల్పిస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలందరూ గమనించాలని జిల్లాలోని 21 పోలీస్ స్టేషన్లో పరిధిలో పోలీసుల ఆధీనంలో ఉన్న వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్నవి గుర్తుతెలియని వ్యక్తుల వదిలి వెళ్ళినవి కొన్ని నెలలుగా పోలీస్ స్టేషన్లో పేరుకుపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు 51 వాహనాలను గుర్తించడం జరిగిందని, ఆ వాహనాలను సరైన ధ్రువపత్రాలను సమర్పించడానికి ఆరు నెలలు అనగా 2026 సంవత్సరం జనవరి వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని యజమానులు పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు సరైన ధ్రువపత్రాలు సమర్పించి వాహనాలను తీసుకువెళ్లవచ్చని తెలిపారు. వాహనాల వివరాలు అనగా వాహన నంబర్లు ఇంజన్ నెంబర్లు తెలుసుకోవడానికి జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియా %ూాూఃఅశ్రీఖఝఃః% పేరుతో ఉన్న %ఖుఝఎవఎశీశీఖ, ×అర్ఖుస్త్రతీఖుఎ% ఖాతాలలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఆరోనెల గడవు అనంతరం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మిగిలిన వాహనాలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. ఎలాంటి సందేహాల కైనా రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి 8712659962 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## "నవ తెలంగాణ" దినపత్రిక 10 వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్

(అరుణ ప్రభ న్యూస్) :నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పనిచేసే పత్రికా సంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయి అందులో నవ తెలంగాణ పత్రిక ఒకటి ప్రస్తుతం పత్రికా సంస్థలు తమ విశ్వసనీయతని కోల్పోయే పరిస్థితి తలెత్తుతోంది స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు పత్రికలు ఉపయోగపడ్డాయి నాటి సాయుధ రైతాంగ పోరాటంలో, సామాజిక రుగ్మతలపై ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికలు ఉపయోగపడ్డాయి ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. పాలకులు ఎవరైనా ప్రజల పక్షం నిలుస్తున్న పత్రిక నవ తెలంగాణ. గతంలో తమ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు పత్రికలను నడిపేవి కానీ ఈ రోజుల్లో రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడతో వ్యవహరిస్తున్నాయి తమ సంపాదనను కాపాడుకోవడానికి, తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కొన్ని రాజకీయ పత్రికలు పనిచేస్తున్నాయి దీంతో జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతోంది జర్నలిజం ముసుగులో ఉన్న కొన్ని రాజకీయ పార్టీల పత్రికల తీరును ప్రజలు నిశితంగా గమనించాలి జర్నలిజంలో ఓనమాలు తెలియనివారు కొంతమంది జర్నలిస్టు ముసుగు వేసుకుని సోషల్ మీడియా పేరుతో తిరుగుతున్నారు.నిజమైన జర్నలిస్టులు సెమినార్లు నిర్వహించి జర్నలిస్ట్ పదానికి డెఫినేషన్ నిర్వచించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో మేం ప్రెస్ మీట్ లు నిర్వహించినప్పుడు సబ్జెక్టుపై జర్నలిస్టులతో వివరాలు తీసుకునే వాళ్లం కానీ ఇవాళ వింత పోకడలు వచ్చాయి.. ఈ వింత పోకడలకు రాజకీయ పార్టీలు తోడయ్యాయి ఈ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయి రాజకీయ నాయకుల విశ్వసనీయతలాగే జర్నలిస్టుల విశ్వసనీయత కూడా వేగంగా సన్నగిల్లుతోంది అందుకే నిజమైన జర్నలిస్టులు దీనికి ఒక లక్ష్మణ రేఖ గీయాల్సిన పరిస్థితి ఏర్పడింది నిజమైన జర్నలిస్టులు, జర్నలిస్టుల ముసుగు తొడుక్కున్న వారిని మీరే వేరు చేయాల్సిన అవసరం ఉంది లేకపోతే దేశ భద్రతకే ప్రమాదకరంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు.. ఉప్పు లేని వంట రుచి ఉండదు%ౌ అలాగే ప్రజా సమస్యలపై పోరాటంలో ఎర్రజెండా కనిపించినప్పుడే ఆ సమస్యల పరిష్కారం జరుగుతుంది ప్రభుత్వ ప్రకటనల్లో నవ తెలంగాణకు సమాన ప్రాధాన్యతనిస్తాం ఆనాడైనా.. ఈ నాడైనా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టుల సహకారం ఎంతో ఉంది. భవిష్యత్ లో కాంగ్రెస్- కమ్యూనిస్టుల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పని చేస్తే ప్రజలకు మరింత ప్రయోజనం ఉంటుంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి.**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి.**

**ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దు.**

**పెద్దూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన.**



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణాదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రిప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.



## జావిలిన్ త్రో లో జిల్లాకు జట్టుకు ఎంపికయినా దయల్ సింగ్



నిజామాబాద్ లోని ధర్మపురి హిల్స్ గల తెలంగాణా మైనారిటి గురుకుల బాలురు-2 పాఠశాలకు చెందిన విద్యార్థి నాగారం స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ పోటిల్లో " జావెలిన్ త్రో"లొదయాల్ సింగ్ ఉత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లా జట్టు కు ఎంపికయినాట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు బాబా గౌడ్ తెలిపారు. అండర్ -16 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఎంపికయినా క్రీడాకారుణ్ణి పాఠశాల బృందం అభినందీంచినది. ఈ అభినందన కార్యక్రమం లొ ". బసీర్, ప్రిన్సిపాల్' సూర్యకాంత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం వున్నారు.

## ఆనందం ఆహ్లాదం.. అర్బన్ పార్క్



**కాటేజీలను పరిశీలించిన కలెక్టర్**

నర్సాపూర్ (అరుణ ప్రభ న్యూస్) : నర్సాపూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ పార్క్ యాత్రికులకు ఆనందం ఆహ్లాదకారణమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ పర్యటనలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ పార్క్ సమీపంలోని కాటేజీలను అటవీ శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 252 హెక్టర్లలో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ యాత్రికుల మదిని కట్టిపడేస్తుందన్నారు. పర్యాటక యాత్రికుల సౌకర్యార్థం సుమారు 42 కాటేజీలు నిర్మాణం చేపట్టగా, ప్రస్తుతం 22 కాటేజ్ నిర్మాణాలు పూర్తిచేసుకుని ఈ నెలాఖరు వరకు ముఖ్య అతిథులతో ప్రారంభించి యాత్రికులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అర్బన్ పార్క్ సందర్శించి ఆహ్వానికరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆ రోజంతా సంతోషదాయకంగా గడపడానికి వీలుగా ఉంటుందని, మరింత సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో కాటేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఆయన వెంట అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు కీలకం

**ఆధునిక ఫోరెన్సిక్ పద్దుతులు వినియోగించడం ద్వారా నేరాలను సమర్ధవంతంగా పరిష్కరించవచ్చు.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్) : నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు,ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతుల వినియోగం కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు.నేర సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ,భద్రత లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేసుల దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమని ఎస్ పి పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మెడికల్ కళశాల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలోని ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ,ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నేరాలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ మరింత ప్రావీణ్యంతో ముందుకు సాగుతోందని,నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా కేసుల విచారణలో మరింత నిష్ణాతులుగా తయారయ్యేలా పోలీస్ అధికారులకు,సిబ్బందికి దోహదపడతాయన్నారు.హత్యలు, ఆత్మహత్యలు, దొంగతనాలు మొదలగు నేర సంఘటనలో ఆధారాలు ఏ విధంగా సేకరించాలి, ఏ ఏ ఆధారాలు సేకరించాలి,ఏ విధంగా భద్రపరచాలి,ఫోరెన్సిక్ ల్యాబరేటరికి ఎం ఎం పంపించాలనె అంశాలపై ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ పి తెలిపారు.

**జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బందికి**

ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన కల్పించిన మెడికల్ కళశాల వైద్య బృందాన్ని అభినందించి వారికి మెమోంటోలను జిల్లా ఎస్పీ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ,డాక్టర్ నిర్విష, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫోరెన్సిక్ మెడిసిన్, డాక్టర్ వినేయ్ లతో పాటుకళాశాల ప్రొఫెసర్లు,డాక్టర్లు,సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, ఎస్.ఐ లు అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.

## నవ తెలంగాణ పత్రిక పదవ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ప్రసంగం



(అరుణ ప్రభ న్యూస్) : హైదరాబాద్ :- నిజాన్ని నిర్భయంగా రాసే నవ తెలంగాణ పత్రిక పదవ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. పత్రికా నిర్వహణలో ఎన్నో ఇబ్బందులున్నా ఒక నిబద్ధతతో ముందుకు సాగుతోంది. కమ్యూనిస్టు సోదరులు పేదల పక్షాన నిలిచి ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నిస్తుంటారు. పేదలకు అండగా నిలుస్తుంటారు. వారి పోరాటాలలో నిజాయితీని గుర్తించి ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ విషయంలో పనిచేస్తోంది. పేదల కోసం ఈ



ప్రభుత్వం 200 శాతం నిజాయితీ పని చేస్తున్న విషయాన్ని ఈ 19నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో గమనించవచ్చు. గడచిన పదేళ్ల కాలంలో పాలనను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రజా ప్రభుత్వ పాలనను పరిశీలించండి. ఆ నాటి గులాబీ రంగు పార్టీ, గులాబీ రంగు ఛాయలు ఉన్నప్రతికలు మంచిని మంచిగా చెప్పకపోయినా, వక్రీకరించి, అడ్డదారిలో వార్తలను వ్రాసిన సంగతి మీకు విదితమే. ఎవరు వ్యతిరేకంగా వ్యవహరించినా ఉక్కుపాదంతో అణచివేత ధోరణి అవలంభిస్తూ ఆర్థికంగా, భౌతికంగా ఛిన్నాభిన్నం చేసింది. ఈ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థికంగా సహకరించకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పట్టుదలతో ప్రజలకు అందిస్తున్నాం. గత ప్రభుత్వం చేసిన ఒకటి రెండు మంచి పనులను కూడా కొనసాగిస్తున్నాం. అయితేగులాబీ రంగు వేసుకున్న పత్రికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితోపాటు అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులపై వారి స్వలాభం కోసం అసంబద్ధంగా వార్తలను పతాక శీర్షికలలో ప్రచురించినా ఈ ప్రజా ప్రభుత్వం సానుకూల దృక్పధంతో సాగుతోంది. నాటి నుంచి పత్రికా స్వాతంత్ర్యాన్ని అపహాస్యం చేస్తూ ఉక్కుపాదంలో ప్రత్యర్థులను వేధించే గులాబీరంగు పాత్రికేయాన్ని ఒక స్థాయి వరకు మాత్రమే ఉపేక్షిస్తాం. ఇక నవ తెలంగాణ పత్రిక విషయానికి వస్తే .. మీరు మమ్మల్ని పొగడవద్దు. నిజాన్ని నిర్భయంగా రాసే ప్రక్రియ కొనసాగించండి. మేం చేసే తప్పులను పత్రికా పరంగా మా దృష్టికీ తీసుకురండి. ప్రభుత్వ పరంగా నవ తెలంగాణకు మా సంపూర్ణ సహాయ సహకారాలను సమాచార శాఖ మంత్రి అందిస్తామని తెలియజేస్తున్నాం. నవతెలంగాణపై పూర్తి సానుకూలతతో ఉంటూ మీకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాం.

## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో మొదటి యూనిట్ జాతికి అంకితం, ఉద్యోగుల టౌన్షిప్ పనులకు శంకుస్థాపన, అధికారులతో సమీక్ష అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియా సమావేశం పాయింట్స్



జనవరిలో యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తిగా జాతికి అంకితం చేస్తాం 4వేల మెగావాట్ల విద్యుత్ అవసరాలు తీర్చే మంచి కార్యక్రమం, ఇప్పటికి 16 వందల మెగావాట్లు జాతికి అంకితం చేశాం గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనుల్లో రెండేళ్ల జాప్యం పవర్ ప్లాంట్ ప్రాంత ప్రజలకు ఉచితంగా విద్య, వైద్య సదుపాయం కల్పిస్తాం ఆగస్టు 15లోగా యాదాద్రి, పులిచింతల భూ నిర్వాసితులకు ఉద్యోగాలు, %=ు=% ప్యాకేజీ వచ్చే సంవత్సరం జనవరిలో 4వేల మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను పూర్తిగా జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మొదటి యూనిట్ జాతికి అంకితం చేసి విద్యుత్ అవసరాలు తీర్చడం ఒక చారిత్రాత్మక కార్యక్రమం అన్నారు. గత ప్రభుత్వం ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ సాధించడంలో జాప్యం చేయడం మూలంగా సుమారు రెండు సంవత్సరాల పాటు ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగిందని ఫలితంగా ఆర్థిక భారం గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఇందిరా ప్రభుత్వం రాగానే కేవలం రెండు నెలల వ్యవధిలో పర్యావరణ అనుమతులు సాధించామని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కోసం ప్రతి నెల, వారం వారీగా టార్గెట్లు పెట్టుకొని ఇప్పటికే అనుకున్న లక్ష్యం మేరకు 1600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లు జాతికి అంకితం



చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ఇది సాధ్యమైందని అన్నారు. కిందిస్థాయి సిబ్బంది మొదలుకొని సీఈ స్థాయి అధికారి వరకు మనసు పెట్టి పని చేయడంతో అనుకున్న లక్ష్యం మేరకు యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు పూర్తవుతున్నాయి అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ దూరంగా ఉంది, అక్కడ ఏం పని చేస్తామని భావనను ఉద్యోగులు దూరంగా పెట్టాలని వారికి అత్యుత్తమ సౌకర్యాలు స్థానికంగా కల్పిస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాసంస్థలు నిర్మిస్తామని, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. భారీ విద్యుత్ ప్రాజెక్టు నిర్మించేందుకు సహకరించిన స్థానిక ప్రజలకు థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులకు అందే విద్య, వైద్య సౌకర్యాలను ఉచితంగా అందచేస్తామని ప్రకటించారు. స్థానిక నియోజకవర్గ ప్రజలకు అంబులెన్సులు ఏర్పాటు చేస్తామని వివరించారు. స్థానికంగా విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు మూలంగా తమకు మంచి జరిగిందని ఆనందంలో ప్రజలు ఉండేలా సంక్షేమ కార్యక్రమాలు చేపడతాం అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలతో రహదారులు దెబ్బతింటున్నాయని స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు పెద్ద సంఖ్యలో సిసి రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని డిప్యూటీ సిఎం తెలిపారు. పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములను త్యాగం చేసిన వారికి ఆగస్టు 15లోగా ఉద్యోగాలు ఇస్తామని, %=ఐ=% ప్యాకేజీ పూర్తిగా అందరివారికి అందచేస్తామని, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ తో పాటు పులిచింతల ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నిబంధనల మేరకు ఉద్యోగాలు కల్పిస్తామని డిప్యూటీ. సిఎం భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని డిప్యూటీ సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం డైనమిజంతో ఫ్యాక్టరీ పనులు వేగంగా సాగుతున్నాయి: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క డైనమిక్ గా వ్యవహరించి, సమర్థవంతంగా పర్యవేక్షించడంతో ఆగిపోయిన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు చివరి దశకు చేరిందని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఆగిపోయిన ప్రాజెక్టుకు ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ సాధించడం, ప్రతి వారం టార్గెట్ పెట్టి ప్రగతిని సమీక్షించడం మూలంగా రెండు సంవత్సరాల వ్యవధిలోనే 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం కృషికి నల్గొండ జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఉమ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని

# మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం

(అరుణ ప్రభ న్యూస్) :కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచారెడ్డి చరణ మ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు , తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ దశాబ్ద కాల ఉమ్మడి నిజామాబాద్ ప్రజల వాంఛ అయినటువంటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు పట్ల సానుకూలంగా స్పందించి విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి అలాగే విశ్వవిద్యారానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేపించడంలో కీలక పాత్ర పోషించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. మొదటి నుండి జిల్లాలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించిందని అందులో భాగంగా జిల్లాకు మెడికల్ కాలేజ్ తో పాటు జిల్లాలో తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాపించిందని ఆయన అన్నారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటైన తెలంగాణ విశ్వవిద్యాలయం 2014 వరకు అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కానీ 2014 నుండి దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని మళ్లీ ఇప్పుడు వచ్చిన ప్రజా ప్రభుత్వంలో విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కి అడుగులు పడుతున్నాయని అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరు చేసిందని ఆయన అన్నారు. తాము ఎన్ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో పని చేసినప్పటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు విశ్వవిద్యాలయానికి కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల నూతన కోర్సుల ఏర్పాటు బడ్జెట్లో కేటాయింపులు నూతన భవనాల నిర్మాణం వంటి వాటిని ఎప్పటికప్పుడు ఎన్ ఎస్ యు ఐ విభాగం పక్షాన ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి , షబ్బీర్ అలీ కి తెలియజేస్తుండే వారమని దాంతో వారు స్పందించి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. అలాగే 2014 నుండి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ యూత్ కాంగ్రెస్ నాయకులుగా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేశామని కానీ అప్పటి ప్రభుత్వం స్పందించలేదని , ప్రస్తుతం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బోధన్



ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మొదట నుండి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని పట్టుదలతో ఉన్నారని , ముఖ్యంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వారి నియోజకవర్గంలో విశ్వవిద్యాలయం ఉన్నందున విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్, కళాశాలను తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించారని ఇంజనీరింగ్ కళాశాల అంశాన్ని పలుమార్లు రేవంత్ రెడ్డి గారికి గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి బడ్జెట్ కేటాయింపులలో నిధులు పెంచడంతోపాటు విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.వీ.యు.వి కార్యనిర్వహక అధ్యక్షుడు లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు జైత్ రామ్, టి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు అష్రఫ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మీరాన్ అలీ, అజయ్ ,సుభాష్ ,కౌశిక్ సాయి ,తేజ ,పవన్, సాయి ,సోను ,అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

# 14వ వేతన ఒప్పందం ఐటిసి యాజమాన్యానికి అందజేత

**ఐటిసి యాజమాన్యానికి 14 వ కోరికల వేతన ఒప్పందం పత్రాన్ని సమర్పించిన గుర్తింపు సంఘం టిఎన్టియుసి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం**



సారపాక (అరుణ ప్రభ న్యూస్) : ఐటీసీ పిఎస్పీడీ యూనిట్ భద్రాచలం నందు గుర్తింపు సంఘ ఎన్నికల్లో వరుసగా రెండవసారి గెలుపొందిన టిఎన్టియుసి, మిత్రపక్షాలు 14 వ వేతన ఒప్పందం కొరకు కోరికల పత్రాన్ని గురువారం సాయంత్రం ఐటీసీ పీఎస్పీడీ యాజమాన్యానికి అందజేయడం జరిగింది. ఐటీసీ అడ్మినిస్ట్రేషన్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ మరియు హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్ కు టిఎన్టియుసి, మిత్రపక్షాల అధ్యక్షన ప్రధాన కార్యదర్శులు కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కోరికల పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ మాట్లాడుతూ ఒక మంచి వేతన ఒప్పందం చేయడం వల్ల వరుసగా ఐటిసి పిఎస్పిడి కార్మికులు రెండోసారి గెలిపించారని కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి వేతన ఒప్పందాన్ని చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గల్లా నాగభూషయ్య, చావా మహేశ్వరరావు, ఎండి అజీజ్, టిఎన్టియుసి కార్యవర్గ సభ్యులు ముక్కు జీవన్ రెడ్డి, కరి రాజేంద్రప్రసాద్, నాగూర్ వలి, సంజీవరావు, కుందేటి శ్రీనివాసరావు, పోటు నరేష్, హెచ్ఆర్ మేనేజర్లు ప్రసాద్ రాయ్ , మురళి, విశ్వనాథ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డిఎంహెచ్ఓ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం**





**(అరుణ ప్రభ న్యూస్ )** : అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ డా: సైదులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అన్ని రకాల ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం లోని అన్ని ఇండికేటర్ల లో 100 శాతం అచీవ్మెంట్ సా ది ం చా ల ని ఆదేశించడం జరిగింది. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులు ప్రాథమిక కేంద్రంలో అందుబాటులో ఉంచుకోవాలని, తెలియజేశారు ముఖ్యంగా మలేరియా డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అదేవిధంగా ఆశాల సహాయంతో ప్రతి రోజు రాపిడ్ ఫీవర్ సర్వే ప్రతి గ్రామంలో నిర్వహించాలనీ ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని ఆస్పత్రి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డా: సంకీర్తన,డా: శివ కుమార్, పాయం శ్రీను , హెచ్ ఈ ఓ లింగా నాయక్,మరియు పీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. ఆగస్టు 1: (అరుణ ప్రభ ప్రతినిధి) : రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల చెక్కులను 51 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పీఏసీ ఛైర్మన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 51 మంది లబ్ధిదారులకు ద్వారా మంజూరైన రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన %ూాజ% ఛైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఈ సందర్భంగా తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన %ూాజ% ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్ ,%వీణ% ఇబ్రహీం, ఎల్లం నాయుడు,శ్రీధర్ రెడ్డి, రాంచందర్, భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రావు, వెంకట్ నాయక్,పూర్ణ,వెంకటేష్, శ్రీకాంత్, యాసిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మొహువా లడ్డు లు అందించాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు కోవ లక్ష్మి





**(అరుణ ప్రభ న్యూస్ )** :నార్నూర్ మండలంలోని ఖైర్దత్వట గ్రామంలో ఏర్పాటు చేసిన మొహువా లడ్డు తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా %×ూూ% , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి శు క్రవారం రోజు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద రూ. 6 లక్షల గ్రాంట్ ద్వారా మొహువా లడ్డు మిషన్, పుల్వరైజర్ మిషన్, తుకడా మిషన్, డఫ్ మిషన్ లాంటి మిషనరీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మిషనరీల సాయంతో రుచికరమైన, నాణ్యమైన లడ్డులను తయారు చేసి %ఖ+దీఎ% హాస్టల్స్, ఇతర ప్రభుత్వ హాస్టల్స్ మరియు మార్కెట్‌లకు సరఫరా చేయాలని



పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, "గిరిజనులు తయారు చేస్తున్న మొహువా లడ్డులు ఎంతో రుచికరంగా ఉన్నాయని , ఆరోగ్య పరిరక్షణకు అనుగుణంగా, నాణ్యమైన ప్రమాణాలతో లడ్డులను తయారు చేయాలి," అని సూచించారు. లడ్డులు తయారు చేసే ఉత్పత్తిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, %ఃఱ=ఱూ% రాథోడ్ రవీందర్, %ూ జజూ% జితేందర్ రెడ్డి, %ూూణ% గోవింద్ రావు, %వీ=ూ% రాజలింగు, %వీుఱూ% గంగాసింగ్, ఏపీఎం మైన్ రమేష్, మొహువా లడ్డు యూనిట్ సభ్యులు మాదవి జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది .



# రౌడీయిజానికి పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్ నమోదు - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం (బంగారిగూడ) అరెస్టు, చంచలగూడ జైలుకు తరలింపు.**

**షేక్ సలీం ఏ క్రైంచి సలీం పై హత్య, రౌడీయిజం, కిడ్నాప్, బెదిరింపుల కేసులలో ప్రధాన నిందితుడు.**

**ఆదిలాబాద్ వన్ టౌన్, రూరల్, మావల పోలీస్ స్టేషన్లో ఇతనిపై 8 కేసులు నమోదు.**

**పదేపదే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు, పిడి యాక్ట్ నమోదు.**

**గంజాయి తరలిస్తూ, వ్యాపారం చేస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.**

(అరుణ ప్రభ న్యూస్) :రౌడీయిజం చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ, మారనాయుధాలతో పబ్లిక్ స్థలాలలో విన్యాసాలు చేస్తూ, తీసిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న షేక్ సలీం (30) ఏ క్రైంచి సలీం పై పిడి యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేసి చంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియ చేశారు. నిందితునిపై ఇదివరకే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్లో 8 కేసులలో ప్రధాన నిందితుడుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో హత్య కేసు, రూరల్ పోలీస్ స్టేషన్ నందు(6 కేసులు) మారణాయుధాలతో విన్యాసాలు చేస్తు ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న కేసు, ఆటో డ్రైవర్ ని కిడ్నాప్ చేసి రూమ్ లో బందించి బాధితుని బట్టలు విప్పదీసి, మూకుమ్మడిగా దాడి చేసి వీడియోలు తీసి విచక్షణారహితంగా కొట్టిన సందర్భంలో పలు కేసులు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వేధించిన సందర్భాలలో ఇతనిపై కేసు నమోదు అవ్వడం జరిగిందన్నారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పు చేసిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనకాడ బోధని తెలిపారు. అదేవిధంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిపై, రౌడీయిజం చేసే వారిపై గంజాయి స్మగ్లర్లు, అమ్మేవారిపై తగు చర్యలను తీసుకుంటుందని తెలిపారు. నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం 2019 సంవత్సరంలో హత్య కేసు 2025 సంవత్సరం రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఆమ్స్ యాక్ట్ కేసులు, రౌడీయిజం కేసు నమోదు అయినాయని తెలిపారు. ప్రవర్తన మార్చుకొని రౌడీలు, వ్యవస్థీకృత నేరాలు చేసే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని అదేవిధంగా నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ అరెస్టు లో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్,రూరల్ ఎస్ఐ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**సమిష్టి కృషితోనే బాల కార్మికుల వ్యవస్థ జిల్లాలో పూర్తిగా నాశనం.**

**బాలలు బడులకి అంకితం కావాలని జిల్లా పోలీసుల పిలుపుతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం**

**జిల్లా లో 93 మంది బాల కార్మికులకు విముక్తి.**

**జిల్లావ్యాప్తంగా 28 కేసుల నమోదు**

**86 బాలురు,7 బాలికలను రక్షించిన యంత్రాంగం.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**



(అరుణ ప్రభ న్యూస్) :జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నెలరోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 93 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు వసతి గృహాలకు చేర్చి బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ నందు జిల్లావ్యాప్తంగా 93 మంది పిల్లలను రక్షించినట్టు అందులో 70 మంది పిల్లలను తల్లిదండ్రులకు 23 మంది పిల్లలను వసతి గృహాలకు తరలించి సొంత వారికి అప్పగించినట్లు తెలిపారు. 93 మంది పిల్లలలో 86 మంది బాలురు ఏడుగురు బాలికలు ఉన్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 28 కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల వారు ఇందులో 26 మంది ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లా వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ, విద్యాశాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వైద్య శాఖ, మరియు ఎన్జీవోల సహకారంతో జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసి బాల కార్మికులను గుర్తించి తగు చర్యలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా రెస్క్యూ చేసిన వారిలో హోటల్లలో, భవన నిర్మాణాలలో, ఇటుక బటీలలో పనులలో ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అందజేసి అవగాహన కల్పించడం జరిగిందని బాలలను బడులకు పంపాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి విడతలవారీగా వారి సొంత స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల రోజులపాటు కొనసాగిన ఈ ఆపరేషన్ ముస్కాన్ తో ఆగకుండా సంవత్సరం పాటుగా బాల కార్మికులు కనబడినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డుల పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఖానాపూర్ శాసన సభ్యులు ,వెడ్మ బొజ్జు.**



**(అరుణ ప్రభ న్యూస్ )** :ఇంద్రవెల్లి మండలం అంజి రోడ్ లోని కాగానే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లిలో దాదాపు 9 వేల, సిరికొండ 251, మండలాల అర్హులైన లబ్ధిదారులకు ప్రజా పాలన ప్రగతి బాట ఆహార భద్రత, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో లబ్దిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు. ఓనంతరం కూరగాయల విత్తనాల ప్యాకెట్స్ ను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బు గుప్తా, లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ ఛైర్మెన్ ఆర్డీవో స్రవంతి, %వీ=ూ% ఎంపిడిఓ,, రెవెన్యూ , పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# శివంపేట మండల తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులుగా చింతల సంజీవ్ ఎన్నిక

శివంపేట ఆగస్టు 1 **(అరుణ ప్రభ న్యూస్ )** : మెదక్ జిల్లా శివంపేట మండలంలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన చింతల సంజీవులు లను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మండల శాఖ ఉపాధ్యక్షులుగ చింతల సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ మహిళా విభాగం అధ్యక్షురాలిగా చింతల మానెమ్మ. ప్రచార కార్యదర్శిగా చింతల లక్ష్మి. లింగోజిగూడ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా చింతల రాజు. చింతల శివయ్య కార్యదర్శిగా. ఎన్ని కాయరని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి కిషన్. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్. తెలిపారు. గ్రామాల్లోనూ అంబేద్కర్ సంఘం బలోపేతనం కోసం అందరి సహకారంతో కృషి చేస్తామని వారు చెప్పారు.

# సింగారంలో బోరుబావి త్రవ్వకం ప్రారంభం



ఎల్లారెడ్డిపేట **(అరుణ ప్రభ న్యూస్ )** : ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో ప్రజలకు నీటి సౌకర్యానికి అవసరమయిన బోర్ వేల్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి ప్రారంభించారు. కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎం పి బండి సంజయ్ కుమార్ ఎం పి లాడ్స్ నిధులను మంజూరు చేయగా అట్టి నిధులతో సింగారం గ్రామంలో బోర్ వేల్ త్రవ్వకాలను బీజేపీ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో ప్రజలకు నీటి ఇబ్బందులను తొలగించుటకు బోర్వేల్ త్రవ్వకాలకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరిన వెంటనే కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్ బోర్ వేల్ కు నిధులు మంజూరు చేశారని అందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బండిసంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల బీజేపీ అధ్యక్షులు రేపాక రామ చంద్రారెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,జిల్లా కార్యదర్శి బందారపు లక్ష్మారెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ ,మండలప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, నంది నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ మంగోలి నరసయ్య, శ్రీనివాస్ గౌడ్, వంతడుపుల సుధాకర్, తిరుపతి, బాలాగౌడ్, ఉడుగుల యాదగిరి, ప్రదీప్ రెడ్డి, కుమార్ ,వంగల రాజు, దయాకర్, దిలీప్, సిరిసిల్ల వంశీచరణ్ గౌడ్, తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న సారపాక రహదారుల ఫుట్పాత్ లు...

**కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగినట్లు.. వ్యవహరిస్తున్న పంచాయితీ శాఖ అధికారులు...?**



**(అరుణ ప్రభ న్యూస్ )** : సైడ్ డ్రైనేజీలను ఆక్రమించుకొని దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల ఎన్ హెచ్ రోడ్డుపై వాహనదారులు పార్కింగ్ లేక పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... గ్రామ పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు చర్యలు శూన్యం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రధాన సెంటర్ మొదలుకొని ఇరవండి రహదారికి వెళ్లే తాళ్లగొమ్మూరు వరకు ప్రధాన సెంటర్ నుండి ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారం వెళ్లే రహదారి, బూర్గంపాడుకు వెళ్లే రహదారి ప్రధాన సెంటర్ నుండి భద్రాచలం కు వెళ్లే రహదారి పూర్తిగా కబ్జాకు గురైనది. ఇష్టానుసారంగా డ్రైనేజీలు సైతం కబ్జా చేసి ఎన్ హెచ్ రోడ్డుపైకి వచ్చేలాగా దుకాణాలు ఏర్పాటు చేయడంవల్ల ఆ దుకాణాలకు వచ్చేవారు అలాగే గ్యాస్ ఆఫీస్ పక్కన పంచర్ షాపు దగ్గర భారీ వాహనాలు రోడ్డుపైన పెట్టడంతో ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆక్రమించే సమస్యను ఆదిలోనే అంతం చెయ్యాలి.. లేదంటే అది జటిలమై మర్రి చెట్టులా ముదురుతోంది... ఇది అర్థమైతే అధికారులు వారి చర్యలు మొదలుపెడతారు... లేదా సారపాక లో రోడ్లు కనపడవు.. అధికారుల నిర్లక్ష్యం వలన అవి డొంకలుగా మాత్రమే కనపడతాయి.. అంటూ నేటిజెన్ల సెటైర్లు. ఇకనైనా జిల్లా సంబంధిత శాఖ అధికారులు గమనించి ఎన్ హెచ్ రోడ్డుకు ఇరువైపులు ఉన్న డ్రైనేజీ పై ఉన్న షాపులను ఖాళీ చేయాలని గ్యాస్ ఆఫీస్ పక్కన రోడ్డుపై లారీలను నిలిపి టైర్లు మార్చడం పంచర్లు వేయడం రోడ్డుపై చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న స్థానిక ప్రజలు...

# శివంపేట్ మండల ఐకెపి ఎపిఎంగా ఎస్ పెంటా గౌడ్ నియామకం





శివంపేట ఆగస్టు ఒకటి **(అరుణ ప్రభ న్యూస్ )** : శివంపేట మండలంల ఐకెపి ఏపీఎంగా ఎస్ పెంటా గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో శివంపేట ఐకెపి కార్యాలయంలో సిసిగా పనిచేసే నా విషయము తెలిసిందే. శుక్రవారం నాడు శివంపేట మండల ఐకెపి ఎపిఎంగా ఎస్ పెంట గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. శివంపేట మండల ఐకెపి ఎపిఎం గా పనిచేసిన వెంకటేశ్వర్లు తూప్రాన్ మండలానికి బదిలీపై వెళ్లారు... ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు బంధువులు..





ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి కేకులు కట్ చేసి శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజమాలతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తాను ఘనంగా సన్మానించి టపాకాయలు కాల్చి స్వీట్లు పంచిపెట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని వేడుకొని ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు త్వరలో నిర్వహించాలని వారు వేడుకున్నారు. ఘనంగా సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి అంజయ్య వారాల గణేష్. ఎండి దావూద్. ఈ శ్రీనివాస్ గౌడు. గౌరీ శంకర్. ప్రభు లింగం మల్లేష్ యాదవ్ నాయకులు కార్యకర్తలు బంధువులు స్నేహితురాలు ఉన్నారు

# అంగన్వాడీ కేంద్రాలలో ప్రారంభం అయిన తల్లి పాల వారోత్సవాలు

**ముర్రుపాలు బిడ్డల ఆరోగ్యానికి శ్రేష్టం .సి డి పి ఓ ఉమారాణి.**



ఎల్లారెడ్డిపేట **(అరుణ ప్రభ న్యూస్ )** : ప్రపంచ తల్లిపాల వారో త్సవాలు నేటి నుండి ఈ నెల నుండి 8 వరకు జరిగ నుండగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి అంగన్వాడి కేంద్రంలోతల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ను సిరిసిల్ల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఓ ఉమారాణి ప్రారంభించారు. అంతరం సి డి పి ఓ మాట్లాడుతూ బిడ్డల ఆరోగ్యానికి ముర్రుపాలు ఎంతో శ్రేష్టం అని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టడం వలన పిల్లలకుఇమ్యూనిటీ పెరుగుతుందనీ తెలిపారు.ముర్రుపాలు పట్టడం ద్వారా పిల్లల శరీరంలోని మెకోనియం బయటకు విసర్జింపబడుతుందనీ, దీనివలన పిల్లలలో జాండిస్ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి అని తెలిపారు. పిల్లలు పుట్టిన రోజునుండి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, తల్లిపాల వలన తల్లి బిడ్డల అనుబంధం



పెరుగుతుందనీ,తల్లులకు రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని, ప్రసవం తర్వాత బాలింతల గర్భాశయం యదాస్థానం లోకి వెళుతుందన్నారు. తల్లి బిడ్డల వాత్సల్యం తో తల్లీ పాలు తాగిన బిడ్డలు ఎక్కువ తెలివితేటలతో ఉంటారని తెలిపారు. తల్లిపాలు ఇవ్వకుండా పోత పాలు పట్టిన పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురి అవుతారని,బిడ్డల శారీరక పెరుగుదల కూడాసరిగా ఉండదని, తల్లిపాల వలన బిడ్డకు శుభ్రమైన పాలను అందించవచ్చని, తల్లిదండ్రులకి ఖర్చు కూడా తగ్గుతుందని, శ్రమ ఎక్కువ ఉండదని అన్నారు. ప్రతి ఒక్క గర్భిణి తన బిడ్డకు తన పాలు తప్పకుండా ఇవ్వాలని,తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడంలో,వారిని పోషించడం లో దృఢ సంకల్పంతో ఉండాలని సి డి పి ఓ ఉమారాణి సూచించారు. ఈకార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ జి. కళావతి ,అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు. అంగన్వాడీ మొదటి కేంద్రము కు నిర్మించిన నూతన భవనాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కాంగ్రెస్ నాయకులతో ప్రారంభించారు. అదే అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను జిల్లాలోనే మొట్ట మొదటగా ఎల్లారెడ్డి పేటలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సి డి పి ఓ ఉమారాణి ప్రారంభించి తల్లి పాల అవశ్యకతను వివారించారు.

# టేకుల చెరువు గ్రామానికి సీతారామ ప్రాజెక్టు వల్ల పొంచి ఉన్న ప్రమాదం

**సీతారామ ప్రాజెక్ట్ వల్ల టేకుల చెరువు గ్రామానికి ఆ ప్రాంతంలో ఉన్న పొలాలకి ప్రాజెక్టు దగ్గర్లో ఉన్న భూములు ఇల్లు నీటిలో మునిగే పోయే పరిస్థితి ఉంది బత్తుల వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం**



**(అరుణ ప్రభ న్యూస్ )** : సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆ ప్రాంతాన్ని మాస్ లైన్ ప్రోగ్రాం సందర్భంగా ఆ ప్రాంతాన్ని సందర్శించారు, ఎందుకంటే ప్రాజెక్టు యొక్క ఏదైతే కాలువ ఉందో ఆ కాలువ అడుగు బాగా నుంచి వాగు నీరు టేకుల చెరువు వాగు నుండి పొయ్యే వరద ప్రాజెక్టు కాలువ అడుగుభాగం నుంచి చెరువులోకి నీళ్లు పంపడం వల్ల చెరువు నీళ్ళు పోటెత్తి టేకుల చెరువు ప్రాంతంలో ఉన్న కొన్ని ఇల్లు వదిలి పట్టే అవకాశం ఉంది, పొలాలు మునిగిపోయే పరిస్థితి కూడా ఉంది అందుకు దీనిపైన అధికారులు ప్రభుత్వం ఆ ప్రాంతానికి నష్టం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గుంటక కృష్ణ తేజవత్ బిద్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించే సానుభూతి వ్యక్తం చేసి 5 ఆర్థిక సాయం చేసిన మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



శివంపేట ఆగస్టు ఒకటి **(అరుణ ప్రభ న్యూస్ )** : శివంపేట మండలాని లోని కొంతనపల్లి గ్రామానికి చెందిన. బ్యాకరి బాల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి తన సొంత డబ్బులు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి బాధితులకు అందజేసి తనమానత్వాన్ని చాటుకున్నారు. పేదల కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేద ప్రజలకు ఆయన భరోసా కల్పించారు. పేదలు ప్రజల కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. కుల సత్యం. నవీన్. సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ -XI వ విడుతలో 54 మంది బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**(అరుణ ప్రభ న్యూస్ )** :బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ - XI విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -- కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ - లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.

## రాజ్యాంగం పై నిర్వహించే జాతీయ సదస్సులో పాల్గొంటున్న బొప్పాపూర్ న్యాయవాది



ఎల్లారెడ్డిపేట**(అరుణ ప్రభ న్యూస్ )** : భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, రాజ్యాంగ దృక్పథాలు,వాటి పరిష్కారాలు అనే అంశంపై ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నేడు ఆగస్టు 2న జరుగనున్న జాతీయ సదస్సులో రాజన్న సిరిసిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది కొండాపురం వెంకటరెడ్డి పాల్గొననున్నారు. వెంకట్ రెడ్డి సిరిసిల్ల కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఈ సదస్సుకు అతిథులుగా కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి పలువురు లీగల్ సెల్ న్యాయవాదులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ విశిష్ట అవకాశాన్ని తనకు కల్పించిన రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, వేములవాడ శాసన సభ్యులు అది శ్రీనివాస్ , నియోజకవర్గ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి ,రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్, జిల్లా చైర్మన్ ఇరుకుళ్ళ అశ్విన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు న్యాయవాది కొండాపురం వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గల్ఫ్ కార్మికులకు, ఎన్ఆర్ఐ లకు సమస్యలు ఉంటే ప్రవాసి ప్రజావాణిలో వినతి పత్రాలు ఇవ్వవచ్చు

**– 150 గల్ఫ్ బాధితులకు 5 లక్షలు చొప్పున ఇచ్చాం.**

**– గల్ఫ్, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి.**



,నిజామాబాద్ రూరల్,ఆగస్ట్ 01:**(అరుణ ప్రభ న్యూస్ )** : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గల్ఫ్ కార్మికులకు, ఎన్నారైలకు ఎటువంటి సమస్య వచ్చినా, కష్టాలు ఏర్పడ్డ హైదరాబాదులోని ప్రగతి భవన్లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రవాసి ప్రజావాణిలో చెప్పుకోవచ్చు అని గల్ఫ్, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజులలోనే గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేశారు.




దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రవాసి ప్రజావాణి అడ్వైజరి కమిటీ సభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ప్రజా భవన్ లో శుక్రవారం జరిగిన ప్రవాసి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని గల్ఫ్ యూకే, ఆస్ట్రేలియా ప్రవాసి కుటుంబాలను కలుసుకొని వారి సమస్యలను అడిగి డాక్టర్ భూపతి రెడ్డి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ ఎంబాసిలతో మాట్లాడి ఇప్పటివరకు 150 మంది మృతదేహాలను తెప్పించి వారి కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని అన్నారు. అలాగే గల్ఫ్ నుంచి వచ్చిన మృతదేహాలకు శంషాబాద్ విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ రవాణా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లాలో ఆరు ప్రాంతంలో జరుగుతున్న పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు 150 మంది గల్ఫ్ బాధితులను స్వయంగా కల్పిస్తామని అన్నారు. గల్ఫ్ ఎన్నారై ప్రవాస ప్రజవాని చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తో గల్ఫ్ బాధితుల గురించి సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వజరీ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సిస్టర్ లిజీ జోసఫ్,ఎన్నారైలు రంగుల సుధాకర్ గౌడ్, గుండెటి గణేష్, అమరేందర్ బొజ్జ, లక్ష్మణ్ యాదవ్, వలస కార్మికుల హక్కుల నాయకులు బిఎల్ రవీంద్రనాథ్, భార్గవి, ప్రజావాణి నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ

**అర్హులెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలి తుంగతుర్తి రవి**



ఆగస్టు 01,**(అరుణ ప్రభ న్యూస్ )** : విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహణ అర్హులెవరైనా దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చిన తుంగతుర్తి రవి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద ఈరోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని, లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %– %"ఇంకా ఇల్లు లేని అర్హులెవరైనా మిగిలి ఉంటే, వారు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేయాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హునికి అందాలన్నదే మా సంకల్పం. ఈ ఇళ్ల ద్వారా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రేఖ,విష్ణుపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అమర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు హొటల్ల రెస్టారెంట్ ల పై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

**వేములవాడలోఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని ప్రముఖ హొటల్ కి రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం వారి నోటీసులు. 30 వేల రూపాయల భారీ జరిమానా విధింపు.**





ఎల్లారెడ్డిపేట **(అరుణ ప్రభ న్యూస్ )** : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడల లోని పలు రెస్టారెంట్ లు,హొటళ్ల పై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ, టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు, మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి ,ఎస్. శ్రీశిక ,పి.స్వాతి,వి.అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలోనీ తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆ రెస్టారెంట్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం లాంటి వాటిని అధికారులు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించారు. ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె, దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్, హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్



గ్లోవ్స్ ధరించకపోవడము,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన పాత్రల పై దుమ్ము, ధూళి ఈగలతో కూడిన పరిస్థితిని పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన కోడిగుడ్లు, హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియానికి ఇతర ఆహార తయారీకి ఉపయోగించడా న్ని అధికారులు గుర్తించారు. రెస్టారెంట్ నందు 20,500 రూపాయలవిలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్ , ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫరెన్స్ కలిగిన కాజు, మసాలా పొడులు, మిగిలి ఉన్న బిర్యాని, ఇతర ఆహార పదార్థాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ప్రజల ఆరోగ్య నిమిత్తం హొటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి రెస్టారెంట్ లోని వాటన్నిటినీ అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను రెస్టారెంట్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మునిసిపల్ అధికారుల సమన్వయంతో హొటల్ నందు పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందున ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధికారులచే 30 వేల రూపాయల జరిమానా విధింప చేశారు. రెస్టారెంట్ ను తదుపరి రెక్టిఫికేషన్ చర్యల నిమిత్తం తాత్కాలికంగా మూసివేయించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల రుచి హొటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా అందులోనూ అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం, ఫుడ్ హ్యాండ్లర్స్,గ్లౌజ్ మరియు హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం, వండిన ఆహారంపై మూతలు లేకపోవడం, ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడకపోవడం, పెస్ట్ కంట్రోల్ లేకపోవడం, స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించేటువంటి నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం, కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెక్టెడ్, కాలిఫ్లవర్ క్యారెట్ తో పాటు ఇతర కూరగాయలు ఆహారము తయారీకి ఉపయోగించడం గుర్తించారు. కాలం చెల్లిన ముడి సరుకులు, హొటల్ యాజమాన్యం కలిగి ఉండాల్సినటువంటి తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడం తో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించినందుకు ఆ హొటల్ నిర్వాహకుల కు కూడా నోటీసులు జారీ చేశారు. అనుమానిత ఆహార పదార్థాల శాంపిల్స్ ను సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించనున్నట్లు, హొటల్ లోవెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి, కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ముడి సరుకులు వుండటం తో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో పాల్గొన్న ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తెలిపారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి టాస్క్ ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఎ ళ్ల వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

## వెల్దుర్తి లో రైతు వేదికలో అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేసిన నర్సాపూర్ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి

**జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్**

**రేషన్ కార్డు లు పేదలకు వరం లాంటిది**

**రేషన్ కార్డుతో సంక్షేమ పలాలకు ఆధారం**

**పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో అన్ని ప్రభుత్వాలు కృషి చేయాలి అన్నారు**

**రైతుల రుణమాఫీ సకాలంలో చెల్లించాలి**





మెదక్ //వెల్దుర్తి ( అరుణ ప్రభ ప్రతినిధి) : మెదక్ జిల్లావెల్దుర్తి మండలాల కేంద్రంలోని రైతు వేదిక వద్ద లోని అర్హులైన నీరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ . రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ వెల్దుర్తి మండలం 385 నూతన రేషన్ కార్డులను పంపించడం జరిగింది సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని అలాగే ఏ పథకాల లో ఎంపిక కావాలన్నా ప్రభుత్వ పథకాల పొందాలన్నా వైద్యం విషయంలో కానీ చదువు విషయంలో కానీ రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు.. గత ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో దాదాపు 647479 లక్షల మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరిగింది.అలాగే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన కానీ ఇప్పటికీ చాలా గ్రామాల్లో గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడడం లేదు మహాలక్ష్మి స్కీం కింద ఇస్తానన్న మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇప్పటికీ ఒక్క మహిళకు కూడా ఇవ్వలేకపోయారు వెంటనే ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అలాగే చాలా గ్రామాల్లో రెండు లక్షల పైన ఉన్న వాళ్లకు రుణమాఫీ కాలేదు కాబట్టి ఆ టెక్నికల్ సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. వర్షాకాలం వంట నాట్లు పూర్తవుతున్న దశలో యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా అన్ని కేంద్రాలలో యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు మేలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ వైస్ మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి పలు గ్రామాల కార్యదర్శులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో రోడ్లపై చెత్త వేస్తే.. భారీ జరిమానా

**డెంగ్యూ మలేరియా అంటు వ్యాధులు వ్యాపిస్తాయి**

**స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణానికి అధికారుల ప్రత్యేక చర్యలు**

**చెత్త వేసిన వారికి జరిమానా వేస్తున్న మున్సిపల్ అధికారులు**

**పరిసరాల పరిశుభ్రతలో ప్రజల సహకరించాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి**






ఆగస్టు 01,**(అరుణ ప్రభ న్యూస్ )** : విద్యార్థి కూడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడైనా మీరు రోడ్ల పైన,ఇంటి పరిసరాల్లో చెత్త వేస్తున్నారా? తస్మాత్ జాగ్రత్త! మున్సిపాలిటీ మూడో నేత్రం మిమ్మల్ని గమనిస్తుంది.దాంతో తప్పదు మీకు భారీ జరిమానా. ప్రభుత్వాలు,అధికారులు పరిసరాల పరిశుభ్రత పైన ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతిరోజు చెత్తను సేకరించడానికి స్వచ్ఛ ఆటోలు ఏర్పాటు చేసిన కొందరు రోడ్ల పైన,కాలనీలలో కాళీ జాగాల్లో ఇష్టానుసారంగా చెత్తను పడేస్తుంటారు.దీంతో దోమలు విజృంభించి డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,వంటి అనేక రోగాలకు దారితీస్తుంది.ఇలాంటి పరిస్థితులను అరికట్టేందుకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్లపై చెత్త వేసిన వారికి నిర్దాక్షిణ్యంగా జరిమానా విధిస్తున్నారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ రోడ్లపై విచ్చలవిడిగా చెత్త వేస్తున్న వారికి ఫైన్ విధిస్తూ మున్సిపల్ అధికారులు చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమం అభినందనీయమని,స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, ఇంటి నుండి వెలువడే చెత్తను ప్రతి ఒక్కరూ విధిగా మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు మాత్రమే వేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మున్సిపల్ అధికారులు కూడా ప్రజలలో మరింత అవగాహన కల్పించి,రోడ్ల పైన చెత్త వేయకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## తల్లి లేని అమ్మాయి వివాహానికి బాధావత్ పవన్ కళ్యాణ్ నాయక్ ధాతగా

**ఉదారతతో కూడిన స్ఫూర్తిదాయక అడుగు....**

**కింటా బియ్యం అందించిన హృదయ శీలి....**



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) ఆగస్టు 01 : బాధావత్ పవన్ కళ్యాణ్ నాయక్ తల్లి లేని ఓ నిరుపేద యువతికి వివాహానికి క్వింటా బియ్యం అందించడం ద్వారా మరోసారి తన మానవతా విలువలను చాటుకున్నాడు. కేసముద్రం శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ (ఎస్టి కాలనీ)కి చెందిన గుగులోత్ బిచ్చ నాయక్-బద్రి దంపతుల రెండవ కుమార్తైన గుగులోత్ స్వప్న వివాహం వరుడు బానోత్ నరేష్ తో శుక్రవారం జరిగింది.10 సంవత్సరాల కిందట తల్లిని కోల్పోయిన స్వప్న తన తండ్రి గుగులోత్ బిచ్చ నాయక్ రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆరు సంవత్సరాల కిందట పెద్ద కూతురు గుగులోత్ సంగీత కు వివాహం జరిపించాడు.తల్లి లేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి తోచిన సహాయాన్ని అందించాలని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్ నీ కోరగా క్వింటా బియ్యాన్ని అందజేశారు.

## వ్యక్తిగత శుభ్రతపై అవగాహన సదస్సు





1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహ అధికారులకు, నాలుగో తరగతి సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత, భోజనము తయారు చేయుటలో మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది . అట్టి సదస్సుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కొప్పు ప్రసాదు, రాజు,మెడికల్ ఆఫీసర్ మౌనిక గారు హాజరై వైద్య ఆరోగ్యం పై వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగినది, అదేవిధంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ద్వారా మహిళ సాధికారత, చైల్డ్ లైన్ ద్వారా జరిగే కార్యక్రమాలు సఖి కేంద్రాల ద్వారా జరిగే కార్యక్రమాలు మరియు మహిళలకు ఉండబడినటువంటి పథకములను వివరించడం జరిగినది మరియు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం. నరసింహ స్వామి ,ముఖ్య అతిథిగా పాల్గొని వసతి గృహ అధికారులకు మరియు సిబ్బందికి వసతి గృహాలలో పిల్లలకు భోజనము, త్రాగునీరు, పిల్లల వ్యక్తిగత శుభ్రత, సిబ్బంది వ్యక్తిగత శు భ్రత, భోజనము వండి వడ్డించడంలో ఎలా ఉండాలో వివరించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి వసతి గృహ అధికారులు, 4వ తరగతి సిబ్బంది హాజరైనారు.

## మానుకోట రైల్వే స్టేషన్లో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి

**మహబూబాబాద్ నియోజకవర్గంలోనే**

**ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి**

**రైల్వే డిఆర్ఎం ను కోరి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్**

**సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన డిఆర్ఎమ్**



1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్**(అరుణ ప్రభ న్యూస్ )** : మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో మౌళిక వసతులు,రైల్వే వర్క్ షాపుతో పాటు గ్రాండ్ ట్రంక్ ,ఏపీ, తమిళనాడు ,వందే భారత్,ఎల్ టిటి ,గరీబ్ రథ్ ఎక్స్ ప్రెస్ లను అపాలని,మహబూబాబాద్ నియోజకవర్గంలోనే ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ కోరారు. నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్లలో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలని రైల్వే డిఆర్ఎమ్ గోపాలకృష్ణ న్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డిఆర్ఏం గోపాల కృష్ణనాన్ తో కలిసి ఎమ్మెల్యే మురళి నాయక్ రైల్వే స్టేషన్ను పరిశీలించారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో నెంబర్ ప్లాట్ఫాం నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ప్లాట్ఫాం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశముఖ్ భూస్వాములను తర్మిన మహావీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి

**సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం**



పాలకుర్తి ఆగస్టు 1(**అరుణ ప్రభ న్యూస్** ) : పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తాలో కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచి మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సముచిత పాత్రను పోషించారు అన్నారు, విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి ఐలమ్మ భూ పోరాటం, దొడ్డి కొమురయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి కార్యాచరణ ముమ్మురమైందని వారన్నారు. బాంచన్ దొర కాల్మొక్త బక్కచిక్కిన పేదలతో బంధువులు పట్టించి దొరలను జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి కూలి పోరాటాలకు నాయకత్వం వహించి గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారని వారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దారదత్వం చేస్తుందన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలివ్వాలన్నారు. నేటితరనికి కృష్ణమూర్తి జీవితం ఆదర్శమని. వారు నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనుగతల రాజు, సారయ్య అబ్బాస్, సమ్మయ్య, సందీప్, వెంకటమ్మ, అమరేశ్వరి, వెంకన్న, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

**సమస్యల సాధనే లక్ష్యంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అడుగులు**

**మున్సిపాలిటీనీ అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే డా మురళీ నాయక్**



1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్ (**అరుణ ప్రభ న్యూస్** ) : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 17వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ శుక్రవారం ఉదయం వార్డు లోని పలు కాలనీలు సందర్శించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో పలు కాలనీ లో క్షేత్రస్థాయిలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం... అక్కడ ఉన్న రోడ్లు, స్ట్రీట్ లైట్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, శానిటేషన్, సంబంధించి మున్సిపల్ అధికారులతో చర్చించారు... ఈ వార్డు కి అన్ని సౌకర్యాలు అందించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే డా మురళి నాయక్ భరోసా ఇచ్చారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్**

**జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ 11 వ విడుతలో 40 మంది బాలకార్మికులకు విముక్తి.**



1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్(**అరుణ ప్రభ న్యూస్** ) : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11 వ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలబాలికలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖలు అవి పోలీసులు,బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 02 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది . ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని ఇందులో తెలంగాణ నుంచి 23 మంది బాలురు మరియు ముగ్గురు బాలికలు, ఇతర రాష్ట్రాల నుంచి 13 మంది బాలురు ఒక్క బాలిక ఉన్నారు . ఇతర రాష్ట్రాల నుంచి వెస్ట్ బెంగాల్ ఒకరు, మధ్యప్రదేశ్ ఇద్దరు, రాజస్థాన్ ఐదుగురు, ఛత్తీస్గఢ్ ఇద్దరు, బీహార్ ఇద్దరూ, మహారాష్ట్ర ఇద్దరు ఈ 40 మందిలో 7 గురిని వారి(6బాలురు 1 బాలిక) తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది మిగతా (30 బాలురు ,3రు బాలికలు ) వారిని షెల్టర్ హోమ్స్ కు పంపడం జరిగింది . జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ అభినందించారు.


## సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం




తొర్రూర్(అరుణ ప్రభ న్యూస్ ) : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో, సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అన్నారు. స్థానికులు నడిగడ్డ యాదగిరి 3వ వర్ధంతి సందర్భంగా శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం డివిజన్ కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. షుగర్, బిపి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని పరీక్షించి మందులు అందజేశారు. ఈ సమావేశంలో శైలజ మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకై హెల్త్ క్యాంపులు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. శివ యాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. తొర్రూరు వాసి నడిగడ్డ యాదగిరి సామాజిక, కళారంగాల్లో విశేష కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు అంకితమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నగేష్, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు జలగం శ్రీనివాస్, మెగా ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పాషా, ప్రతినిధులు పల్లెర్ల రమేష్ వద్లూరి రజినీకాంత్, కొండ్లే ఉమేష్, గట్ల సతీష్ , జక్కుల శంకర్, మహేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పదోన్నతులు సజావుగా జరిగేందుకు సహకరించాలి

**ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులతో డి ఈ ఓ సమన్వయ సమావేశం**



1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్(**అరుణ ప్రభ న్యూస్** ) : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉపాధ్యాయులకు జరగబోయే పదోన్నతులు పారదర్శకంగా, సజావుగా నిర్వహించుటకు జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో విద్యా శాఖ కార్యాలయం లో సమావే శం నిర్వహించబడినది. ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతులు సజావుగా జరుగుటకు అందరు సహకరించాలని ఉపాధ్యాయులకు అవసరమైన సహకారాన్ని అందించాలని తెలిపినారు. %సూాజ% సంతోష్ పదోన్నతులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను వివరించి, సందేహాలకు సమాధానాలు తెలిపినారు. ఈ సమావేశం లో అన్ని సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,ఏసీజీఈ శ్రీరాములు, ఆజాద్ చంద్రశేఖర్ క్వాలిటీ కోఆర్డినేటర్ మరియు జిల్లా సైన్స్ ఆఫీసర్ బి. అప్పారావు పాల్గొన్నారు.ఐసిఏఆర్- ఐఐఎంఆర్ షెడ్యూల్డు



# గంజాయి , మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, నూతన చట్టాల పై అవగాహన సదస్సు





1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్(**అరుణ ప్రభ న్యూస్** ) : మహబూబాబాద్ ఎస్ పి సుధీర్ రాంనాథ్ కేకన్ తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల, మహబూబాబాద్ నందు శుక్రవారం విద్యార్థులకు గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, మహిళల రక్షణ చట్టాలపై , షీ టీం విధుల గురించి, మరియు మానవ అక్రమ రవాణా గురించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, భరోసా విధులు, పోక్సో, సైబర్ నేరాలపై షి టీమ్ ఎస్ ఐ సునంద విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశంలో నైనా బ్రతకవచ్చని తెలిపారు. మీరు నివసిస్తున్న లేదా మీరు చదువుకుంటున్న ప్రదేశంలో కానీ, మీకు తెలిసిన వారు కానీ ఎవరైనా గంజాయి , ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కానీ ,అమ్ముతున్నట్లు గాని ,తెలిస్తే కాలేజీ యాజమాన్యానికి కానీ , లేదా పోలీసులకు కానీ సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్ట్, పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఇటువంటి అనేక రకాలైన సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. లోన్ యాప్ , లాటరీ, పార్ట్ టైం జాబ్స్ ,విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం , పాన్ కార్డు అప్డేట్స్ , ఆధార్ కార్డు లింక్ పేర్లతో సైబర్ మోసాలు మెసేజ్ లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి తక్షణం కాల్ చేయాలని తెలిపారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు , నకిలీ బ్యాంక్ అకౌంట్ సమాచారం, నకిలీ గిఫ్ట్ బాక్సులు, లోన్ యాప్స్ , పార్ట్ టైం జాబ్స్, తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం, పింకు వాట్సప్ పేర్లతో సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకోకూడదని సైబర్ నేరగాలి ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తున్నారని కావున మొబైల్ ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు .అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని , ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని కోరారు,మహిళలకు కానీ విద్యార్థినులకు గాని ఆకతాయి నుండి ఇబ్బందులు ఎదురైనప్పుడు షీ టీం నెంబర్ 8712656935 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ రహీం హుస్సేన్ మరియు అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది రమేష్ అరుణ పార్వతి సౌభాగ్య ఏ హెచ్ టి యు డబ్ల్యూ పిసి సుప్రజ, మరియు భరోసా సిబ్బంది పార్వతి మరియు బేబీ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిఏఆర్- ఐఐఎంఆర్ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో ఉద్యాన రైతులకు ట్రైనింగ్ మరియు పండ్ల మొక్కల పంపిణీ





1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్(**అరుణ ప్రభ న్యూస్** ) : శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ఆధ్వర్యంలో ఈరోజు మల్యాల లో షెడ్యూల్డ్ కులాల రైతులకు "షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో" ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం మరియు పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. మొదటగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు సూత్రీకరించిన " మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం" పై కర పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా రైతు వేదికలలో ప్రసారం చేస్తున్న శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని తెలియజేశారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ జినుగు మరియన్న మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు, కోకో సాగు అవకాశాలు, ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త మరియు అధిపతి కత్తుల నాగరాజు వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. కొత్త మామిడి తోటల ఏర్పాటు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు చేశారు. అదేవిధంగా పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసార%శీ% కాపాడుకోవాలని తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిరపను ఆశించే తెగుళ్ల కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీడలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. కె వి కే శాస్త్రవేత్త శ్రీమతి సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. అనంతరం మల్యాల ఉద్యాన కళాశాల టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ పరమేశ్వర్ మరియు డాక్టర్ అశోక్....పండ్లు, కూరగాయలలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికారులు సన్మానిస్తూ, రైతులందరికీ వీరు ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం హాజరైన రైతులందరికీ మామిడి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు, హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం పై ఫోకస్

**ఒక మార్పు అభివృద్ధికి మలుపు**

**జోరుగా 100 డేస్ యాక్షన్ ప్లాన్**

**శానిటేషన్ క్లీన్ అండ్ గ్రీన్ సీజనల్**

**వ్యాధులపై అవగాహన**

**సి డి ఎం ఏ జాయింట్ డైరెక్టర్ నారాయణరావు**

తొర్రూర్(అరుణ ప్రభ న్యూస్) : ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం సిడి ఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు శుక్రవారం తొర్రూర్ మున్సిపాలిటీ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా సి డి ఎం ఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం





ప్రవేశపెట్టిన హండ్రెడ్ డేస్ యాక్షన్ ప్లాన్ అన్ని మున్సిపాలిటీలో విజయవంతంగా సాగుతుందని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ పై పబ్లిసిటీ పార్కుల డెవలప్మెంట్ సీజనల్ వ్యాధుల నివారణ ఇలా రోజుకో ప్రోగ్రాం ను అమలు చేస్తున్నారని దీనికి ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపాలిటీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి భాగస్వామ్యంతోనే పరిష్కరించడం ఈ ప్రోగ్రాం యొక్క ఉద్దేశమని సిటిజన్ చార్టర్ ను మరింత మెరుగుగా అమలు చేయడం పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచడం మున్సిపాలిటీల ఇన్కమ్ పెంచడం క్లీన్ అండ్ గ్రీన్ పర్యావరణ పరిరక్షణ ప్రధానమైన అంశాలుగా మున్సిపల్ డిపార్ట్మెంట్ ఈ 100 డేస్ యాక్షన్ ప్లాన్ ను అమలు చేసిందని వివిధ అంశాల్లో ప్రజల్లో అవగాహన చైతన్యం పెంపొందించడం కోసం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అంతకుముందు వార్డ్ ఆఫీసర్లతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నుల పెంపు వసూలు మిక్స్ ప్రాపర్టీ ట్రేడ్ లైసెన్సులపై అవగాహన కల్పించారు అనంతరం అమృత్ 2.0 ట్యాంకులను పర్యవేక్షించారు 11వ వార్డులో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ,పెద్ద కాలువల పూడికతీత స్వచ్ఛత పట్టణ పారిశుధ్యం పై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని కాలర్ ట్యూన్స్ క్యూఆర్ కోడ్స్ సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటీ పట్టణ అభివృద్ధి పై సుస్థిర ప్రజారోగ్యం వివిధ సంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటం జ్యూట్ బ్యాగులు వాడడంపై అవగాహన తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఏరువుల తయారీకి ప్రోత్సాహం అలాగే రోడ్ల వెంట ఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ఏఈ రంజిత్. మేనేజర్ కట్టస్వామి. వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పత్తి సమ్మయ్య దంపతులకు ఘనంగా సన్మానం



తొర్రూర(అరుణ ప్రభ న్యూస్) : మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల మారుమూల గ్రామ పత్తి పుల్లయ్య - ఎంకమ్మ ప్రథమ పుత్రుడిగా జన్మించినాడు, అంచలంచెలుగా ఎదుగుతూ.. దైవ, సమాజ సేవకై కంకణం కట్టుకున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ గ్రామ అభివృద్ధికై తనవంతుగా సహాయసహకారాలు అందిస్తూ ముందడుగువేస్తున్నారు అదేవిధంగా ఇటీవల కాలంలో తాను తొర్రూరు పట్టణంలోని (పాటిమీద శివాలయం) తన సొంత ఖర్చులతో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వామి శివాలయాన్ని పున:నిర్మాణం చేసి, వేధ పండితులతో హోమ , యాగాలతో శివభక్తుల, పెద్దల సమక్షంలో ఆలయాన్ని ప్రారంభించడం జరిగింది. కావున తన సేవను గుర్తించిశ్రీ జంగమేశ్వర శివస్వామి కమిటీ వారు ముందుకువచ్చి పత్తి సమ్మయ్య - చిలకమ్మ ఆదర్శ దంపతులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు - టేకు సమ్మయ్యఉపాధ్యక్షులు. అల్లం వెంకన్నప్రధానకార్యదర్శి . పస్తం సాంబ ప్రధాన కార్యాదర్శి. నర్కుటి జంపా కోశాధికారి. నర్కుటి అనిల్ మరియు కమిటీ సభ్యులుభూతం మద్దయ్య , నర్కుటి బద్రి, అల్లం దుర్గా, భూతం భరత్, భూతం లింగయ్య పస్తం ఉప్పలయ్య, టేకు రమేష్ , పస్తం ప్రసాద్, తూర్పటి శివగోపాల్, కడవంచి భాష, అల్లం రాకేష్, గంధం సంతోష్, మరియు కుల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



అరుణ ప్రభ పర్వతగిరి : హన్మకొండ జిల్లా హంటర్ రోడ్డు శాయంపేట లోని టివిఆర్ గార్డెన్స్ నందు పర్వతగిరి మండల ఎంపీడీవో మలోత్ శంకర్ నాయక్ కుమారుడు హనుమవిరాజ్ - రమ్య ల వివాహ విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమీనాపురం గ్రామం లో ఉచిత వైద్యం శిబిరం

**సీజన్ వ్యాధులపై అవగాహన మరియు వైద్య సేవలు**



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) ఆగస్టు 01 : కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తిమ్మంపేట వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. మెడికల్ క్యాంప్ లో దగ్గు,జలుబు,ఒళ్ళు నొప్పులు, జ్వరాలకు, మందులు ఇవ్వడం జరిగింది మరియు బీపీ,షుగర్, మరియు రక్త పరీక్ష మూత్ర పరీక్షలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఈ శిబిరంలో ఓపీ 54, బిఎస్ 3, ఆర్డిటి 3, చూడడం జరిగింది అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ బిక్షపతి, ఎం.ఎల్ హెచ్.పి. ప్రత్యూష, ఏ.ఎన్.ఎం.మందటి యాకమ్మ,ఆశలు సోమారపు మహేశ్వరి,సీనమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కుంకుమార్చన- శక్తి స్వరూపిణి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చన

**శ్రద్ధ భక్తితో పాల్గొన్న మహిళ భక్తులు**







కేసముద్రం అరుణ (ప్రభ న్యూస్) ఆగస్టు 01 : శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం అమీనాపురం కేసముద్రం మున్సిపాలిటీ శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూలు,పండ్లు, కుంకుమలతో కుటుంబ సమేతంగా విచ్చేయగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పంచామృతా లతో అభిషేకం, శ్రీ హెూమం,కుంకుమార్చన పూజలు ఆలయ అర్చకులు వినయ్ మిశ్రా,హేమంతా చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధికంగా పాల్గొని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి,బచ్చు పరమేశ్వర్,కొయ్య గూరి యాకుబ్ రెడ్డి,అంబటి మహేందర్ రెడ్డి,బాణాల నాగరాజు,శ్రీరామ్ సంతోష్ భక్తులు పాల్గొన్నారు.

# మృతుడు మహమ్మద్ మూసా పేరిట ఖాళీగా ఉన్న ప్లాట్లను అమ్మిన ఘరానా మోసగాళ్లు



రాజేంద్రనగర్(శంఖారావం): (అరుణ ప్రభ న్యూస్ ) : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన మన్నే ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి తన సహచరులు కొమ్మ వెంకటేష్,సర్ఫరాజ్,ముస్తఫా అలీలతో కలిసి మృతుడు మహమ్మద్ మూసా పేరిట ఖాళీగా ఉన్న ప్లాట్లను తనకు అమ్మినట్లు నకిలీ నోటరీలు సృష్టించి,వాటిని నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ ద్వారా నిజమైనదిగా చూపించి మోసం చేయాలని కుట్ర పన్నాడు.ప్రధాన నిందితుడు మన్నే ప్రవీణ్ కుమార్ తన వద్ద ఉన్న మూసా సంతకాలు ఉన్న రెండు100 స్టాంప్ పేపర్లను ఉపయోగించి,ప్లాట్లను తన పేరుపై నకిలీ సేల్ డీడ్ లు రూపొందించాడు.నోటరీ కోసం ఒక అడ్వొకేట్ స్టాంప్‌ను నకిలీగా తయారు చేశాడు.నకిలీ డాక్యుమెంట్లకు జిల్లా రిజిస్ట్రార్ చేసినట్లు రిజిస్ట్రార్ సంతకము స్టాంప్ ఫోర్జరీ చేసి,హమీద్ అనే వ్యక్తి ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ సర్టిఫికేట్లు తీసుకున్నారు. ఈ నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా ప్లాట్లను ఇతరులకు అమ్మాలని ప్రయత్నించగా,అసలైన కొనుగోలుదారులు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.ఈ నకిలీ ప్లాట్ లావాదేవీలకు సంబంధించి నిందితులపై కేస్ నమోదు చేసి,జుడీష్యల్ రిమాండ్ నిమిత్తము కోర్ట్ లో హాజరు పరచడమైనది అని శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపినారు.దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడములో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ,సాదత్ అలీ, ఇతర సిబ్బందిని అభినందించారు.

# మండలంలో ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



చిన్న గూడూరు/(అరుణ ప్రభ న్యూస్ ) : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినఅదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. పి. హెచ్.సి ప్రతి పాఠశాల, హాస్టళ్ళ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అలెర్ట్ గా ఉండాలని అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, సంపత్ రావు ఎంపీడీవో యాకయ్య, పాఠశాలఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సష్టి పూర్తి మహోత్సవంలో పాల్గొన్న అమరావది లక్ష్మి నారాయణ



1 ఆగస్ట్/మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్ ) : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి రాష్ట్ర ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు ఛీదర వీరన్న ధనలక్ష్మి దంపతులకు సష్టి పూర్తి మహోత్సవం స్థానిక డి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణ పాల్గొని ఆ దంపతులిద్దరిని దుశాలువతో సన్మానించి అష్ట ఐశ్వర్యలు ఆయురారోగ్యాలతో హాయిగా ఉండాలని శుభాకాంక్షలు తెలియచేసారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యుడు ప్రతాపని పాండురంగయ్య, మహబూబాబాద్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు నాళ్ల లక్ష్మీనరసింహారావు, మరి వరంగల్ వన్ జీరో వన్ ఎ వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కిషోర్ కుమార్, మానుకోట మండల అధ్యక్షుడు గిరిదర్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి కృష్ణమూర్తి, బోనగిరి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు

# మద్యం పాలసీలో గౌడన్నలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**బెల్టు షాపుల కారణంగా దెబ్బ తింటున్న గీతవృత్తి**

**టెండర్ రుసుంను రూ.50 వేలకు కుదించాలి**

**మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్**



పాలకుర్తి ఆగస్టు 1 (అరుణ ప్రభ న్యూస్ ) : పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న మద్యం పాలసీలో గౌడ కులస్తులకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాట్లాడుతూ గత ప్రభుత్వం గీత కార్మికుల అభ్యున్నతికి 15 శాతం రిజర్వేషన్ అమలు చేసిందని, టెండర్ డ్రాలో ఉన్న రుసుమును రూ.50 వేలకు కుదించి గౌడ కులస్తులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.తాటి వృత్తులను నమ్ముకుని బ్రతుకుతున్న గీత కార్మికులకు బెల్ట్ షాపుల కారణంగా కుటుంబ పోషణ భారమైందని ఆవేదన వ్యక్తం చేశారు.50 శాతం రిజర్వేషన్ తో పాటు ప్రతి వైన్ షాపులో నౌకరీ నమోనా ప్రకారం గౌడ కులస్తులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.

# రైతులు వేసిన పంటలను సకాలంలో పిచికారి చేయాలి వ్యవసాయ అధికారిని ఝాన్సీ

**రైతులు వరి పొలాలకు తగిన మోతాదులో రసాయనాలను వాడాలి**

**రైతులు పంటలకు వ్యవసాయ అధికారుల సూచన మేరకు రసాయనిక మందులు వాడాలి**





మెదక్ //వెల్దుర్తి (అరుణ ప్రభ ప్రతినిధి ) : మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శుక్రవారం నాడు చెర్లపల్లి గ్రామంలో ఆముద ఆంజనేయులు రైతు వరి పొలాన్ని సందర్శించిన వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ వరి పొలం చూసి దానికి ఆకు ముడత తెగులు సోకాయని గుర్తించారు. దీనికి కార్టాప్ హైడ్రో క్లోరైడ్ ఎకరానికి 20 గ్రాముల లీటరు నీటిలో కలిపి 200లీటర్ల పిచికారి చేయాలని సూచించారు. రైతులు తమ పొలాలను ఇలాంటి తెగులు గమనిస్తే వాటికి పిచికారి చేయాలని అన్నారు.అలాగే రైతులను ఎరువులను దఫా దఫా లుగా వాడాలని అన్నారు. యూరియా ఎకరానికి 60కిలోలు మాత్రమే వాడాలని అన్నారు. అది కూడా ప్రతి ఇరవై రోజులకు 20కిలోల యూరియా 3 దఫాలుగా వాడలని అన్నారు. రైతులు వారు పండించుకున్నటువంటి పంటకు ఎటువంటి రోగాలు వచ్చిన వారిని తమ సిబ్బందిని సంప్రదించింది సరైన సూచనలు తీసుకోవాలని రైతు లకు తెలియజేయడం జరిగిందని ఆమె తెలియజేశారుఈ కార్యక్రమంలో ఏఈఓ లు మజీద్ అలీ, వందన, సాయి కిరణ్ రైతు ఆముద ఆంజనేయులు పాల్గొనారు.

# బై పాస్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ వెలుగులు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**రూ.4 కోట్ల 60 లక్షల నిధులతో పనులు.**

**ప్రారంభించిన కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డి.**



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్ ) : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు కుడివైపు బైపాస్ లో సెంట్రల్ లైటింగ్ వెలుగులు అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ నుంచి వెంకటాపూర్ కు ఉన్న రోడ్డులో 11 కిలోమీటర్లు విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను శుక్రవారం కే కే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ నుంచి వెంకటాపూర్ కు ఉన్న రోడ్డులో రగుడు, చంద్రంపేట, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూర్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేశారు. సీడీఎంఏ నిధులు రూ.4 కోట్ల 60 లక్షలతో మొత్తం పొడవు 11 కిలోమీటర్లు విస్తీర్ణంలో మొత్తం 437 స్తంభాలు, నాలుగు హై మాస్ట్ స్తంభాలు ఏర్పాటు చేశారని వెల్లడించారు.



దీంతో బై పాస్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు, ఇతర ప్రాంతాల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 55వ స్నాతకోత్సవానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముస్తాబు:ఉపకులపతి అల్దాస్ జానయ్య





రాజేంద్ర నగర్ (అరుణ ప్రభ న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు2వ తేదీ (శనివారం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పిజెటిఎయు ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటించారు.విశ్వవిద్యాలయ కులపతి,రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ నూతన డైరెక్టర్ జనరల్,డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అయిన డాక్టర్ మంగీలాల్ జాట్ ముఖ్యఅతిథిగా హాజరయి స్నాతకోత్సవం ప్రసంగం చేయనున్నారని అల్దాస్ జానయ్య వివరించారు.2021- 22 సంవత్సరాల మధ్య విద్యనభ్యసించిన సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు జానయ్య తెలిపారు.ఇందులో 690 మంది యూజీ,154 మంది పీజీ,పిహెచ్ డి విద్యార్థులున్నారని పేర్కొన్నారు.సుమారు 30 మందికి బంగారు పతకాలు అందచేయనున్నట్లు తెలిపారు.ఈ స్నాతకోత్సవం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,బంధువులకి ఒక మధుర జ్ఞాపకం అని జానయ్య అభివర్ణించారు.1966లో వ్యవసాయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం జరిగిందని దానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సి.సుబ్రహ్మణ్యం హాజరయ్యారని తెలిపారు.ఆనాటి నుంచి ఇందిరాగాంధీ,పివి నరసింహారావు,మన్మోహన్ సింగ్ వంటి మాజీ ప్రధానమంత్రులు,మర్రి చెన్నారెడ్డి,జలగం వెంగళరావు,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి మాజీ ముఖ్యమంత్రులు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్,డాక్టర్ వర్గీస్ కురియన్,అబిద్ హుస్సేన్,ఆర్ఎస్ పరోడా,మాంటెక్ సింగ్ అహ్లువాలియా,రమేష్ చంద్,ప్రస్తుత ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి వంటి ఎందరో ప్రముఖులు వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలకి హాజరయ్యారని జానయ్య వివరించారు.తాను బాధ్యతలు చేపట్టే నాటికి నాలుగు స్నాతకోత్సవాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.వాటిలో రేపొకటి నిర్వహిస్తున్నామన్నారు.రానున్న నవంబర్ లో 56,57 స్నాతకోత్సవాల్ని సంయుక్తంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జానయ్య తెలిపారు.ఆ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆహ్వానించనున్నామనీ,ఈ సందర్భంగా భారీ కిసాన్ మేళాని నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు.నాల్గవ పెండింగ్ స్నాతకోత్సవం 2026 మార్చ్,ఏప్రియల్ లో నిర్వహిస్తామని జానయ్య తెలిపారు.1966 నుంచి 2014 వరకు 32 వేల మంది యూజీ,15 వేలమంది పీజీ,9 వేల మంది పిహెచ్ డి వ్యవసాయం దాని అనుబంధ రంగాల కోర్సుల్లో పట్టాలు పొందారని జానయ్య తెలిపారు.ప్రస్తుతం తెలంగాణలో 7 వ్యవసాయ కళాశాలలు,1కమ్యూనిటీ సైన్స్ కళాశాల,రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు,9పాలిటెక్నిక్ లు,15 పరిశోధన స్థానాలు ఉన్నాయన్నారు.అలాగే డాట్ సెంటర్లని కూడా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాలుగా మార్చినట్లు జానయ్య వివరించారు.మీడియా సమావేశం అనంతరం రిజిస్ట్రార్ జిఈ.సిహెచ్ విద్యాసాగర్ తో కలిసి జానయ్య ఆడిటోరియంలో స్నాతకోత్సవ ఏర్పాట్లని పరిశీలించారు.

# 3వ వార్డు మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి సమస్యలపై కమిషనర్ కు పిర్యాదు:రాముడు యాదవ్



రాజేంద్రనగర్,(అరుణ ప్రభ న్యూస్): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 3వ వార్డు మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన అసోసియేషన్ అధ్యక్షులు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్.ఈ సందర్భంగా రాముడు యాదవ్ మీడియాతో మాట్లాడుతూ...మాధవి నగర్ కాలనీలో సమస్యల పైన అభివృద్ధి పైన కమిషనర్ కు వినతప్రత్రం సమర్పించడం జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.ముఖ్యంగా రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు,పారిశుద్ధ్యం,వంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ముఖ్యంగా మాధవి నగర్ కాలనీలో రోడ్లు దెబ్బతిన్నాయని వాటర్ పైపులైన్లు కోసం గోతులు తీసి మరమ్మతులు చేయకుండా వదిలిపెడుతున్నారని,సీసీ రోడ్డు కటింగ్ చేసి పైప్ లైన్ వేస్తున్నారని నల్ల కనెక్షన్ తీసుకోవాలన్న రోడ్ కటింగ్ చేస్తున్నారని,రోడ్లు దెబ్బ తింటున్నాయని,డ్రైనేజీ లైన్ తీసుకోవాలన్ని,రోడ్డు కటింగ్ చేస్తున్నారని,సీసీ రోడ్స్ దెబ్బతింటున్నాయని వెంటనే మున్సిపల్ డిపార్ట్మెంట్ వారు రోడ్లు మరమ్మత్తులు పూర్తి చేయాలని లేకుంటే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని రోడ్లు అధ్వానంగా తయారవుతాయని కమిషనర్ కు జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.వీధి దీపాల సమస్య ఉందని,కొన్ని స్తంభాలకు కొత్త లైట్లు వేయాలని పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని,కమ్యూనిటీ హాల్,టాయిలెట్స్ రూములు త్వరగా పూర్తి చేయాలని,దోమల బెడద తీవ్రంగా ఉందని,దోమల నివారణకి క్రమం తప్పకుండా పిచికారి చేయాలని,మూసి పరివాహక కాలనీలలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా బాధిస్తున్నాయని,మూసి నది తీరాన సుందరీకరణ పనులు చేపట్టాలని రాముడు యాదవ్ అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలని,పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య రక్షణ కోసం పరిసరాల శుభ్రత పాటించేలా చూడాలని కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.మాధవి నగర్ కాలనీలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని,మాధవి నగర్ పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,హైమాస్ట్ లైట్స్ కొన్ని వెలగడం లేదని మరమ్మతులు చేయాలని,కమిషనర్ ను కోరామని రాముడు యాదవ్ అన్నారు. కాలనీలో కొందరు మున్సిపల్ అనుమతి లేకుండా కుక్కలు పిల్లులు,పెంచుతున్నారని దుర్వాసన వెదజల్లుతుందని అటువంటి వారిపై సత్వర చర్యలు తీసుకోవాలని కమిషనర్ కలసి కోరడం జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.కమిషనర్ ను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్,శివారెడ్డి,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తుంది ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





(అరుణ ప్రభ న్యూస్ ) : రంగారెడ్డి.ఆగస్టు 1: రేషన్ కార్డు అనేది ఒక పత్రం కాదని, ఆత్మగౌరవ పత్రం అని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుఅన్నారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజక వర్గం కర్మంఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చాలంటే, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలని కూడా అనుకోలేదని అన్నారు. ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా, వివిధ సంక్షేమ పథకాల అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికీ 6 కిలోల బియ్యం అందిస్తోందని ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రతి ఇంటికి బియ్యం అందించే కార్యక్రమాన్ని అమలు



చేయడం ద్వారా ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. గత ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో, ప్రాంతాలు మారిన వారి పేర్లను రేషన్ కార్డుల నుండి తొలగించినప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజలు తమ కొడుకులు, కొడుకుల పిల్లలను కూడా రేషన్ కార్డులలో నమోదు చేస్తున్నామని చెబుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి వివరించారు. ఆరు హామీలకు సంబంధించి ఇప్పటికే ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మిగిలిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పురోగతికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించిందని, ఎల్బీ నగర్ నియోజక వర్గంలో మురుగు నీటి వ్యవస్థలు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా 200 కోట్లు కేటాయించిందని వివరించారు.



నగరాన్ని నాలుగు దిశలకూ సులభంగా చేరుకోవడానికి ప్రభుత్వం ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటోందని, మెట్రో రైలుకు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలోని సంబంధిత శాఖ మంత్రిని పదేపదే కోరినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడం దురదృష్టకరమని మంత్రి అన్నారు. జిల్లా కేంద్రాలకు సులభంగా, సురక్షితంగా చేరుకోవడానికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, రెండేళ్లలో పూర్తి చేయబోతున్నామని మంత్రి వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలకు కృష్ణా, మంజీరా నదుల నుండి నీటిని తీసుకు వచ్చిందని, పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క చుక్క నీటిని కూడా తీసుకు రాలేదని ఆయన అన్నారు. గోదావరి జలాలను పూర్తి స్థాయిలో తీసుకురావడానికి ప్రస్తుతం కొత్త ప్రాజెక్టును చేపడతామని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపు 65 వేల ఉద్యోగాలు సృష్టించామని, దీనితోపాటు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకు వస్తున్నామని చెప్పారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే మరో వైపు అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. అనంతరం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను మంత్రి అందజేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, దయానంద్ గుప్తా, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, ఆర్డీఓ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పారిజాత, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం, ఈద్గా కమిటీల నుండి యూసూఫ్ ఖాద్రీ తొలగింపు

**ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మరియు పురాణ-నయా ఈద్గాల కమిటిలు.**



(అరుణ ప్రభ న్యూస్ ) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (అరుణ ప్రభ న్యూస్) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గాకు ఇంచార్జీగా కొనసాగిన మహ్మద్ యూసుఫ్ ఖాద్రీ అనే వ్యక్తిని ముస్లిం, ఈద్గా కమిటీల నుండి తొలగిస్తున్నట్లుగా జవహర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మరియు పురాణ-నయా ఈద్గా కమిటీలు శుక్రవారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకమీదట నయా ఈద్గాకు మహ్మద్ యూసుఫ్ ఖాద్రీ అనే వ్యక్తికి ఎలాంటి సంభందం ఉండదని ముస్లిం, ఈద్గా కమిటీల అధ్యక్షులు మహ్మద్ పాషామియా, పురాణ ఈద్గా ఇంచార్జ్ షేక్ అహ్మద్ ప్రకటించారు. గత సంవత్సన్నర కాలంగా మహ్మద్ యూసుఫ్ ఖాద్రీ అనే వ్యక్తి తన వ్యక్తగత స్వార్థ ప్రయోజనాల కొరకు అనుసరించిన విధానాలపై రెండు కమిటీలకు చెందిన ప్రతినిధులు 2025, ఆగష్టు-1 న టి.కాలేషా అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రెండు సంవత్సరాల కిందట నయా ఈద్గా అభివృద్ధి పేరిట కమిటీలకు తెలుపకుండా ఈద్గాలో మట్టి తవ్వకాల తోపాటు అక్రమాలకు పాల్పడుతున్నారని కొంతమంది ముస్లిం యువకులు ముస్లిం కమిటీ దృష్టికి తెచ్చారని గుర్తుచేశారు. దీనిపై విచారణ చేపట్టే లోపలే కొంతమంది ముస్లిం యువకులు అప్పటి బీఆర్ఎస్ మంత్రిపై ఒత్తిడి తెచ్చి, అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పపడినందుకు స్థానిక జవహర్ నగర్ పోలీసు స్టేషన్ లో యూసుఫ్ పై కేసు నమోదు చేసి, జైలుకు పంపించారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో ముస్లిం కమిటీ యూసుఫ్ కు మద్దతుగా నిలబడి, ఆయనపై పెట్టిన కేసును తప్పుడు కేసుగా ప్రకటించి, ఖండించడం జరిగిందని తెలియజేశారు. నిజనిర్ధారణ చేయకుండా యూసుఫ్ ఖాద్రీపై ముస్లిం కమిటి తరపున ఎలాంటి క్రమ శిక్షణ చర్యలకు పాల్పడబోమని ముస్లిం యువకులకు, వీరికి వెన్నంటి ఉన్న పెద్దలకు మీడియా పరంగా ఆనాడే స్పష్టం చేశామని గుర్తుచేశారు. అంతేగాక ఆయన ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో తనను తాను నిజాయితీ పరుడిగా నిరూపించుకునే వరకు ముస్లిం కమిటీలో ఎలాంటి బాధ్యతలు ఆయనకు అప్పగించడం జరగదని వెల్లడించడం జరిగిందని తెలియజేశారు. ఎవరైతే తనను జైలుకు పంపించారో వారిపై ఆయన వ్యక్తిగతంగా రెచ్చగొట్టే, కక్ష్య పూరితమైన చర్యలకు పాల్పపడ్డారని, అదేవిధంగా ఇప్పటికైనా తన వ్యక్తిగత పనివిధానం మానుకొని, జవహర్ ముస్లిం ప్రజల అభివృద్ధికి పాటుపడాలని సూచించిన ముస్లిం కమిటీ నాయకత్వాన్ని, ప్రశ్నించే సభ్యులపై దౌర్జన్యానికి పాల్పపడ్డారని అన్నారు. కమిటి అవగాహనకు విరుద్ధంగా గ్రూప్ పనివిధానంతో భయాందోళనకు గురిచేశాడని ఆరోపించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రశాంతంగా ప్రార్థనలు జరగడానికి సహకరించాలని కమిటి సూచిస్తే, వాటిని బేఖాతరు చేశాడని, చివరకు పోలీసు స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు చేసిన తర్వాత ఎలాంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా ప్రార్థనలు సజావుగా జరిగిన విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మరోసారి స్థానిక పోలీసు అధికారులకు, పోలీసులకు ముస్లిం కమిటీ పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు. బుదవారం రోజు ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో చనిపోయిన ఒక మృతుడి అంత్యక్రియల సందర్భంగా బొందను తవ్వే వ్యక్తిని అడ్డుకొని, వారి నుండి బలవంతంగా 1000 రూపాయలు వసూలు చేశాడని, పైగా ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడి సాదించిన నయా ఈద్గాను తన సొంత వ్యక్తిగత ఆస్తిగా బావించి, నకిలీ ఈద్గా చందా రశీదులను ముద్రించి, అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న క్రమంలో అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని ముస్లిం కమిటి అధ్యక్షులు మహ్మద్ పాషామియాతో పాటు టి.కాలేషా, షేక్ అహ్మద్, ఖాన్ సాబ్, షేక్ హబీబ్, అఫ్జల్, ఎం.డి.మౌలానా, సోహెల్, షేక్ సలావుద్దీన్ ప్రకటించారు.

# పట్టణం సావరం లో వితంతు పింఛన్లను పంపిణీకార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల



(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా :(అరుణ ప్రభ న్యూస్ ) : అమలా పురం పట్టణం సావరంలోవితంతు పింఛన్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మునిసిపల్ కమిషనర్ వి. నిర్మల కుమార్, రోళ్ళపాలెం పి ఏ సి ఎస్ అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, మాజీ జెడ్ పి టీసి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కి రెడ్డి నేతాజీ, కృష్ణ, అబ్బాయి వెంకన్న, జనసేన నాయకులు ఆర్ డి ఎస్ ప్రసాద్, మాకిరెడ్డి పూర్ణిమ, నల్లా మల్లిబాబు, జయంతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను మోసం చేసిన వ్యక్తి పై పోక్సో కేసు నమోదు



(జి ఎన్ రావు :కోనసీమజిల్లా :అరుణ ప్రభ న్యూస్ ) : అల్లవరం మండలం బోడస కుర్రులో టి డ్కో గృహ సముదాయంలో అద్దెకు ఉంటున్న మైనర్ బాలికను ప్రేమించి,పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి మోసం చేసిన అయినవిల్లి మండలం మాగం గ్రామానికి చెందిన నవుంద్రు రాకేష్ పై అల్లవరం పోలీస్ లు పోక్సో కేసు నమోదు చేసారు.రెండు ఏళ్లుగా ప్రేమిస్తున్నాడు అని,పెళ్లి చేసుకోమని అడుగగా నిరాకరించడంతో బాలికపోలీసులకు ఫిర్యాదు చేసింది.దీనిపై అల్లవరం ఎస్ఐ సంపత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భాద్యతగా "యన్ టి ఆర్ భరోస" పెన్షన్ల పంపిణీ!



(అరుణ ప్రభ న్యూస్ ) :తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట గ్రామ పంచాయతీ నందు 2025 ఆగష్టు నెల 1వ తేదీ ఉదయం గ?? 6.30 ని?? "యన్ టిఆర్ భరోస" సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమము తుమ్మలగుంట పంచాయతీ అధికారులు,సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగము ఆర్గనైజింగ్ సెక్రెటరి బిరుదాల భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పార్లపల్లి.భరత్ కుమార్ రెడ్డి,గార్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి ఆదేశాలమేరకు టిడిపి నాయకులు పెన్షన్ల దారుల ఇంటి కెళ్ళి బాధ్యతగా నిర్వహించి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలగుంట టీడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిరుదాల. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం తద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఈరోజు కొత్త గా 9 మందికి "యన్ టి ఆర్ భరోస" పెన్షన్ పంపిణీ చేసి వారికి అండగా నిలవడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.



ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా కూటమివైపే ఉన్నారని పేదల పక్షాన నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధి లోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పెన్షన్ పొందిన ప్రతి లబ్ధిదారులు కూటమి ప్రభుత్వాన్ని, చంద్రబాబు నాయుడు గారిని,చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే నాని గార్ల ను,నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని బిరుదాల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి,మోహన్,వినయ్,విజయ్,మహిళ పోలీస్, ఎ యన్ యం,ఓ. కేశవులుశెట్టి,మాజీ యం పి టి సి ఎస్.సరస్వతి, బి.సిద్దారెడ్డి,యన్.గురవారెడ్డి, జి సుబ్రహ్మణ్యం, పి.జయచంద్రారెడ్డి, ఎస్ వెంకటేష్ నాయుడు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో స్పౌస్ వితంతు పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు





(స్వామి) గూడూరు (అరుణ ప్రభ) :రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా మంజూరైన లక్షా తొమ్మిది వేల స్పౌస్ వితంతు పెన్షన్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సూచనల ప్రకారం నేడు గూడూరు 2వ పట్టణంలోని 20, 21 సచివాలయాల పరిధి లోని నర్సింగ్ రావు పేట, బి.సి.కాలనీ, ఎస్.ఆర్.ఎ. టాకీస్ ప్రాంతాలలో 4వ క్లస్టర్ కో కన్వీనర్ అరికట్ల మస్తాన్ నాయుడు, 18వ యూనిట్ ఇన్ ఛార్జ్ ఎం.డి. అబ్దుల్ రహీం, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పరమేశ్వర గౌడ్, కేశవర్ధన్ నాయుడు, శంకర్ నాయుడు, గుండాల శ్రీదేవి,సరస్వతమ్మ, పర్వీన్, అశోక్ గౌడ్,కిషోర్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పింఛన్లను భర్త చనిపోతే తిరిగి భార్యలకు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లను పెంచడమే కాకుండా భర్త చనిపోయిన వితంతువులకి పింఛన్లను మంజూరు చేసి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు.

# దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): రాష్ట్రంలో దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని దూదేకుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం ప్రభుత్వ సర్కులర్, వినతి పత్రాన్ని తహసీల్దార్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నూర్ చాన్ బాషా , స్టేట్ వర్కింగ్ మహిళా ప్రెసిడెంట్ షేక్ దిల్షాద్ వైస్ ప్రెసిడెంట్ ఇబ్రహీం జాయింట్ సెక్రెటరీ చాంద్ బాషా ట్రైలర్ సెక్రెటరీ నజీర్ గాంధీనగర్ సలీం మహిళ కార్యదర్శి సలీమా, ఇతరులు పాల్గొన్నారు.

# ఐటా ఉమెన్స్ వన్ ల్యాక్ సింగిల్స్ విన్నర్ గా లక్ష్మీ సిరి దండు



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో జూలై 28 నుండి ఆగస్ట్ 1 వరకు జరిగిన ఐటా ( ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్) ఉమెన్స్ వన్ ల్యాక్ టోర్నమెంట్ లో గూడూరు పట్టణానికి చెందిన లక్ష్మీ సిరి దండు గెలుపొందారు. ఈమె క్వార్టర్ ఫైనల్స్ లో తెలంగాణకి చెందిన తానియా సా పై 6- 0, 1- 0(రిటైర్డ్) తో గెలుపొందారు. సెమీ ఫైనల్స్ లో తెలంగాణ కి చెందిన మనోజ్ఞ మదసు 6- 1, 2- 6, 4- 1 ( రిటైర్డ్) పై గెలుపొందింది.అదేవిధంగా ఫైనల్స్ లో తమిళనాడు కి చెందిన జోయల్ నికోల్ 6- 1, 6- 3 పై గెలుపొంది ..టోర్నమెంట్ విజేతగా నిలిచారు. ఈమె గతంలో పలు అంతర్జాతీయ , జాతీయ టోర్నమెంట్ లో పాల్గొని పలు పతకాలను సాధించారు.

# 2 న అన్నదాత సుఖీభవ మొదట విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ




చౌడేపల్లి ఆగస్టు 1(అరుణ ప్రభ న్యూస్) : అన్నదాత సుఖీభవ మొదటి విడత మరియు సీఎం కిసాన్ 20వ విడత నిధులు ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు కార్యక్రమంలో భాగంగా చౌడేపల్లి మండలంకు సంబంధించి మొదటి విడత నిధులు 4.29 కోట్ల రూపాయలు 6129 మంది రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయల చొప్పున మొత్తం ఒక రైతు కుటుంబానికి 7 వేల రూపాయలు చొప్పున ఆధార్ లింక్ అయిన రైతు బ్యాంక్ అకౌంట్ లో నేరుగా జమ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# పింఛన్లు పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ మహేష్ కుమార్

(జి ఎన్ రావు:కోనసీమ జిల్లా:అరుణ ప్రభన్యూస్) : పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతో పాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని స్వ ర్ణాంధ్ర ఏ 2047 దార్శనికత కు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాల ద్వారా పలు కార్యక్రమాలు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘ పరిధిలోని జను పల్లిలో 30వ వార్డు ఒకటవ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీలో భాగంగా అధికారులతో కలిసి నూతనంగా మంజూరు కాబడిన ఒక లబ్ధిదార మహిళలకు వితంతు పింఛను,ఒక వికలాంగ పింఛన్, ఒక వయోవృద్ధుల పింఛన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారు లకు పింఛన్ మొత్తం సరైన విధంగా అందుతుందా. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకత వకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా జవాబు దారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పింఛన్లు పంపిణీపై నిరంతర పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు . లబ్ధి దారులతో మాట్లాడి పింఛన్లు అందుకోవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు.ఈ క్రమంలో పింఛను లబ్దిదారులకు ప్రభుత్వం





అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచడం, చేపడుతున్న కార్యక్రమాలను సమర్థంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ%శీ% ముందుకు సాగుతో%శీ%దన్నారు ప్రభు త్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పింఛన్లు నేరుగా లబ్ధిదారుల ఇంటికి పంపిణీ చేస్తున్నారన్నారు. దీని ద్వారా ముఖ్యంగా అంగవైకల్యులు, వృద్ధులు, నిరుపేదలు సహా అనేక వర్గాలకు న్యాయం జరుగు తోందన్నారు. అదేవిధంగా పింఛన్లు త్వరగా లబ్ధిదారు లకు వస్తుండటంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. స్థానిక పురపాలక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయ డంలో మొత్తం సమయం, కృషిని పెంచారన్నారు.. సిబ్బంది, వేగంగా, సజావుగా ఈ పంపిణీ చేసేందుకు జాగ్రత్తగా పనిచేస్తున్నా రన్నారు ఈ పింఛను పంపిణీ కార్యక్ర మం ద్వారా అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ భరోసా అందు తుందన్నారు ఇంటి వద్దకే పింఛన్లను గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయ డంతోపాటు ప్రజల్లో ఉన్న సంతృప్తి స్థాయిని ప్రభు త్వం ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా లబ్ధిదారులకు నేరు గా



ఫోన్ చేసి సర్వే చేస్తు న్నారన్నారు. ఈనేప థ్యంలో ఎప్పటి కప్పుడు పంపిణీ ప్రక్రియ పారదర్శక తకు పెద్దపీట వేస్తూ వృద్ధు లు, వితంతువులు, దివ్యాం గులు ఇతరత్రా వారికి భరో సా కల్పిస్తున్నారన్నారు లబ్ధిదారులు ఈ పింఛను పంపిణీ విధానాన్ని అత్యం త సానుకూలంగా స్వీకరిస్తు న్నారు. మా ఇంటికి నేరుగా వచ్చి పింఛను అందించడం ఎంతో సంతోషంగా ఉందని చెబుతున్నారన్నారు. దీనివల్ల వయోవృద్ధులకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని పింఛను లబ్ధిదారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వా నిది ఒక కీలకమైన అడుగు అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు లబ్ధిదారుల ఇళ్లను జియో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్య క్రమాన్ని అధికారులు పరిశీ స్తున్నారన్నారు.ఇళ్ల వద్దే పెన్షన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జియో ట్యాగింగ్ ద్వారా తెలుసు కుంటున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వా లనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకొచ్చింద న్నారు. మరోవైపు ప్రజాప్రతి నిధులు ఇంటి%శీ%టికీ వెళ్లి పంపిణీ చేస్తు న్నారన్నారు. ఈ సంద ర్భంగా ప్రతి నెలా పింఛను అందుతుందా లేదా అని ఆయన అడిగి తెలుసు కున్నారు. ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో డి ఆర్డిఏ పిడి సాయినాథ్ జైచంద్ర గాంధీ, వార్డ్ కౌన్సిలర్ యన్నాబత్తుల పద్మ, పురపాలక సంఘ డి ఈ సత్యనారాయణ,వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య వృత్తిద్వారా పుర జనులకు నాణ్యమైన సేవలు అందించాలి:కలెక్టర్ మహేష్ కుమార్

(జి ఎన్ రావు:కోనసీమ జిల్లా:అరుణ ప్రభ న్యూస్) అనారోగ్యాల బారిన పడిన రోగులకు, దైవంగా భావించే పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా పురజనులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ చికిత్సలను అందించడంలో కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వైద్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ నందు అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రా న్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అయిన వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్మికులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నది ఆరా తీసి హెల్త్ రికార్డులను పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న సరళిని గుర్తించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించే ముఖ్యమైన విభాగం అర్బన్ ప్రైమరీ హెల్త్ కేంద్రం ద్వారా, నాణ్యమైన ఆరోగ్య సేవ లను అందిం చేందుకు చర్యలు తీసు కోవాలని జ్వరాలు, జలుబు సీజనల్ వ్యాధులు సాధార ణ వ్యాధు లకు మెరుగైన చికిత్సలు అందించాలని ఆదేశించారు . చిన్నారులకు ఇమ్యునైజేషన్ కార్యక్ర మాలు గర్భిణీలకు







ప్రసూతి వైద్య సేవలు నిర్దిష్ట కాలవ్యవ ధులలో నిర్వ హిస్తూ ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచాలన్నారు. ఔషధాల సరఫరా రికార్డు లను పరిశీలించి స్టాక్ ఇండెంట్ల వివరాలను డ్రగ్ స్టోర్స్ లో రికార్డులు మరియు ఆన్లైన్ విధానంలో పరిశీలించారు. ఉచితంగా అవసరమైన ప్రాథమిక మందులను పంపిణీ చేస్తూ రోగాలు కట్టడికి చిత్తశు ద్ధితో పనిచేయాలన్నారు. అత్యవసర మందుల నిల్వలను ఆయన పరిశీలించారు. మెడి కల్ ల్యాబ్ను ఆయన పరిశీలించి సాధారణ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, మల పరీక్షలు వంటి ప్రాథమిక వ్యాధి నిర్ధారణ పరీక్షలను తప్పని సరిగా చేపడుతూ వ్యాధులను గుర్తించి వెంటనే చికిత్సలు ప్రారంభించాలన్నారు.ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తరచుగా చేపట్టి మలేరియా, డెంగ్యూ, తలసే మియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు.శు భ్రత, పోషకాహారం మాతృ శిశు సంరక్షణ అంటూ వ్యాధులు బిపి షుగరు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ,, తల్లి-శిశు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైతే జిల్లా స్థాయి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేసి ఫాలో అప్ చేయాల న్నారు. ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థకు బేస్ లెవెల్ ఆధారం కావడంతోపాటు, అనేక ఆరోగ్య కార్యక్రమాల అమలుకు కేంద్ర బిందువుగా పనిచేయాలన్నారు. అనంతరం ప్రాంగణంలో నూతనంగా నిర్వహిస్తున్న భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు భవన నిర్మాణ పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని పురపాలక సంఘ డివిజనల్ ఇంజనీర్ సత్యనా రాయణ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లో భాగంగా ప్రజాసంతృప్తి స్థాయిలను ఐవిఆర్ఎస్ ద్వారా సేకరిస్తుందని దానిలో ఆసుపత్రి వైద్య సేవలు ఒక భాగం అని రోగులకు సంతృప్తి కరస్థాయిలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందనిఆ విధంగా పని చీరలు మెరుగుపరుచుకుని ప్రజా సంతృప్తి కొలమానంగా వ్యవహరించాలని వైద్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం ఎం మణిదీప్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్, తాసిల్దార్ అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర సంక్షేమం %-% మంత్రి చేతుల మీదుగా పెన్షన్లు, అభివృద్ధి పనులకు శ్రీకారం

**ధర్మవరం 7వ వార్డులో పెన్షన్ల పంపిణీ, రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్**

**సమగ్ర సంక్షేమం - పట్టణ అభివృద్ధి - పేదల రక్షణే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం**

**వడ్డీ మాఫియాపై మంత్రి సత్యకుమార్ గట్టి హెచ్చరిక**

**ధర్మవరంలో వడ్డీ దందాలకు ఇక తాళం**

**వడ్డీ మాఫియా దార్లకు పీడీ యాక్ట్ ఖచ్చితం**

**పోలీసులు ఎవరైనా వడ్డీ వ్యాపారస్తులకు వత్తాసు పలకాలనుకుంటే నియోజకవర్గం విడిచి వెళ్లాల్సిందే**

**వడ్డీ మాఫియాలతో సంబంధాలు తెంచుకోండి - పోలీసులకు మంత్రి స్పష్టం**

**అధికార యంత్రాంగం ఈ మాఫియాలతో సంబంధాలను తెంచుకుని ధర్మవరం ప్రజల న్యాయానికి పునాదులు వెయ్యండి**

**- మంత్రి సత్య కుమార్ యాదవ్**

ధర్మవరం, ఆగస్టు 1 (అరుణ ప్రభ న్యూస్) : ధర్మవరం పట్టణంలోని 7వ వార్డులో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, పలు సంక్షేమ, అభివృద్ధి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, న్యాయ పరిరక్షణకై ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నదీ ఈ కార్యక్రమాల ద్వారా స్పష్టమవుతోంది. ముందుగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 633 మందికి కొత్త స్పౌజ్ పెన్షన్లు మంజూరు కాగా, అందులో ధర్మవరం పట్టణానికి చెందిన 217 మంది లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి, పెన్షన్లు అందజేశారు. ప్రతి లబ్ధిదారుతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు, జీవన పరిస్థితులపై అవగాహన పొందారు. పెన్షన్‌లు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాక, ప్రభుత్వ శ్రద్ధకు, మానవీయ సంబంధానికి గుర్తు అని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు గౌరవం చూపించే విధంగా వారి చెంతకు మేము స్వయంగా వెళ్లి అందిస్తున్న పెన్షన్‌లు, మా పాలన ప్రజల







జీవితాలకు ఎంత దగ్గరగా ఉందనేది నిరూపిస్తున్నాయని అన్నారు. అదే రోజు పట్టణంలోని 7వ వార్డులో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పైపు లైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. శానిటేషన్ లోపాలు, కనెక్టివిటీ సమస్యలు వంటి సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేదని, వాటిని అధిగమించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, దీర్ఘకాలిక మౌలిక వసతులు కల్పించే దిశగా ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన అడుగు, అని చెప్పారు. పనుల్లో నాణ్యతపై రాజీపడకుండా, వరదలను తట్టుకునే విధంగా మౌలిక నిర్మాణాలు ఉండాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ధర్మవరం పట్టణంలో పెరిగిపోతున్న వడ్డీ మాఫియా వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. అధిక వడ్డీలు వసూలు చేసి పేద ప్రజలను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న లొంగని వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. ఇకపై ఎవరి పైనా అక్రమ వడ్డీ వసూళ్ల పేరుతో బాధితులను వేధిస్తే, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయిస్తాం. పోలీసులు ఎవ్వరైనా వడ్డీ వ్యాపారులకు మద్దతుగా వ్యవహరించాలనుకుంటే ఈ నియోజకవర్గం వారికోసం కాదు. ప్రజల న్యాయానికి, అధికార వ్యవస్థ సంబంధాలను తెంచుకుని నిలవాలి, అని మంత్రి గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, ఈ.ఈ. సాయి కృష్ణ, డి.ఈ ప్రభుదాస్, డి. ఈ వీరేష్, టి.పి.ఆర్.ఓ విజయ్ భాస్కర్, సచివాలయ సిబ్బంది, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, గిర్రాజు నగేష్, పామిశెట్టి శివశంకర్, టిడిపి నాయకులు పల్లపు రవీంద్ర, శ్రీనివాసులు, జనసేన నాయకులు రాజారెడ్డి, శీనా పెద్ద లింగమయ్య బ్రదర్స్, నారప్ప, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం - 02- ఆగష్టు- 2025

# ఆంధ్ర ప్రదేశ్ న్యూస్

## పింఛన్దారులకు అండగా కూటమి ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి వెల్లడి**



(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : రాష్ట్రంలో పింఛన్ల పెంపు కూటమి ప్రభుత్వాన్ని దేనిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెలపల్లి భాస్కర్ రెడ్డి అన్నారు శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను ఆయన గూడూరు మున్సిపల్ పరిధిలోని నెల్లటూరు గ్రామంలో నూతనంగా మంజూరైన ఏడిపించెల్లను ఆయన సచివాలయంలో శుక్రవారం పగులు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరము నుండి 2024 సంవత్సరము వరకు అప్పటి అధికారములో ఉన్న వై.సి.పి ప్రభుత్వమూ ఎవ్వరు పురుషులు పించన్లు తీసుకుంటున్నారో వారు మరణిస్తే వారి సతిమనులకు వితంతువు పించన్లు మంజూరు చేయలేదనీ, జూన్ %-% 2024 సంవత్సరమున నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమత్రి గా ప్రమాణ స్వీకారము చేసిన తరువాత నుండి వృద్దులకు మరియు వితంతువులకు యన్.టి.ఆర్ భరోసా పించన్లు రూ 3000/- ఉన్న పించన్లను ఎన్నికలలో చెప్పిన వాగ్దానము ప్రకారము రూ.1000/- పెంచి ఏప్రియల్, మే మరియు జూన్ నెలల నుండి జులై-2025, ఒకటవ తారికున్న ఆ మూడు నెలల పెంచిన మొత్తము మరియు ఈనెల మొత్తము కలిపి రూ.7000/ లు యన్.టి.ఆర్.భరోసా పించన్లు ఇవ్వటం జరిగినది మరియు



వికలాంగులకు జులై, 2025 నుండి రూ.3,000/- పెంచి రూ.6000/- యన్.టి.ఆర్.భరోసా పించన్లు ఇవ్వటము జరిగినది, బెడ్ లో ఉన్న పేషెంట్లకు నెలకు కి రూ.15,000/- చొప్పున యన్.టి.ఆర్.భరోసా పించన్లు ఇచ్చుట జరిగినది మరియు పెన్షన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు ఈ రోజు 01-08-2025 న రూ.4000/- శ్రీయుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు మరియు గూడూరు శాసన సభ్యులు డా// పాశి%శీ% సునీల్ కుమార్ సూచనల మేరకు యన్.టి.ఆర్.భరోసా, వితంతువు పించన్లు పంపిణి చేయుట జరిగినది. కావున పై తెలిపిన యన్.టి.ఆర్.భరోసా పించన్ల పంపిణి కార్యక్రమం గూడూరు మున్సిపల్ పరిధిలోని నెల్లటూరు గ్రామంలో నూతనంగా ఏడిపించెల్లను అందినించడం జరిగిందని భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రాంతములలో ఇచ్చుట జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లటూరు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ శివకుమార్ వెటర్నరీ అసిస్టెంట్ వాత్సల్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## నాయనా మా ఆయస్సు కూడా పోసుకొని మీరు మీ కుటుంబం చల్లగా ఉండాలి

**గురజాల జగన్ మోహన్ కు అవ్వ తాతలు దీవెనలు**

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో అపూర్వ ఆదరణ**

**ప్రతి ఇంటిలో పేరుపేరునా పలకరించిన గురజాల జగన్ మోహన్**



(పెమ్మా మల్లికార్జున) న్యూస్ స్టేట్ బ్యూరో చీఫ్ చిత్తూరు(**అరుణ ప్రభ న్యూస్** ) : చిత్తూరు నియోజక వర్గంలో ప్రజలందరూ కలసి మెలసి ఐక్యతతో ఆనందంగా ఉన్నారని ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరిస్తూ ఆదరిస్తూ అండగా నిలిచిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మా అయస్సు కూడా పోసుకొని నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని అవ్వ తాతలు దీవెనలు ఆశీర్వాదాలు అందించారు.



శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు ప్రతి ఇంటి ముందు హారతులతో అఖండ ఘన స్వాగతం పలికారు. తమ ఇంటికి వచ్చిన పెద్ద కొడుకులా ఆదరించారు. ఒక ఎమ్మెల్యే గా కాకుండా తమ కుటుంబ సభ్యుడుగా వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం కూడా నియోజక వర్గం ప్రజలు ఒక పండుగగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వెంట వెళ్లి అనందాన్ని పంచుకొన్నారు. చిత్తూరు నియోజక వర్గంలో గురజాల జగన్ మోహన్ ఆదరణలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని పిలిస్తే పలికే నాయకుడు ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం పది మందికి మంచి చేయాలనే ఆలోచన సేవా మూర్తి అందరివాడు అంటూ కేరింతలు కొట్టారు. జననీరాజనాలు పలికారు. నియోజక వర్గంలో ఏ సమస్య ఉన్నా నేనున్నాను అంటూ అండగా నిలిచి ఆదుకొంటున్నారనీ వారి దివ్య ఆశీస్సులతో నియోజక వర్గంలో ప్రజలు అభివృద్ధి బాటలో పయనిస్తూ ఆనందంగా ఉన్నారని చెప్పారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత తరలి వచ్చారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీతో పాటు భర్తలు మరణించిన భార్యలకు మరుసటి నెల నుంచి అర్హులైన భార్యలకు స్పౌజ్ పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేసిన మహనీయులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అని కొనియాడుతున్నారు. చిత్తూరు నియోజక వర్గంలో కొత్తగా స్పౌజ్ పెన్షన్లు 600 మంజూరు చేయించారని మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ మీరు చూపుతున్న ఆదరణ అభిమానం మాటల్లో చెప్పలేనిది ఎప్పటికీ మరచిపోలేను అని మీకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మీరు చూపిన ఆదరణ అభిమానం మీకు రుణపడి ఉంటాను అని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ పతకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు . నియోజక వర్గంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు జేజేలు పలుకుతూ కర్పూర హారతి ఇచ్చి ఘన స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు సత్కరించారు. రాష్ట్రంలో ప్రజా అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ప్రజాదరణ పొందిన నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ప్రజల కోసం ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా సంక్షేమం కోసం నాయకుడు పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకుడు మన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుతూ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత ప్రజలందరూ కలసి వచ్చి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు జేజేలు పలుకుతూ అండగా నిలిచి ఆదరిస్తున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు



చౌడేపల్లి ఆగస్టు 1( అరుణ ప్రభ న్యూస్ ) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తిగాయాలైన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది బాధితుని కథనం మేరకు... మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలకు చెందిన ఉత్తరాది రమణ గ్రామానికి సమీపంలోని సచివాలయం వద్దకు తన ద్విచక్ర వాహనం పై బయలుదేరాడు జంగాలపల్లి క్రాస్ వద్ద స్కూటర్ అదుపుతప్పి రమణకు తీవ్ర గాయాలయ్యాయి గాయపడ్డ అతన్ని 108 సేవలు ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు

## లోకమాతకు రాహుకాల అభిషేకం



**'అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

చౌడేపల్లి ఆగస్టు 1 (అరుణ ప్రభ న్యూస్) : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం పలు కార్యక్రమాలు జరిగాయి శ్రావణమాసం కావడంతో అందులోనూ రాహుకాల అభిషేక సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఉదయాన్నే అమ్మవారికి విశేషం అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అభిషేకాలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి ఆలయం సమీపంలోని పాత కళ్యాణ కట్ట వద్ద ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం స్వయంగా అన్నదాన శిబిరంలో భోజనాలను భక్తులకు వడ్డించి అన్నప్రసాద నాణ్యత గురించి భక్తులను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సౌకర్యాలను సమకూర్చారు

## పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి లోకేష్

**ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను తెలియజేయడంలో నారా లోకేష్ సఫలం**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

(పెమ్మా మల్లికార్జున) న్యూస్ స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి (**అరుణ ప్రభ న్యూస్** ) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటనలో మంత్రి లోకేష్ కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు అఖండ ఘన స్వాగతం పలికి ఆత్మీయ వీడ్కోలు పలికారనీ ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజా సేవకుడు జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాన్ని చెరిపేసి వారిలో నమ్మకాన్ని నింపేందుకు మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. కనీవినీ ఎరుగనిరీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఎపి బ్రాండ్ ఇమేజ్ ను ఇనుమడింపజేసిన ఘనత గొప్పదనం ఒక్క నారా లోకేష్ గారికి దక్కిందని గురజాల జగన్ మోహన్ అన్నారు. నాలుగురోజుల పర్యటనలో సిఎంతో కొన్ని, విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జి టు జి (గవర్నమెంటు టు గవర్నమెంట్) సమావేశాలు 6, 4 రౌండ్ టేబుల్ సమావేశాలు, 4సైట్ విజిట్లు, రోడ్ షో/డయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35 కార్యక్రమాలకు లోకేష్ హాజరయ్యి ప్రపంచ చరిత్ర సృష్టించిన ఏకైక మంత్రిగా నారా లోకేష్ గుర్తింపు తెచ్చుకొన్న ప్రజాదరణ పొందిన యువనేత అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కొనియాడారు.




ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సామాన్య తెలుగు ప్రవాసభారతీయుడి మొదలు... ఆ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం వరకు అపూర్వ స్వాగతం లభించింది. ఎపిఎన్ఆర్ టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఎపి బ్రాండ్ ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేష్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చిందనీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. యువనేత పర్యటనలో ఎయిర్ బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవిపి సెమి, క్యాపిటా ల్యాండ్, ఎబీమ్ కన్సల్టింగ్, డిటిడిఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ ఫలవంతమైన చర్చలు జరిపారనీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల స్థాపను నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఎపిలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేష్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మాట ఇవ్వడం యువనేత నారా లోకేష్ గారి పాలనా దక్షతకు నిదర్శనం అని గురజాల జగన్ మోహన్ అన్నారు.ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ ఎపి-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్ లో మంత్రి లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపిందనీ ప్రముఖ పారిశ్రామికవేత్త జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు

## అన్నా కాంటీన్లో నాణ్యతప్రామాణాలు గల ఆహారాన్ని అందించాలి :జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా :అరుణ ప్రభ న్యూస్ ) : పేద, ధనిక తేడా లేకుండా అందరి ఆకలితీర్చే అక్షయ పాత్ర అన్నా క్యాంటీన్ లు నాణ్యత ప్రమా ణాలుగల ఆహారాన్ని సమ యపాలన పాటిస్తూ అందిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ముమ్మిడివరంలో అన్నా క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన అల్పాహారం కోసం క్యాంటీన్కు వచ్చిన వారితో మాట్లాడి క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా?, ఆహార పదా ర్థాల నాణ్యత ఎలా ఉంది?. ఏమైనా ఫిర్యాదులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. భోజనం భుజించడానికి వచ్చిన వారు క్యాంటీన్లో ఇంట్లో కన్నా అద్భుతంగా తయారుచేసి అందించడం జరుగుతుందని సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థా లను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు తాగు నీరు అందించే ఏర్పాట్లను చేతులు కడుక్కునే ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశు భ్రంగా ఉండాలని, అపరిశుభ్రత అనేది మచ్చు కైనా కనిపించ కూడదని ఆదేశించారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదన్నారు. క్యాంటీన్ లో అవస రమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యే కంగా అధికారులకు బాధ్యతలు




అప్పగించడం జరిగింద న్నారు. ఆహార నాణ్యతపై అధికశాతం మంది సంతృప్తి చెందే విధంగా క్యాంటీన్ నిర్వహణ ఉండాలని ఆదేశించారు అంతంత మాత్రమే ఆదాయం ఉండి పెద్దగా ఆర్థిక స్తోమత లేని వర్గాలంతా అన్న క్యాంటీ ల్లనే ఆశ్ర యించి ఆకలి తీర్చుకుంటున్నారన్నారు. వీరే కాదు పొట్టకూటి కోసం పల్లెల నుంచి వచ్చే రోజువారీ కూలీలు. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడే ఆటో డ్రైవర్లు, ప్రైవేటు ఉద్యోగులు ఇతరులకు అన్న క్యాంటీన్లే ఆకలి తీరుస్తున్నాయ న్నారు. అల్పాహారమైనా, భోజన మైన రూ.5 లకే అందిస్తుందన్నారు.రోడ్డు పక్క బండి వద్ద టీ తాగాలన్నా రూ .10కి తక్కువ తీసుకోవడం లేదని. అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహార మైన. మధ్యాహ్నం, రాత్రికి భోజనమైన రూ.5 కే ఇస్తున్నారన్నారు నాణ్య మైన ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ దొరకదన్నారు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువు కొనే విద్యా ర్థులకూ రూ.15 కే మూడు పూటలా కడుపు నింపు తోందన్నారు ఆహార నాణ్యత పై అధిక శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారనీ. పరిశుభ్రత, నాణ్యతపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారన్నారు నిరాశ్రయులు, పూట గడవ ని నిరుపేదలు చిరు వ్యాపారులు వైద్య పరీక్షలు, చికిత్సల నిమి త్తం ఆసుపత్రులకు వచ్చే వారు వాటినే ఆశ్రయిస్తున్నారన్నారు భోజనం ప్లేట్లలో అరిటాకులు వేసి వడ్డించేలా చర్యలు తీసుకో వాలని కమిషనర్ రవివర్మకు సూచించారు హొటళ్లకు వెళ్తే అల్పాహారం రూ.50, భోజనం రూ.120కి తక్కువ లేదనీ ఆ రేట్లు చూస్తేనే వారి గుండె గుభిల్లు మంటోందనీ అదే ఇక్కడైతే రూ.5, చాలక పోతే రూ.5 ఇచ్చి మరో టోకెన్ తీసుకొని వచ్చునని ఒక్క సారైనా అన్న క్యాంటీ న్లో తిందాం అనే ఆసక్తితో వస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ,టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్ బాబు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బంది కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రెస్ స్టిక్కర్ లు-నకిలీ విలేఖరులకు చెక్

**ప్రింట్ %ం%ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నమంటూ**

**చలమణి నకిలీ విలేకరులకు చెక్లి**

**నూతన వ్యవస్థ కు శ్రీకారం చుట్టిన తిరుపతిజిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్లి**

**ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నట్లు చెప్పుకొస్తున్న నకిలీల నుండి ఇబ్బందిపడుతున్న అసలైన మీడియా ప్రతినిధులులి**

**ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కు క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లను రూపొందించిన జిల్లా ఎస్పీలి**

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తేపేరు, పని చేస్తున్నా సంస్థ పేరు,డెసిగ్నేషన్, ప్రభుత్వ గుర్తింపుతో కలెక్టర్ ఇచ్చిన అక్రిడేషన్ నెంబర్ వస్తుందిలి**

**స్టిక్కర్లు ఇవ్వడం వలన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మంటూ చెప్పుకుని తిరుగుతున్న నకిలీ విలేఖరుల బాగోతం బట్ట బయలులి**

**ప్రింట్ %ం%ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకుక్యూఆర్ కోడ్స్ స్టిక్కర్లు అందజేసిన ఎస్పీలి**

**తిరుపతిజిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ కు కృతజ్ఞతలు:జర్నలిస్ట్ సంఘాలులి**

(ఐ శివ ప్రసాద్) గూడూరు,( అరుణ ప్రభ న్యూస్) : . తిరుపతి జిల్లా లో రాజ్యమేలుతున్న నకిలీ జర్నలిజం! అక్షరం ముక్కరాని వారికీ 'రిపోర్టర్' ట్యాగ్ %-% విలువలతో కూడిన జర్నలిజం జాడ ఎక్కడ? ఇప్పటి జర్నలిజం రంగం వింత దశకు చేరింది. 5 వ తరగతి కూడా పూర్తిచేయని, విలక్షణంగా అక్షరమాత్రం తెలియని కొందరు వ్యక్తులు 'రిపోర్టర్' అనిపించుకుంటూ, విలేకరితనాన్ని నాసిరకంగా మార్చేస్తున్నారు. అసలు సమస్యలపై రాయడం దేవుడెరుగు, ఒక మ్యాటర్ కరెక్ట్గా రాయలేని స్థితిలో ఉన్నవారు ఇప్పటికీ పులిస్టాప్లు కూడా పెట్టలేరు. అయినా వారు జర్నలిస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఒక్క పేపర్లో ఏదో ఒక చిన్న న్యూస్ వచ్చిందని పట్టుకొని, స్థానిక అధికారుల దగ్గర లేదా వ్యాపారులపై వత్తిడి తేవడం, కొన్ని సందర్భాల్లో వసూళ్లకు పాల్పడటం వంటి దురాచారాలు వెలుగులోకి వస్తున్నాయి. నిజంగా కాలాన్ని సాక్షిగా తీసుకొని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాల్సిన పాత్ర కలం, ఇప్పుడు కొందరి చేతుల్లో నష్టానికి గురవుతోంది. అంతేగాక, నకిలీ ఐడీ కార్డులు, ఫేక్ న్యూస్ పోర్టల్స్, వాట్సాప్ ఫార్వార్డులతోనే మీడియా ప్రతినిధులమని డొక్కాలు వేసే వారి



సంఖ్య పెరిగిపోతోంది. వీరి వలన నిజమైన విలువలతో కూడిన జర్నలిజానికి పెద్ద దెబ్బ తగులుతోంది. ప్రజల్లో మీడియాపై నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. నకిలీలను అరికట్టే చర్యలు ఏవీ? నిజమైన విలేకరులను కాపాడేందుకు, నకిలీ జర్నలిస్టులను అరికట్టేందుకు ప్రభుత్వం, మీడియా హౌసులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలి. జిల్లా సమాచార శాఖలు మీడియా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలి. ఐడీ కార్డుల వెనుక నకిలీ డిజైన్లను గుర్తించి, అనధికారిక వ్యక్తులు జర్నలిస్టులుగా వ్యవహరించకుండా కఠిన చట్టాలు తీసుకురావాలి. అలాగే, స్థానిక జర్నలిస్టు సంఘాలు కూడా తమ సభ్యులను గుర్తించడానికి సిస్టమాటిక్ వెరిఫికేషన్ మెకానిజాన్ని ఏర్పాటు చేయాలి. జర్నలిజం అనేది నమ్మకంతో కూడిన ప్రజాసేవ. అది వృత్తిగా స్వీకరించిన వారు బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నకిలీల దురాగతాలకు చెక్ పెట్టే సమయం ఆసన్నమైంది. ప్రభుత్వ ఆఫీస్ అధికారులు గాని,రాజకీయ నాయకులు గాని జర జాగ్రత్తగా ఆలోచించి పరిశీలించి మీకు తెలియని విలేకరులు ఎవరైన మిమ్మల్ని బెదిరించినా లేదా ఇంటర్యూ అడిగినా ప్రభుత్వం జారీ చేసిన అక్రిడేషన్ కార్డులను కాని సంస్థ గుర్తింపు కార్డులు అడగండి . యూట్యూబ్ చానల్ పేరుతో బెదిరింపులు,అక్రమ వసూళ్లు కు పాల్పడుతుంటే దగ్గరలో ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వండి. సెల్ పోన్ ఉన్న ప్రతి ఒక్కరూ జర్నలిస్ట్ సెల్ పోన్ ఉన్న ప్రతి ఒక్కరూ జర్నలిస్ట్ కాదు వారు ఓన్లీ షోషల్ మీడియా లో పెట్టుకొనేందుకే ఉపయెగపడతారు . ఈ మధ్య కాలంలో జర్నలిస్టుల ముసుగులో పుట్టగొడుగుల్లా యూట్యూబ్ చానల్స్ పెట్టి జర్నలిస్టులా చలామణి అవుతున్నారు. వీరి ఆగడాలతో నిజమైన జర్నలిస్టుల కు కూడా సమాజంలో చెడ్డపేరు వస్తుంది కనుక నిజమైన జర్నలిస్టులందరూ ఏకంకండి . మనతోపాటు మీడియా సమావేశాలకు యూట్యూబ్ చానల్ పేరుతో చలామణి అవుతున్న నకిలీ విలేకరులు వస్తే ఆ సమావేశాలను బాయ్ కాట్ చేయండి.




నకిలీ విలేకరుల బెడద నుండి కాపాడిన జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు

ఈ నకిలీ విలేకరుల బెడద నుండి కాపాడాలనీ తిరుపతి నగరం లోని లిప్రింట్ %ం%ఎలక్ట్రానిక్ మీడియా సంఘాలు తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు దృష్టికి తెలుకెళ్లడంతో స్పందించిన ఎస్పీవి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ యుద్ధ ప్రాతిపదికనప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్



స్టిక్కర్లు తయారు చేయించారు. శుక్రవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం లోజిల్లా వ్యాప్తంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రెస్ స్టిక్కర్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రింటింగ్ ప్రెస్ వాళ్లు మీడియా ప్రతినిధులకు కాని వాళ్ళు అనేకమంది మీడియాలో పనిచేస్తున్నమంటూ చలమణి అవుతున్నారనీ తెలిపారు. నకిలీ విలేకరుల వల్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వాళ్లు ఇబ్బందికరంగా ఉంటుందని మీడియా ప్రతినిధులు చెప్పడం జరిగిందన్నారు.వారి అభ్యర్థులను దృష్టిలో పెట్టుకుని పది రోజులపాటు మా సిబ్బంది శ్రమించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు తయారు చేశారన్నారు. ఈ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కు క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లను ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మీ పేరు, మీరు పని చేస్తున్నా సంస్థ పేరు, మీ డెసిగ్నేషన్, ప్రభుత్వ గుర్తింపుతో కలెక్టర్ గారు ఇచ్చిన అక్రిడేషన్ నెంబర్ వస్తుందన్నారు. ఈ స్టిక్కర్లు ఇవ్వడం వలన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మంటూ చెప్పుకుని తిరుగుతున్న నకిలీ విలేఖరులు బయట పడతారన్నారు.మా పోలీస్ సిబ్బంది కూడా క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు చూసిన వెంటనే మిమ్మల్ని ఎవరూ అపరన్నారు. పోలీసు వారికి అనుమానం వస్తే మీ వాహనం మీద ఉన్న క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు స్కాన్ చేస్తారన్నారు. నకిలీ క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు అని తెలిస్తే... చట్టపరమైన చర్యలు తప్పవన్నారు .ఈ క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు పోలీసు వారి అనుమతి లేకుండా ఎవరన్నా తయారుచేసిన అలాంటి వారి పైన చర్యలు తీసుకుంటామన్నారు

**జిల్లా ఎస్పీ కీ కృతజ్ఞతలు: మీడియా ప్రతినిధులు**


తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., మీడియా ప్రతినిధుల అభ్యర్ధనను మన్నించి క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు తిరుపతి లో ఇవ్వటం చాలా సంతోషంగాఉందన్నారు.దీనివలన నకిలీ ప్రెస్ వాళ్ళు పని చేసే ప్రెస్ వాళ్లకు మధ్య తేడా తెలుస్తుందన్నారు.

# మండలంలో 95 శాతం పింఛన్లు పంపిణీ

**చౌడేపల్లి ఆగస్టు 1( అరుణ ప్రభ న్యూస్ ) : మండలంలో 95 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో లీలా మాధవి తెలిపారు మండల వ్యాప్తంగా గల 15 సచివాలయ కేంద్రాల పరిధిలో అధికారులందరూ ఉదయం నుంచి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు మండలానికి నూతనంగా 95 వితంతు పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో తెలిపారు.**



# తోక తిప్పితే కట్ చేస్తా.. సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్..



**అమరావతి,:** జమ్మలమడుగు అభివృద్ధిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సీఎం చంద్రబాబు నాయుడు. పేదల సేవలో తాను ఉండాలని సింగపూర్ కార్యక్రమాన్ని ముగించుకుని వచ్చినట్టు తెలిపారు. తాజాగా కడపలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 64 లక్షల మందికి 33 వేల కోట్ల రూపాయలు డైరెక్ట్ గా పేదలకు ఇస్తున్నామని చెప్పారు. ఒక నెలలో పెన్షన్ తీసుకోకపోతే రెండో నెలలో పెన్షన్ ఎగ్గొట్టేవారు.. ఒక నెలలో తీసుకోకపోతే రెండో నెలలో ఇస్తాం. రెండు నెలలు లేకపోయినా మూడవ నెలలో ఇస్తామని వెల్లడించారు. పెన్షన్ల పంపిణీలో టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం.. పెన్షన్ల పంపిణీ ఇష్టానుసారంగా జరుగుతూ ఉంటాయని తెలిపారు. ఎక్కడ పెన్షన్ పంపిణీ చేశారో తెలుసుకునే యంత్రాంగాన్ని పెట్టామన్నారు.. పెన్షన్ల పంపిణీలో లంచాలు అడిగారా అని ఆరా తీస్తున్నామన్నారు.. పెన్షన్లు ఉద్యోగులు పేదలకు గౌరవప్రదంగా ఇవ్వాలి 89 శాతం పెన్షన్లు బాధితుల ఇళ్ల వద్ద ఇచ్చామని వెల్లడించారు వివేకానంద రెడ్డి గుండెపోటుతో చనిపోయాడని టీవీలో చూశా అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మధ్యాహ్నానికి మళ్లీ మాట మార్చారని.. తెల్లవారేసరికి నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టారన్నారు.. నెల్లూరుకు వెళితే తప్పులేదు. ఓ మహిళను ఇష్టానుసారంగా నోరు పారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఆయనను రెచ్చగొట్టారన్నారు ఇలాంటి దుర్మార్గులు రాజకీయాల్లో ఉండాలా? అని ఆడబిడ్డలను అడిగారు. తమ పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే ఖండించాలని.. కట్టడి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అప్పుడే అందరూ భయపడతారన్నారు. "నిన్న నెల్లూరుకు వెళితే, బంగారుపాలెంలో వచ్చిన జనం విజువల్స్ చూపించారు. తోక తిప్పితే తోక కట్ చేస్తా.. మంచిగా తిరిగితే నాకు అభ్యంతరం లేదు.. మభ్యపెట్టి ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే ఊరుకోం.. తోక తిప్పిన వారిపై నేరుగా కేసులు పెడతారు." అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# భారత్‌కు 25 శాతం టారిఫ్.. పాకిస్తాన్‌కు మాత్రం ఊరట..



**న్యూఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ప్రపంచదేశాలను హడలెత్తిస్తున్నాడు. ఇప్పటికే భారత్ సహా పలు ప్రపంచ దేశాలపై భారీ సుంకాలు విధించాడు. భారత్ ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉంటే, తాజాగా ట్రంప్ అధిక సుంకాలను విధిస్తూ ట్రంప్ కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం చేశాడు. 69 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై 10 శాతం నుంచి 41 శాతానికి పెరిగిన ఈ వాణిజ్య సుంకాలు ఏడు రోజుల్లో అమలులోకి రానున్నాయి. సిరియాపై 41 శాతం, కెనడా నుండి అనేక వస్తువులపై 35 శాతం, బ్రెజిల్‌కు 50 శాతం, భారతదేశానికి 25 శాతం, తైవాన్‌కు 20 శాతం, స్విట్జర్లాండ్‌కు 39 శాతం వరకు సుంకాలు ఉన్నాయి. మరోవైపు పాకిస్తాన్ దిగుమతులపై సుంకాలను 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గించడం కొసమెరుపు. మరికొంత మంది వాణిజ్య భాగస్వాములతో ఒప్పందాలు చర్చల స్థాయిలో ఉన్నాయని ట్రంప్ పరిపాలన అధికారులు చెబుతున్నారు. పరస్పర సుంకాలు అమలులోకి రావడానికి సిద్ధంగా ఉన్నందును మరిన్ని వాణిజ్య ఒప్పందాలు ప్రకటించాల్సి ఉందని వారు చెప్పారు. అమెరికా ప్రకారం, ఉత్తర అమెరికా వాణిజ్య ఒప్పందంలోకి వచ్చే కెనడియన్, మెక్సికన్ వస్తువులకు మినహాయింపులు అమలులో ఉన్నాయి. లాటిన్ అమెరికాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న బ్రెజిల్‌పై 50 శాతం సుంకాలను విధించారు. భారతదేశంలోని అగ్రికల్చర్ సెక్టార్‌లోకి అమెరికాను అనుమతించే విషయంలో భారత్ అడ్డు చెప్పింది. దీంతో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు చెప్పారు. రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలు చేయడంపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మరోవైపు, అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది.




# యునెస్కోకు వెన్నుపోటు





'సంస్కృతి అనే పదం విన్నప్పుడల్లా నా చేయి తుపాకీ కోసం వెదుకుతుంది' అని జర్మన్ నాటక రచయిత, కవి హెన్స్ జాట్ విరచిత నాటకంలోని పాత్ర అంటుంది. హెన్స్ తొమ్మిది దశాబ్దాల క్రితమే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వంటి అధినేతను ఊహించారా అనిపించేలా ఆయన వరస నిర్ణయాలుంటున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్‌తో యునెస్కో నుంచి తప్పుకుంటున్నట్టు చేసిన తాజా ప్రకటన ఆ కోవలోనిదే. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ శాంతిని సాధించాలన్న లక్ష్యంలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఛత్రఛాయలో ఏర్పడిన అనేకానేక సంస్థల్లో యునెస్కో ఒకటి. విద్య, శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి అంశాల్లో ప్రపంచ దేశాల పరస్పర సహకారం కోసం ఆ సంస్థ ఆవిర్భవించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి, ప్యారిస్ ఒడంబడిక వగైరాల నుంచి ఇప్పటికే అమెరికా తప్పుకుంది. ట్రంప్ ఏలుబడి మొదలయ్యాక దేశంలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం వంటి అంతర్జాతీయ కీర్తిప్రతిష్ఠలు కలిగిన అగ్రశ్రేణి విద్యాసంస్థకే దిక్కు లేదు గనుక యునెస్కో నుంచి అది తప్పుకోవటం ఆశ్చర్యం కలిగించదు. ట్రంప్ గత ఏలుబడిలో కూడా 2017లో యునెస్కో నుంచి ఆ దేశం నిష్క్రమించింది. అసలు యునెస్కో పుట్టినప్పటి నుంచీ దానితో అమెరికాకు పేచీయే. అక్కడ ఎవరున్నారన్నదాంతో నిమిత్తం లేదు. ప్రపంచంలో గిట్టని ప్రభుత్వాలను కుట్రపూరితంగా కూలదోస్తూ, దారికి రాని దేశాలపై సొంతంగా ఆంక్షలు విధిస్తూ తననే అందరూ అనుసరించాలంటూ ఒత్తిళ్లు తెచ్చే దేశానికి సంస్కృతితో ఏం పని? నిరాయుధ పాలస్తీనియన్ల ఊచకోతకు పాల్పడుతూ, ఆకలితో మాడ్చి చంపుతూ వీరంగం వేస్తున్న ఇజ్రాయెల్‌ను పల్లెత్తు మాట అనకుండా... భారత్-పాక్‌లను బెదిరించి యుద్ధం ఆపానని గప్పాలు పోయే ప్రభుత్వానికి విద్యాసంస్థల విలువ, శాస్త్ర విజ్ఞానం అవసరం తెలిసేదెలా? రోనాల్డ్ రీగన్ ఏలుబడిలో 1983లో తొలిసారి యునెస్కో నుంచి ఆ దేశం తప్పుకుంది. ప్రతి అంశాన్నీ యునెస్కో రాజకీయమయం చేస్తున్నదని, పాశ్చాత్య ప్రపంచానికి అది బద్ధ వ్యతిరేకి అని ఆరోపించింది. అటుపై జార్జి డబ్ల్యూ బుష్ వచ్చాక సంస్థ సంస్కరణలు సంతృప్తి కలిగించాయంటూ 2003లో తిరిగి చేరింది. రీగన్, జార్జి బుష్‌లిద్దరూ రిపబ్లికన్లు. డెమాక్రాటిక్ పార్టీ నుంచి అధ్యక్షుడైన బరాక్ ఒబామాకు సైతం యునెస్కో కంటగింపే అయింది. ఐక్యరాజ్యసమితి సభ్య దేశంగా అమెరికా ఇంకా లాంఛనంగా గుర్తించని పాలస్తీనాను యునెస్కోలో చేర్చుకోవటంపై ఆయన గారు ఆగ్రహించి ఆ సంస్థకు చెల్లించాల్సిన విరాళాన్ని నిలిపేశారు.

2023లో బైడెన్ హయాంలో తిరిగిఅందులో చేరినా 60 లక్షల డాలర్ల పైగా బకాయిల్ని చెల్లించనే లేదు. చిత్రమేమంటే బకాయి భారాన్నీ, ఇజ్రాయెల్‌ను దోషిగా చూపుతున్నారని కారణాన్నీ చూపించి ట్రంప్ తన తొలి ఏలు బడిలో దాన్నుంచి తప్పుకున్నారు. ట్రంప్‌కు ముందున్న అధ్యక్షులు నేరుగా చెప్పటానికి మొహ మాటపడ్డారు గానీ...ఇజ్రాయెల్‌ను పల్లెత్తు మాటన్నా, దాని ప్రయోజనాలకు కించిత్తు విఘాతం కలిగినా అమెరికా సహించలేదు. అలాచేస్తే యూదు వ్యతిరేకతగా పరిగణిస్తుంది. హిట్లర్‌హయాంలో యూదుల్ని ఊచకోత కోసిన వైనంపై బహువిధ మాధ్యమాల ద్వారా చైతన్యం కలిగిస్తున్న యునెస్కోపై యూదు వ్యతిరేక ముద్రేయటం అమెరికాకే చెల్లింది. పురావస్తు సంపద సమస్త మానవాళికీ చెందుతుందని, ఆ వారసత్వ సంపదను అపురూపంగా భావించి పరిరక్షించటం మనందరి కర్తవ్యమని 1945లో ఆవిర్భవించినప్పుడే యునెస్కో ప్రకటించింది. 200 దేశాలకు సభ్యత్వం, మరో 12 దేశాలకు సహ సభ్యత్వమిచ్చి 170 దేశాల్లోవున్న 1,248 చరిత్రాత్మక స్థలాలను సంరక్షించటానికి అది కృషి చేస్తోంది. ఇరాక్‌లోని యూఫ్రటీస్ నదీతీరంలో నిర్మితమైన నాలుగువేల ఏళ్లనాటి బాబిలాన్ నగరం, ఈజిప్టులోని క్రీ.పూ. 13 శతాబ్దంలో నిర్మించిన అబూసింబెల్ సూర్య దేవాలయం, బిహార్‌లోని క్రీ.పూ. మూడో శతాబ్దంనాటి నలందా విశ్వవిద్యా లయ ఆనవాళ్లు, ప్రస్తుత మెక్సికో, గ్వాటెమాలా, ఎల్‌సాల్వెడార్ ప్రాంతాల్లో వ్యాపించిన క్రీ.పూ. 2000నాటి మయన్‌ల సంస్కృతి, తొమ్మిదో శతాబ్దంలో యశోధరపురంగా వెలిగిన ఆంకోర్‌వాట్ లోని అపురూప దేవాలయాలు, ఇంకా... మన తాజ్‌మహల్, తెలంగాణలోని రామప్ప దేవాలయం తదితరాలు అందులో ఉన్నాయి. వాటిలో అమెరికాకు సంబంధించిన చారిత్రక స్థలాలే 26. ఈ వారసత్వ సంపద పరిరక్షణకు నిధులు వెచ్చించటం, ఆ పరిరక్షణకు తోడ్పడే ఉపకరణాల అభివృద్ధి, లోతైన పరిశోధన, వాటికి సంబంధించిన కచ్చితమైన శాస్త్రీయ ఆధారాల సేకరణ, ప్రమా ణాలు నిర్దేశించటం వగైరాలు యునెస్కో పనుల్లో అంతర్భాగం. ఇవే కాదు... జీవవైవిధ్య పరిరక్షణ, ప్రామాణిక విద్యనందించటం, అంతరిస్తున్న మాతృభాషలను బతికించటానికి అనువైన చర్యలు తీసుకోవటం, మన దేశంతో సహా ప్రపంచంలో అనేకచోట్ల అణగారిన వర్గాల్లో నైపుణ్యాభివృద్ధివంటివి, అందుకు కృత్రిమ మేధ సాయం తీసుకోవటం యునెస్కో చేపట్టిన పనుల్లో కొన్ని. రేపు అమెరికాతో పాటు దాని మిత్ర దేశాలూ యునెస్కో నుంచి వైదొలగవచ్చు. విరాళాలు ఆగి సంస్థ నిర్వాహణ సంక్షోభంలో పడినా పడొచ్చు. సిబ్బందిని తగ్గించాల్సిరావొచ్చు. ప్రాచీన సంపద పరిరక్షణలో సమస్యలు తలెత్తవచ్చు. రేపటి తరాల భవిష్యత్తుకై కృషిచేస్తున్న సంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో పడటం విచారకరం. ఈ లోటు పూడ్చేందుకు చైనా సాయం అందిస్తామంటోంది. కొందరు నేతల మూర?త్వం కారణంగా యునెస్కో వంటి సంస్థలు కనుమరుగు కాకుండా కాపాడుకోవటం ప్రపంచ పౌరులందరూ బాధ్యతగా భావించినప్పుడే ఇలాంటి బెదిరింపుల బెడద విరగడవుతుంది.

# రైతుకు మద్దతేది?

అందరికీ అన్నం పెట్టేవాడే రైతు. ఇప్పుడు ఆ రైతే కనపడని స్థితికి ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయి. అతివృష్టి, అనావృష్టిలతో యుద్ధం చేస్తూ నాగలి పట్టిన రైతన్నకు పాలకులు తోడ్పాటు ఏ రకంగానూ ఉండటం లేదు. ప్రత్యామ్నాయ పనులతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారు తప్ప వ్యవసాయంపైనే ఆధారపడాలంటే చావే శరణ్యమన్న ఆలోచనకు పురికొల్పే విధానాలు ఎక్కువయ్యాయి. శక్తినంతా ధారపోసి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న రైతుది తప్పా?.. 'అదంతా మాకు సంబంధం లేదు మేం ప్రకటించిన మద్దతు ధరతో పంటలు అమ్ముకోండి, లేకపోతే మీ చావు మీరు చావండి' అంటున్న కేంద్ర ప్రభుత్వానిదా?. అలాగయితే, నేను రూ. 500 కోట్లు పెట్టి సినిమా తీశాను, టికెట్ ధర పెంచకుంటే లాభాలు రావు అని నిర్మాత చెప్పగానే, అనుమతి ఇస్తున్నవి ప్రభుత్వాలు. ఒక రైతు ఎకరాకు రూ.యాభై వేల పెట్టుబడి పెడితే నష్టం వస్తున్నదని.. క్వింటాల్‌కు వంద రూపాయలు పెంచమంటే ఎందుకు పెంచడం లేదు? దీనికి సమాధానం చెప్పాలి. కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైస్ (సీఏసీపీ) నివేదిక ఆధారంగా జరిగిన ఒక అధ్యయనంలో 2013-24 మధ్య దేశ వ్యాప్తంగా పది ప్రధాన పంటల్లో మొక్కజొన్న, వేరుశనగ, ఇతర కొన్ని వాణిజ్య పంటలు మినహా మిగిలిన వేటిలోనూ ద్రవ్యోల్బణానికి తగినట్టు రైతుల ఆదాయం పెరగలేదని నిగ్గుతేల్చింది. పదకొండేండ్ల మోడీ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు రైతులు బాగుపడేందుకు చేసింది శూన్యం. ప్రధానమంత్రి సమ్మాన్ నిధి కింద ఏడాదికి ఆరు వేల రూపాయలు అందించింది. అందులోనూ కొంతమంది రైతులకే. ఆ తర్వాత అనేక కొర్రీలు పెట్టి దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులను పథకానికి దూరం చేసింది. పంట పండించేందుకు చేసిన అప్పును తిరిగి చెల్లించడం కోసమే ఏడాదంతా రైతు కష్టపడుతున్నారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా పంటలు బాగా పండినా పేద, మధ్య తరగతి రైతుల్లో ఒక్క రైతూ తన సంపాదనలో కుటుంబ సభ్యుల పేర కనీసం పదివేల రూపాయలు కూడా డిపాజిట్ చేసుకోలేదు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలు వెల్లడించినవే. మెజారిటీ రైతులు పంట రుణాలు, ప్రయివేటు అప్పులు తీర్చడానికే సరిపోతోంది. కానీ ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారతదేశం ఎదిగిందని, ఇది తమ పాలనకు నిదర్శనమని పాలకులు




చెప్పుకోవడంలో అర్థమేముంది? సాగుకాలం మొదలైన నాటినుంచి రైతులకు అడుగడుగునా గండాలే. విత్తిన గింజలు మొలకెత్తడం ఒకెత్తయితే.. మొలకెత్తిన పైరును చీడపీడల నుంచి కాపాడుకోవడం.. పంట తీయడం మరో ఎత్తు. ప్రకృతి విపత్తుల నుంచి దాటి సమృద్ధిగా దిగుబడులు వచ్చినా.. చివరిలో పంటను అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకురాగా ధరలు పాతాళానికి పడిపోవడం. ఇలా ఎన్నో కష్టానష్టాలకోర్చి పంటలు సాగు చేసినా అంతిమంగా మిగిలేది అప్పులు,తిప్పలు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు(నాబార్డు) సర్వే ప్రకారం 2016-17లో గ్రామీణ వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ ఆదాయం రూ.8,931 మాత్రమే. 2021-22 నాటికి అది 13,669కి పెరిగింది. అందులో



సాగుద్వారా సమకూరేది చాలా తక్కువే. వాస్తవానికి గతంలో ప్రధానమంత్రి మోడీ 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించారు. అదే లక్ష్యమైతే ఆ లెక్కన చూసినప్పుడు రూ.17,882 పెరగాలి. పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు ఏడాది పాటు ఆ డబ్బులు ఎలా సరిపోతాయో పాలకులే సెలవివ్వాలి. రెట్టింపు ఆదాయం ఎలా సమకూరుస్తామన్నది ప్రభుత్వంలో ఉన్నవారే చెప్పలేక మౌనంగా ఉండిపోయారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు విధానాల రూపకల్పనలో కేంద్రం బిజీగా ఉంది తప్ప.. రైతుకు వెన్నుదన్నుగా ఉండేందుకు ఏ మాత్రం ఆలోచనలు చేయడం లేదు. తమది రైతు ప్రభుత్వమని గతంలో ఊరేగిన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, రైతు రాబడులకు భరోసా ఇస్తామన్న ప్రస్తుత బీజేపీ హయాంలోని మోడీ ప్రభుత్వం గానీ స్వామినాథన్ సిఫార్సులను అమలుచేయకుండా మోసం చేశాయి. ఇప్పటికే 66 దేశాలు, అంటే ప్రపంచ జనాభాలో పదహారు శాతం ఆహార దిగుమతులపైనే ఆధారపడి బతుకుతున్నాయి. ఆ దుస్థితి మనకు రాకూడదంటే ఇప్పటికైనా పాలకులు ఉత్త మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టాలని ఒక మహాకవి చెప్పిన సారాన్ని గుర్తుపెట్టు కుంటే బాగుంటుంది. రైతుకు ఆదాయ హామీతో పాటు మార్కెటింగ్, నిల్వ కేంద్రాలు, విత్తన నాణ్యత, జల వ్యవస్థలను కల్పించాలి. కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేసేందుకు పూనుకోవాలి. అప్పుడే రైతు వెన్నెముక నిలబడుతుంది.

# ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయడమే ఏకైక మార్గం!



ఇజ్రాయెల్ సైనికులు జరిపిన కాల్పుల్లో 875 సాధారణ మంది పౌరులు మరణించారని ఐక్యరాజ్య సమితి నివేదించింది. అంతేకాకుండా సుమారు 19 లక్షల మంది నిర్వాసితులుగా మారారు. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని, మానవతా సహాయాన్ని అనుమతించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఇటీవల 28 దేశాలు నిర్ణయించాయి.

గాజాలో ఇజ్రాయెల్ సామూహిక నరమేధానికి పాల్పడుతున్నది. ఒకజాతి మొత్తాన్ని సంహరించేలా చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా రోజుకు వందలాది మందిని హత్య చేస్తున్నది. మానవతా సహాయం, ఆహారం, వైద్య కోసం ఎదురుచూస్తున్న వారిపై సైతం బుల్లెట్లు, బాంబుల వర్షం కురిపిస్తున్నది. దీంతో 2023 అక్టోబర్ నుంచి సుమారు 60-80 వేల మంది వరకు మరణించారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. ఇందులో సుమారు 18 వేల మంది చిన్నారులు ఉండగా, 15 వేల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉన్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ విధించిన దిగ్బంధం వల్ల ఆహారం, నీరు, ఇంధనం, వైద్య సామాగ్రి వంటి ప్రాథమిక అవసరాలు కూడా గాజాకు అందడం లేదు. దీనివల్ల ఆకలి చావులు, వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ 80 శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. గత కొన్ని రోజుల్లో ఆహార సహాయ కేంద్రాల వద్ద ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇందులో ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, ఐస్‌లాండ్, ఐర్లాండ్, ఇటలీ, జపాన్, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, నార్వే, పోలాండ్, పోర్చుగల్, స్లోవేనియా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్, గ్రీస్, మాల్టా, సైప్రస్ దేశాలు ఉన్నాయి.కాగా, వీరి డిమాండ్‌ను ఇజ్రాయెల్ తిరస్కరించింది. దీన్ని బట్టి చూస్తే ఈ 28 దేశాలు ప్రకటనలకే పరిమితమైతే ఎలాంటి లాభం ఉండదని స్పష్టమవుతున్నది. ఇజ్రాయెల్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశాన్ని ఒంటరిచేసేలా కఠిన ఆంక్షలు విధించాల్సిన అవసరమున్నది. గాజాలో యుద్ధ విరామం, మానవతా సహాయం అందేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేలా ఇప్పటికే పలు దేశాలు చర్యలు మొదలుపెట్టాయి. ఇజ్రాయెల్ చర్యల కారణంగా వాణిజ్య ఒప్పందాన్ని సమీక్షించాల్సిన అవసరముందని ఇయు విదేశాంగ విధాన ప్రధాని కాజా కల్లాస్ ప్రకటించారు. యుకె ఇప్పటికే ఇజ్రాయెల్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. ఇజ్రాయెల్‌కు ఆయుధ బదిలీలు ఆపాలని యుఎన్ నిపుణులు సైతం హెచ్చరించారు. యుకె, మరికొన్ని దేశాలు ఆయుధ లైసెన్సులను కొంతవరకు నిలిపివేశాయి. బెలిజ్ ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను నిలిపివేసింది. ఐర్లాండ్, నార్వే, స్లోవేనియా, స్పెయిన్ 2024లో పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. యుఎన్ జనరల్ అసెంబ్లీలో పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రోన్ కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గాజాలో యుద్ధాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఇది చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. అంటే ఫ్రాన్స్ జి7 దేశాల్లో పాలస్తీనాను దేశంగా గుర్తించే మొట్టమొదటి రాజ్యంగా నిలవనుంది. గాజాలో నరమేధాన్ని నిరోధించేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ ఇప్పటికే ఇజ్రాయెల్‌ను ఆదేశించింది. యుద్ధ నేరాలకు గాను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ పై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. ఇజ్రాయెల్ పై కఠిన ఆంక్షలు విధించడం ద్వారానే ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావచ్చు. ముందుగా ఆయుధాల ఎగుమతులపై పూర్తి నిషేధం విధించాలి. పాలస్తీనాకు దేశ గుర్తింపును ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక మద్దతు అందించవచ్చు. ఐసిజె, ఐసిసి వంటి అంతర్జాతీయ న్యాయస్థానాల్లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై మరిన్ని కేసులు వేసి చట్టపరమైన చర్యలకు డిమాండ్ చేయొచ్చు. గాజాలో 92% గృహాలు, 88% పాఠశాలలు ధ్వంసమయ్యాయని యుఎన్ నివేదికలు స్పష్టం చేశాయి. ప్రపంచ దేశాలు గాజా పునర్నిర్మాణానికి నిధులను కేటాయించడం ద్వారా దీర్ఘకాలిక సహాయాన్ని అందించవచ్చు.ఇది విద్య, ఆరోగ్యం, జీవనోపాధికి దోహదపడుతుంది. మరోవైపు అన్ని దేశాల ప్రజలు సైతం ఇజ్రాయెల్ పై ఒత్తిడి పెంచే చర్యలకు సిద్ధం కావాల్సిన అవసరమున్నది. ఇప్పటికే అనేక దేశాల్లో పాలస్తీనాకు మద్దతుగా ప్రజలు ఉద్యమిస్తున్నారు. ఇది ఆయా దేశాలు తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేయగలవు. బాయ్ కాట్, డైవెస్ట్‌మెంట్, శాంక్షన్స్ (బిడిఎస్) ఉద్యమం ద్వారా ఇజ్రాయెల్‌తో వాణిజ్య ఒప్పందాలను సమీక్షించాలని యూరోపియన్ దేశాలను కోరుతున్నారు. రఫా క్రాసింగ్ ద్వారా ఆహారం, నీరు, వైద్య సామాగ్రిని గాజాకు చేరవేయడానికి ఈజిప్ట్‌తో సమన్వయం చేసుకోవాల్సిన అవసరముంది. 28 దేశాల సంయుక్త ప్రకటన గాజా సంక్షోభాన్ని ఖండించడంలో ఒక ముఖ్యమైన అడుగు. కానీ ఇది కేవలం మౌఖిక సందేశంగా మిగిలిపోకూడదు. గాజాలో నిరాయుధులు, చిన్నారులపై జరుగుతున్న దాడులు, ఆకలి చావులు, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఈ దేశాలు ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించే ధైర్యం చేయాలి. అప్పుడే గాజా ప్రజలకు న్యాయం సాధ్యమవుతుంది.

C O R P O RATE OFFICE :- SNEHALA MEDIA PUBLICATIONS LLP.A R U N A P R A B H A DAILY N E W S PAPER.< Plot No. 135, 1st floor, Bhavani enclave Injapur to Saheb Nagar road, Hyderabad RR District, 501510. T G. Cell No. 9700127889, 7673917559.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889